www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 351 సోమవారం, సెప్టెంబర్ 01, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## విద్యకు, కేరళకు విడదీయరాని
# అనుబంధం




**విద్యకు ప్రాధాన్యతనిస్తున్న కేరళ దైవ భూమి**

**కేరళ అమలు చేస్తున్న 'వయోజన విద్యా కార్యక్రమం' అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది**

**తెలంగాణలో విద్యాశాఖను తీసుకునేందుకు నేతలెవరూ సుముఖత వ్యక్తం చేయడం లేదు**

**కెసి వేణుగోపాల్ రచించిన పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్**

**కేరళ,మన ఆగస్టు 31:** దేశ భవిష్యత్తును నిర్మించుకోవడానికి విద్య ఒక్క టే మార్గమని, అందుకే తెలంగాణలో విద్యకు అత్యధిక ప్రాధాన్యమి స్తున్నామని ముఖ్య మంత్రి ఎ.రేవం త్ రెడ్డి చెప్పారు. "విద్య అనేది మనకు లభించిన ఒక గొప్ప బహుమ తి, విద్య అన్నది ఒక గొప్ప ఆయు ధం అదే అందరికీ గొప్ప శక్తి అని బ లంగా విశ్వసిస్తా" అని అన్నారు. కేరళలోని అలప్పుళలో లోక్‌సభ సభ్యుడు, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ కేసీ వేణుగోపాల్ ప్రతిభ కన బరిచే విద్యార్థినీ విద్యార్థులకు ఎంపీ మెరిట్ అవార్డులు 20 25 బ హూకరణ కార్యక్రమంలో ముఖ్య మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.విద్యకు కేరళ రాష్ట్రానికి బలమైన సంబంధం ఉందని, దేశంలో వంద శాతం అక్షరాస్యత సాధించిన తొలి రాష్ట్రంగా కేరళ అన్ని రాష్ట్రాలకు ఆ దర్శంగా నిలుస్తోందన్నారు. అణిచి వేత, అన్యాయానికి గురవుతున్న బాధితుల గొంతుకగా వేణుగోపాల్ నిరంతరం నిరుపేదలు, అణగారిన వర్గాల పక్షాన నిలుస్తున్నారు.10వ, 12 తరగతుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కోసం 200 6 లో ప్రారంభించి 19 ఏళ్లుగా పొం థువల్ ఎంపీ మెరిట్ అవార్డులను బహూకరించడం అభినందనీ యం. ఇలాంటి కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. రానున్న రోజుల్లో విద్యకున్న ప్రాధా న్యత గురించి నేను ప్రతి సందర్భం లోనూ ప్రజలకు చెబుతుంటా. వి ద్యా రంగంపై ప్రభుత్వాలకు సరైన ఫోకస్ లేని కారణంగానే ప్రభుత్వం కన్నా ప్రైవేటు పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చేరుతున్నారు. తెలంగాణలో విద్యా రంగాన్ని ఒక సవాలుగా తీసుకుని పనిచేస్తు న్నామని తెలిపారు. ఇప్పుడు తె లంగాణలో విద్యారంగాన్ని ఒక సవాలుగా తీసుకుని మిగతా2లో...

# టారిఫ్‌ల వివాదం..

## అమెరికాకు భారత్ షాక్



**న్యూఢిల్లీ ఆగస్టు 31:** అమెరికా తెచ్చిన కొత్త నియమాల కారణంగా భారత్ అమెరికాకు మెయిల్ బుకింగ్స్‌లను ఆపేసింది. 100 డాలర్ల లోపు విలువ చేసే ఉత్తరాలు, డాక్యుమెంట్ల, కానుకలను బుక్‌చేయబోమని తపాలా సేవల శాఖ మిగతా2లో...

## బీసీ బిల్లుకు శాసనసభ
# ఆమోదం



### మున్సిపల్ బిల్లుకు సైతం

**హైదరాబాద్ ఆగస్టు 31:** తెలంగాణ రాష్ట్రంతో పాటు డిల్లీ కేంద్రంగా సంచలన రేపిన బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఎట్టకేలకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. పంచాయతీల్లో రిజర్వేష న్‌పై గత ప్రభుత్వం విధించిన పరి మితిని ఎత్తివేస్తూ బీసీలకు 42 శా తం రిజర్వేషన్లు కల్పించింది. ఈ మేరకు అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఆ మోదముద్ర పడింది. బీసీ బిల్లుతో పాటు పంచాయతీరాజ్ యాక్ట్ 285Aను మిగతా2లో...

## బీసీ రిజర్వేషన్లు.. అసెంబ్లీలో
# పొన్నం VS గంగుల

**బీసీలపై మంత్రి పొన్నంకు అవగాహన లేదన్న బిఆర్ఎస్ సభ్యుడు గంగుల**

**ఆకారం ఎక్కువగా ఉంటే అవగాహన ఎక్కువ ఉందనుకోవడం పొరపాటన్న మంత్రి పొన్నం**

**సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య వాగ్వాదం**



**హైదరాబాద్ ఆగస్టు 31:** రాష్ట్ర శాసనసభ సమావేశాల రెండో రోజు ఆదివారం పురపాలక చట్ట సవరణ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. బీసీలపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అవగాహన బిఆర్ఎస్ సభ్యుడు గంగుల కమలాకర్ అవగాహన లేదని వ్యాఖ్యానించడంతో సభలో ఒక్కసారిగా మంత్రులు, సభ్యులు తీవ్రంగా స్పందించారు. అదే సందర్భంలో మంత్రి పొన్నం ఘాటుగా స్పందిస్తూ ఆకారం ఎక్కువగా ఉంటే అవగాహన ఎక్కువ ఉందను కోవడం పొరపాటని జవాబిచ్చారు. దీంతో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్ర వాగ్వా దం చోటు చేసుకుంది. ఈ అంశంపై వివరాల్లోకి వెళితే పురపాలక, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం సభలో మిగతా2లో...



## తిరుమల తిరుపతి దేవస్థానంకు
# భారీ విరాళాలు

**తిరుమల ఆగస్టు 31:** తిరుమల తిరుపతి దేవస్థానం కు భారీ మొ త్తంలో విరాళాలు అందాయి. దేశం లోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్ర ముఖులు, వ్యాపారవేత్తలు ఈవి రాళాలను టీటీడీ ఉన్నతాధికారు లకు అందజేశారు. తాళాలు అందజేసిన వారి వివరాలు ఇలాఉన్నాయి. హైదరాబాద్‌కు చెందిన ఆర్ఎస్ బి రీటైల్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఆదివారం టీటీడీ బర్డ్ ట్రస్టుకు రూ. 2,92,91,840 (రూ. 2. 93 కోట్లు) ను విరాళంగా అందించింది. అదేవి ధంగా ఆర్.ఎస్.బ్రదర్స్ జ్యూ వెలరీ స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టీటీడీ బ ర్డ్ ట్రస్ట్ కు రూ. 1. 10 కోట్లు విరాళంగా మిగతా2లో...

## కాళేశ్వరం రిపోర్ట్... బీఆర్ఎస్
# యుద్ధం చేయాల్సిందే



**హైదరాబాద్ ఆగస్టు 31:-** కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో పెట్టి చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దానికి ఆదివారమే ముహూర్తం ఖరారు చేసింది. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో సిద్ధమయింది. కానీ బీఆర్ఎస్ వ్యూహంపైనే స్పష్టత లేదు. రిపోర్టును అసెంబ్లీలో పెట్టకుండా ఆపాలని హరీష్ రావు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయడంతోనే వారి ఆత్మరక్షణ ధోరణి బయటపడిందేనే విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో అసెంబ్లీలో ఎలా ఎదుర్కొంటారన్నది ప్రధాన ప్రశ్న.కాళేశ్వరంలో జరిగిన ప్రతి తప్పులకు బాధ్యత కేసీఆర్‌దేనని రిపోర్టులో ఉంది. ఆయన ఇతరులతో తప్పులు చేయించారని తేల్చారు . అలాంటి సమయంలో కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి తన వాదన గట్టిగా వినిపించాల్సి ఉంది. అసెంబ్లీకి వచ్చి..రిపోర్టుపై తన వాదన వినిపించడానికి అధికార పార్టీ అడ్డంకులు కలిగిస్తే ఆ విషయం ప్రజలు చూస్తారు. ఆ రిపోర్టును కేసీఆర్ చీల్చి చెండాడుతారని అందుకే మాట్లాడనివ్వడం లేదని నిర్ణయానికి వస్తారు. అప్పుడు ఆ రిపోర్టుపై ప్రజల్లో విశ్వసనీయత తగ్గిపోతుంది. అలా కా కుండా అసలు అసెంబ్లీకే హాజరు మిగతా2లో...



## పర్యావరణహితానికి పచ్చని జీవన శైలికి సైక్లింగ్ ఎంతో దోహదం

**సండేస్ అండ్ సైక్లింగ్ విస్తృతం చేయాలి**

**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**

**హైదరాబాద్ ఆగస్టు 31:** జాతీయ క్రీడ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం గచ్చిబౌలి స్టేడియం వద్ద జరిగిన ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమానికి రాష్ట్ర గవర్న ర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హా జరై జెండా ఊపి సైక్లింగ్ ర్యాలీని ప్రారంభించారు. మిగతా2లో...

## రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం కన్ఫ్యూజన్‌లో ఉంది: కెటిఆర్



**హైదరాబాద్ ఆగస్టు 31:** భారత ప్రధాని నరేంద్ర మోడి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిసైడ్ చేస్తే బిసి రిజర్వేషన్ల బిల్లు పాస్ అవుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. ఇక్కడ ఎంత మొత్తుకున్నా ఏం కాదని అన్నారు. బిసి రిజర్వేషన్లపై కెటిఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బిసి రిజర్వేషన్లపై సిఎం రేవంత్ రెడ్డి నాలుగు సార్లు మాట మార్చారని మండిపడ్డారు. మార్చిలో బిల్లుకు, ఈ బిల్లుకు తేడా ఏంటో చెప్పాలని నిలదీశారు. మిగతా2లో...



## నిండుసభలో నిస్సిగ్గుగా బ్రీఫింగ్!

**సభాసంప్రదాయం మర్చిపోయిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**గంగులను ఒప్పించేందుకు మంచీచెడు చూస్తానని వ్యాఖ్యలు**

**సోషల్ మీడియాలో సీఎం రేవంత్ తీరుపై తీవ్ర విమర్శలు**

**హైదరాబాద్ ఆగస్టు 31:** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే చట్ట సవరణపై ఆదివారం అసెంబ్లీలో బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతుండగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మిగతా2లో...



## లక్ష కోట్లు ఖర్చు చేసి.. లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు: ఉత్తమ్

**హైదరాబాద్ ఆగస్టు 31:** తెలంగాణ అసెంబ్లీ ముందుకు కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రవేశపెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. మిగతా2లో...

## టారిఫ్‌ల వివాదం..

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు కూడా జారీచేసింది. 2020 జూలై 30 జారీచేసిన అమెరికా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ నం. 14324 మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ ఉత్తర్వు ఇదివరలో ఇచ్చిన 800 డాలర్ల మేరకు మినహాయింపును రద్దు చేసింది. జూలై 30న ట్రంప్ యంత్రంగం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం ఆగస్టు 29వ తేదీ నుంచి 100 డాలర్లకుపైగా విలువున్న పార్శిళ్లపై అమెరికా కస్టమ్స్ సుంకాలు అమలులోకి వచ్చాయి. దీంతో అమెరికాకు పార్శిళ్ల బుకింగ్‌లను నిలిపేస్తున్నట్లు భారత తపాల శాఖ ప్రకటించింది. ఇదే కారణంతో ఇతర 25 దేశాలు కూడా అమెరికాకు పోస్టల్ సర్వీసులను నిలిపేశాయి.

## బీసీ బిల్లుకు శాసనసభ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

సవరణ బిల్లు, మున్సిపల్ చట్ట సవరణ బిల్లులు కూడా కాంగ్రెస్ నేతృత్వంలో ఆమోదం పొందాయి. తెలంగాణ శాసనసభలో ప్రవేశ పెట్టిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బి ల్లుతో పాటు పంచాయతీ రాజ్, మున్సిపల్ చట్ట సవరణ బిల్లులకు సభ ఆమోదం తెలిపింది. అంతకు ముం దు సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ అ సెంబ్లీలో బిల్లుపెట్టి జీవో పాస్ చే యడానికి 20 నెలలు ఎందుకు సమయం వృధాచేశారని ప్రశ్నించా రు. బీసీ రిజర్వేషన్లపై తమిళ నాడులో అమలు చేసిన విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూ చిస్తూ మంత్రికి అవగాహన లేదంటూ వ్యాఖ్యా నించడంతో ఒక్కసారిగా అధికార పక్షం సభ్యులు అ భ్యంతరం తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ అపశకునాలు మాట్లాడకుండా బీసీ రిజర్వేషన్ బిల్లు కు సహక రించాలని కోరారు. బీసీ కమిషన్ మాయమై పోయిందంటూ తప్పుడు ప్రచారం చేయొద్ద ని సూచిం చారు. భారీ ఆకారం ఉంటే చాలా అవగాహన ఉన్నట్టా అని గంగులకు చురకలంటించారు.

## తిరుమల తిరుపతి దేవస్థానంకు భారీ విరాళాలు

(మొదటి పేజీ తరువాయి)

అందించింది. ఆ సంస్థల ఎండీలు పొ ట్టి వెంకటేశ్వర్లు, సీర్న రాజ మౌళి, టి.ప్రసాదరావు, పొట్టి మాలతి లక్ష్మీ కుమారిలు శ్రీవారి ఆలయంలోని రంగనాయకులు మండపంలో టీటీ డీ చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, అ ద నపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌ దరిలకు విరాళం డీడీలను అందజే శారు. అదే సమయంలో నర్సారా వు పేటకు చెందిన జె.రామాంజనే యులు శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్ష లు విరాళంగా అందించారు.

## కాళేశ్వరం రిపోర్ట్... బీఆర్ఎస్ యుద్ధం చేయాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

కాకపోతే.. బీఆర్ఎస్ వాదన ప్రజల్లోకి గట్టిగా వెళ్లదు.కాళేశ్వరం అంశంపై హరీష్ రావుకు ఎక్కువ స్పష్టత ఉంది. హరీష్ రావు పదేళ్ల కాలంలో తొలి విడతలో నీటిపారుదల మంత్రిగా చేశారు. రెండో విడతలో చేయలేదు..కానీ ప్రాజెక్టులపై ఆయనకు చాలా స్పష్టత ఉంది. ఆయన మాట్లాడవచ్చు. కానీ కేసీఆర్ మాట్లాడే మాటలకు.. హరీష్ మాట్లాడే మాటలకు వాల్యూయేషన్‌లో తేడా ఉంటుంది. ప్రతిపక్ష నేతగా హరీష్ రావు ఉన్నా కాస్త వెయిటేజీ వస్తుంది. కానీ పార్టీలో ఉన్న విలువ ప్రకారం చూసినా అసెంబ్లీలో ఆయన మాటలకు అంత విలువ రాదు.కేసీఆర్ అసెంబ్లీకి రావడానికి ఇంత కన్నా గొప్ప అవకాశం రాదు. రాకపోతే పారిపోయారని అనుకుంటారు. ఆయనకు అనారోగ్య మని.. ఆ కారణంగా రాలేకపోతున్నారని అయినా బీఆర్ఎస్ కవర్ చేసుకోవడం లేదు. అసెంబ్లీలో కాళేశ్వరం రిపోర్టుపై కాంగ్రెస్ దాడిని సరిగ్గా ఎదుర్కోలేకపోతే.. ఆ ప్రభావం పార్టీపై.. కేసీఆర్ ఇమేజ్ పై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. బీఆర్ఎస్ కు యుద్ధం చేయడం తప్ప మార్గం లేదు.

## పర్యావరణహితానికి పచ్చని జీవన శైలికి సైక్లింగ్ ఎంతో దోహదం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ పర్యావరణ హితానికి, పచ్చని జీవనశైలికి సైక్లింగ్ ఎంతో దోహదం చేస్తుందని, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకర మైన సైక్లింగ్ ను తెలంగాణలో విస్తృతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు.భారత ప్రభుత్వం విస్తృతంగా చేప ట్టిన సండేస్ ఆన్ సైక్లింగ్ అనే కార్య క్రమాన్ని జాతీయ ఫిట్నెస్ ఉద్య మంలా తెలంగాణలో నిర్వహించా లని ఫిట్నెస్ కి డోస్ –అరగంట రోజ్ అన్న నినాదాన్ని విద్యార్థుల్లో యు వకుల్లో ఉద్యోగులు స్వచ్ఛంద సం స్థలు వివిధ వర్గాల ప్రజల్లో అవగా హన కలిగించే కార్యక్రమాలు నిర్వ హించాలని ఆయన సూచించారు.క్రీడా కార్యక్రమాల్లో అందరూ పాల్గొ నడం వల్ల సామాజిక బంధాలను బలపరుస్తాయని ఆయన అన్నారు.క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మా ట్లాడుతూ తెలంగాణ క్రీడా శాఖ ఆ ధ్వర్యంలో తెలంగాణ స్పోర్ట్స్ అథా రిటీ జాతీయ క్రీడా దినోత్సవం తొ మ్మిది రోజులపాటు ఘనంగా నిర్వ హించి దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడిందని అన్నారు.పసి వయసు పిల్లలనుండి పండు ముసలి వరకు తెలంగాణ క్రీడా శా ఖ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భా గస్వామ్యం కావడం హర్షనీయమ న్నారు.తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ సీఎం రే వంత్ రెడ్డి ఇచ్చిన ప్రోత్సాహంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వ హించే కార్యక్రమాలకు దేశవ్యాప్తం గా ప్రశంసలు అందుతున్నాయని, సైక్లింగ్ క్రీడను మరింతగా ప్రోత్స హించే కార్యక్రమాలు విస్తృత స్థా యిలో చేపడతామన్నారు.

## లక్ష కోట్లు ఖర్చు చేసి.. లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు: ఉత్తమ్

(మొదటి పేజీ తరువాయి)

“కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.87,449 కోట్లు ఖర్చు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయలాంటి మేడిగడ్డ దెబ్బతింది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం నిరుపయోగంగా మారాయి. రూ.21 వేల కోట్లతో కట్టినవన్నీ 20 నెలలుగా నిరుపయోగంగా ఉన్నాయి. ప్రాణహిత–చేవెళ్లకు పేరు మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. ప్రాణహిత–చేవెళ్లకు జాతీయ హోదా ఇవ్వాలని గతంలో మూడు లేఖలు రాశారు. అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి రాష్ట్రానికి లేఖ రాశారు. ప్రాణహిత–చేవెళ్లకు తొలుత రూ.11,600 కోట్లు కావాలని కమిటీ చెప్పింది” అని అన్నారు.అయితే ప్రాణహిత–చేవెళ్ల డిజైన్లను అప్పటి సిఎం కెసిఆర్ మార్చారని కమిటీ చెప్పిందని ఉత్తమ్ పేర్కొన్నారు. “మేడిగడ్డలో బ్యారేజ్ నిర్మించవద్దని నిపుణుల కమిటీ స్పష్టంగా చెప్పింది. మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని వ్యాప్కోస్ నిపుణులు కూడా చెప్పారు. వ్యాప్కోస్ డిపిఆర్ ఇవ్వకముందే మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు. కేబినెట్ అనుమతి లేకుండానే జివో ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల నిర్మాణ ఖర్చులను భారీగా పెంచేశారు. బ్యారేజ్‌లకు జరిగిన నష్టం రాష్ట్రానికి పెనుభారంగా మారింది. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు రూ.38 వేల కోట్లతో పూర్తవ్వాల్సి ఉంది. దాన్ని రూ.లక్షా 47 వేల కోట్లకు పెంచారు” అని ఉత్తమ్ వివరించారు.

# విద్యకు, కేరళకు విడదీయరాని అనుబంధం

(మొదటి పేజీ తరువాయి)

పనిచేస్తున్నామ ని గుర్తు చేశారు. తెలంగాణలో వంద అసెంబ్లీ ని యో జకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటి. గ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలు నిర్మి స్తున్నామని, ప్రతి పాఠశాలకు 200 కోట్ల రూపాయలు వెచ్చించి ఒక్కో క్యాంపస్ లో 2500 విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరిం చారు.దేశానికి స్వాతంత్ర్యం సాధించి వం దేళ్లవుతున్న 2047 నాటికి బలమై న ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న ల క్ష్య సాధనలో తెలంగాణ నుంచి 10 శాతం మేరకు దోహదపడాలన్న సం కల్పంతో 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక శక్తిగా మా రాష్ట్రం లక్ష్యంగా నిర్దేశిం చుకుంది. ఉపాధి అవకాశాలు ఉ న్నప్పటికీ విద్యార్థుల్లో సరైన నైపు ణ్యత లేని కారణంగా నిరుద్యోగు లుగా మిగిలిపోతున్నారని, అం దు కే మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా లాంటి పారిశ్రామిక దిగ్గ జాలు, నిపుణులు, నిష్ణాతులతో కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని స్థాపించా మని పేర్కొన్నారు.మార్కెట్ లోకి అధునాతన కార్లు వ స్తున్న దశలో పాత అంబాసిడర్ కా ర్లను రిపేర్ చేసే మెకానిక్ కోర్సుల ను బోధించే ఐటీఐలను టాటా టె క్నాలజీస్ సంస్థ సీఎస్ఆర్ నిధుల తో వాటిని పూర్తిగా మార్చి వేసి అ డ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మా ర్చుతున్నాం.సౌత్ కొరియా లాంటి చిన్న దేశం ఒలింపిక్స్‌లో 32 పతకా లు సాధించగా, 140 కోట్ల జనాభా కలిగిన భారతదేశం ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణ పతకం సాధించలేకపో వడం విచారించదగిన విషయంగా ఆయన అభివర్ణించారు.తెలంగాణలో సంజయ్ గోయంకా లాంటి దిగ్గజాలతో తెలంగాణ స్పో ర్ట్స్ హబ్ ఏర్పాటు చేశాం. వారి నే తృత్వంలో యంగ్ ఇండియా స్పో ర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకా డమీ స్థాపిస్తున్నామని, యువతను క్రీడారంగంపై ఆసక్తిని పెంచడానికి కొరియా, ఆస్ట్రేలియా లాంటి దేశా ల్లోని యూనివర్సిటీలతో ఒప్పందం చేసుకున్నామన్నారు. దేశ భవిష్య త్తు యువతపై ఆధారపడి ఉందన్నారు 21 ఏళ్ల వయసుంటే ఓటు హక్కు ను రాజీవ్ గాంధీ18 ఏళ్లకు తగ్గించి నట్టుగానే శాసనసభకు పోటీ వ యో పరిమితిని 25 నుంచి 21 సం వత్సరాలకు తగ్గించాల్సిన అవ సరం ఉందని, యువత తనలోని శక్తిని గుర్తించాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.మొత్తం 3500 వి ద్యార్థినీ విద్యార్థులకు ఈ మెరిట్ అవార్డుల బహూకరించారు.ఈ కార్యక్రమంలో కేసీ వేణుగోపాల్‌తో పాటు కేరళ మాజీ ప్రభుత్వ ప్ర ధాన కార్యదర్శి జీజీ థామస్, డీఆర్డీఓ అగ్ని 4 మిసైల్ ప్రాజెక్టు మాజీ డైరెక్టర్ డాక్టర్ టెస్సీ థామస్‌తోపాటు వివిధ రంగాలకు చెందిన పలు వురు ప్రముఖులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు.. అసెంబ్లీలో పొన్నం VS గంగుల

(మొదటి పేజీ తరువాయి)

ప్రవేశపెట్టింది. ఈ బిల్లును ముఖ్యమంత్రి తరపున పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా జరిగిన చర్చలో మున్సిపల్ పరిధిలో ఉన్న స్థానిక సంస్థలన్నింటిలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తాము గట్టిగా సంకల్పించామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య మాటల యుద్ధం జరిగింది. బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని గత ప్రభుత్వం చేయలేని పని తమ ప్రభుత్వం చేసిందని పొన్నం స్పష్టం చేశారు. అనంతరం జోక్యం చేసుకున్న గంగుల మాట్లాడుతూ బీసీలపై పొన్నం ప్రభాకర్‌కు వాస్తవం తెలీదని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర వివరణ ఇస్తే బాగుంటుందని కోరారు. ఈ దశలో గంగుల వ్యాఖ్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుబడుతూ బీసీల్లో అనుమానాలు కలిగేలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయవద్దని కోరారు. కేసీఆర్ కుటుంబం ఎవరినీ కలవని కుటుంబమని విమర్శించారు.**బీసీ బిల్లును స్వాగతిస్తున్నాం..** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బీసీ బిల్లును తాను సంపూర్ణంగా స్వాగతిస్తున్నానని, అయితే శాస్త్రీయ పద్ధతిలో చేయాలని మాత్రమే కోరుతున్నామని బిఆర్ఎస్ సభ్యుడు గంగుల కమలాకర్ వ్యాఖ్యనించారు. వెనుకబడిన కులాలను మోసం చేయవద్దని ఆనాడే చెప్పామని, తమ సూచనలు పరిగణనలోకి తీసుకుంటే ఎలాంటి చిక్కులు ఉండవని చెప్పామన్నారు. జీవో ఇవ్వకుండా గడచిన 22 నెలలు ప్రభుత్వం ఏమి చేసిందని ప్రశ్నించారు. సుమారు ఆరు కమిటీలు వేశారని, 2024 మార్చిలో బీసీ కమిషన్ ద్వారా జీవో తీసుకొచ్చారని చెబుతూ తదనంతరం బీసీ కమిషన్ మాయమైందని గంగుల అన్నారు. తర్వాత జీవో నెం.18 తీసుకొచ్చారని, ప్లానింగ్ డిపార్టుమెంట్ ద్వారా సర్వే చేస్తామన్నారని గుర్తు చేశారు. అనంతరం కలుగజేసుకున్న మంత్రి పొన్నం గంగుల కామెంట్లకు తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. తనకు ఏమీ తెలీదని అనటం బిఆర్ఎస్ సభ్యుడు గంగుల అవివేకమని అన్నారు. ఆకారం ఎక్కువగా ఉంటే అవగాహన ఎక్కువ ఉందనుకోవడం పొరపాటని పేర్కొన్నారు. గంగుల తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకుని గంగుల కామెంట్లను వెనక్కి తీసుకోవాలని కోరారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కూడా జోక్యం చేసుకుని సీనియర్ సభ్యుడిగా మంత్రిని ఆ విధంగా మాట్లాడడం సరికాదని, మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం తప్పుపట్టారని అన్నారు. వెంటనే మీరు చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నట్లు చెప్పాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్ సభ్యుడు గంగుల ప్రభాకర్‌ను ఉద్దేశించి అన్నారు. ఇందుకు గంగుల స్పందిస్తూ తాను తమిళనాడు రాష్ట్రంలో మాదిరిగా రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని, ఎటువంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా చేయాలని కోరుతున్నానని అన్నారు. బీహార్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఇలాగే జివోలు ఇవ్వడం వల్ల రిజర్వేషన్ల అంశం న్యాయపరంగా నిలువ లేదని, అందుకే పార్లమెంటులో బిల్లు ఆమోదించి తద్వారా 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా రిజర్వేషన్లు అమలు చేయడానికి సంపూర్ణంగా వీలుంటుందని తెలిపారు. ఇదే విషయం చెప్పాను తప్ప తాను గానీ, తమ పార్టీ గానీ బిసి రిజర్వేషన్లను వ్యతిరేకించడం లేదని, అందరికన్నా తానే ఎక్కువగా సంతోషిస్తానని చెప్పారు. దీంతో సభలో కాసేపు వాగ్వాదం అనంతరం ఈ అంశంపై చర్చ ముగించారు.

## రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం కన్ఫ్యూజన్‌లో ఉంది: కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం కన్ఫ్యూజన్ లో ఉందని తెలియజేశారు. 52 సార్లు ఢిల్లీకి పోయిన సిఎం ఏం చేశారు? అని రేవంత్ ఎందుకు మోడీని కలవలేదని ప్రశ్నించారు. మోడి వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, బిసి రిజర్వేషన్ల కోసం ఆమరణ దీక్ష చేయాలని కెటిఆర్ పేర్కొన్నారు.

**ఆ నిధులను పట్టణాలకు ఎప్పుడు ఇస్తారు: హరీష్ రావు**

కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణ ప్రగతిని బంద్ చేసిందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. కేంద్రం ఇచ్చిన నిధులను ఎప్పుడు పట్టణాలకు ఇస్తారని ప్రశ్నించారు. పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును శాసన సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా హరీష్ రావు ప్రసంగించారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో పారిశుద్ధం పడకేసిందని, మున్సిపాలిటీల్లో సిబ్బంది కొరత ఎక్కువగా ఉందని, జిన్నారం, ఇంద్రేశం కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు అసెంబ్లీలో బిల్లు పెట్టాలని నిలదీశారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి పెంచుకోవడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష ఎంఎల్ఎలు ఉన్న సెగ్మెంట్లకు నిధులు ఎందుకు రద్దు చేశారని, నిధులు ఇవ్వకపోతే మున్సిపాలిటీలు ఎలా నడుస్తాయని హరీష్ రావు అడిగారు.

## నిండుసభలో నిస్సిగ్గుగా బ్రీఫింగ్!

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడిన మాటలు తీవ్ర చర్చకు దారితీశాయి. దేవాలయంగా భావించే అసెంబ్లీలో.. మాజీ మంత్రి గంగులను ఒప్పించేందుకు సీఎం బేరసారాలకు దిగడం విమర్శలకు తావిచ్చింది.బీసీలకు బీఆర్ఎస్ చేసిన సంక్షేమం గురించి గంగుల మాట్లాడుతుండగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలుగజేసుకున్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 42శాతం రిజర్వేషన్ బిల్లుపై బుజ్జగించేందుకు ‘ఈ ఒక్క విషయంలోనైనా వాళ్ల (బీఆర్ఎస్) ఒత్తిడికి లొంగకు. ఏమన్నా మంచీచెడ్డ ఉంటే నేను చూసుకుంటా.నువ్ ఏం వాళ్లకు భయపడకు మిత్రమా.. మనం పాత మిత్రులమే కదా..? నీకు తెల్వంది ఏముంది? వాళ్ల ఒత్తిడికి లొంగకు.. వాళ్లకు ఇష్టం లేదు’ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలకు కాంగ్రెస్ సభ్యులు బల్లలు చరుస్తూ నవ్వుకున్నారు. సీఎం మాట్లాడిన ఈ మాటలు.. సోషల్ మీడియాలో చర్చకు దారి తీశాయి. ‘నిండు సభలోనే పరోక్షంగా ముఖ్యమంత్రి లాబీయింగ్‌కు దిగారు’ అంటూ మండిపడుతున్నారు.‘

## 10 తర్వాత స్థానిక ఎన్నికల నోటిఫికేషన్

**- తొలుత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు: కోమటిరెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు 31:** రాష్ట్రంలో 10వ తేదీ తర్వాత స్థానిక సంస్థలకు సంబంధిం చిన నోటిఫికేషన్ విడుదలవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కలకు సిద్ధంగా ఉన్నదని, తొలుత జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. హైకోర్టు చెప్పిన ప్రకారం సెప్టెంబర్ 30వ తేదీలోపు తాము ఎన్నికలు ముగిస్తామని చెప్పారు.

## కాళేశ్వరం రిపోర్ట్ కాపీలను చెత్తబుట్టలో వేసి.. అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ వాకౌట్



**హైదరాబాద్ ఆగస్టు 31:** కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో గందరగోళం నెలకొం ది. తమకు మైక్ ఇవ్వడం లేదని బిఆర్ఎస్ ఎంఎల్ఎలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసి బయటకు వచ్చారు. అక్కడి నుంచి గన్‌పార్క్ వద్ద అమరువీరుల స్థూపం వద్దకు వెళ్లారు. కెటిఆర్, హరీష్‌రావు సహా బిఆర్ఎస్ ఎంఎల్ఎలు అక్కడ కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ కాపీలను చెత్తబుట్టలో వేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినా దాలు చేశారు. అది ట్రాష్ రిపోర్ట్, అది చెత్త రిపోర్ట్ అంటూ బి ఆర్ఎస్ ఎంఎల్ఎలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరంపై చర్చ జరగాలి అనుకుంటున్నప్పుడు తమకు మైక్ ఎందుకు ఇవ్వ ట్లేదని ఎంఎల్ఎ హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## గణేశ్ శోభాయాత్రలో అపశృతి.. నలుగురు దుర్మరణం

**హైదరాబాద్ ఆగస్టు 31:** ఎపిలోని పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం తూర్పుతాళ్లలో విషాదం చోటు చేసుకుంది. గణేశ్ శోభా యాత్రలో ట్రాక్టర్ అదుపు తప్పి భక్తులపైకి దూసుకొచ్చింది. ఈ ఘటనలో నలుగురు దుర్మరణం చెందారు. మరో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

సోమవారం, సెప్టెంబర్ 01, 2025

జనరల్ న్యూస్

# నవరాత్రి నిమజ్జనం డీజేలకు అనుమతి లేదు

**.వెంకటాపూర్ (రామప్ప) ఎస్ఐ చల్లా రాజు .**




**ములుగు జిల్లా ప్రతినిధి ఆగష్టు 31(పీపుల్స్ న్యూస్):**గణేష్ ఉత్సవాల్లో డీజే లకు ఎలాంటి అనుమతులు లేవని డీజే లను పూర్తిగా నిషేధం విధించినట్లు వెంకటాపూర్ ఎస్ఐ చల్లా రాజు స్పష్టం చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, వెంకటాపూర్ మండలంలో గణేష్ మండప నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లో డీజే లను ఏర్పాటు చేయరాదని, డీజేలు పెట్టుకుంటే ఓనర్స్ పై ,ఆపరేటర్స్ పై కేసులు నమోదు చేస్తామన్నారు.మండపాల వద్ద సీసీ టీవీలను ఎర్పాటు చేసుకుంటే మంచిదని,మండపాల వద్ద ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లు ,ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని,ఎమర్జెన్సీ పరిస్థితుల కోసం హెల్ప్ లైన్ నెంబర్లు కనిపించేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా,గణేష్ మండపాల వద్ద సందర్శించే మహిళలపై,యువతులపై ఈవ్ టీజింగ్ జరగకుండా చూడాలని , అనుమతి లేకుండా డీజే లు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గణేష్ మండపం వద్ద అన్నదానం

**ధర్మపురి ఆగష్టు 31:** పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గంగపుత్ర కాలనిలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద ఆదివారం ఉదయం గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సుమారు 300 మందికి అన్నదానం నిర్వహించామని గణేష్ మండపం నిర్వాహకులు తెలిపారు.

## అంబాల గణేష్ నగర్ లో గణపతి మహా అన్నదానం

**కమలాపూర్, ఆగష్టు 31 :** కమలాపూర్ మండలం, అంబాల గ్రామంలోని, గణేష్ నగర్ లో, ఆదివారం రోజున గణపతి మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కెత్తె విజయేందర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, స్థానిక సీఐ హరికృష్ణ, మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ మరియు మాజీ సర్పంచ్ కెత్తె రవి పాల్గొన్నారు. వీరంతా కలిసి గణపతిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమానికి సహకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.

# భక్తిభావంతో గణపతి మండపాల్లో పూజలు చేసిన పత్తి కృష్ణా రెడ్డి దంపతులు

**జమ్మికుంట, ఆగష్టు 31 :** గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరిం చుకుని,ఆదివారం రోజున జమ్మికుంట పట్టణంలోని పలు ప్రాంతాలలో ఉన్న గణపతి మండపాలను, కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణా రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, గీతా మందిర్ సమీపంలోని బాల గణపతి, ఎంప్లాయిస్ కాలనీలోని గణపతి మండపాలను పత్తి కృష్ణా రెడ్డి తన సతీమణి అనిత రెడ్డితో కలిసి సందర్శించి పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల అనంతరం నిర్వాహకులు దంపతు లను ఘనంగా సత్కరించగా, పురోహితులు వారికి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు.

# జమ్మికుంట లో ఘనంగా సాగిన వినాయక అన్నదాన కార్యక్రమాలు

**- పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు**

**జమ్మికుంట, ఆగష్టు 31 :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని, పలు వినాయక మండపాల వద్ద నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాల్లో, తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల మరియు జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయనతో పాటు జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ కౌన్సిలర్ గాజుల భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు మొలుగు దిలీప్, రామడుగు రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో ఆధ్యాత్మిక శోభ గణనాథుడికి ప్రత్యేక పూజలు

**హుజురాబాద్, ఆగస్టు 31 :** హుజురాబాద్ పట్టణంలోని, 21వ వార్డులో ఉన్న వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యం లో, ప్రత్యేక పూజా కార్య క్రమాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ పూజల్లో భాగంగా, ఇప్పకాయల సాగర్ తన కుటుంబంతో కలిసి పాల్గొని గణనాధునికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఈ సందర్భం గా ఇప్పకాయల సాగర్ మాట్లా డుతూ, ప్రజల పై గణనాధుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. అలాగే దైవం, ధర్మం, దేశం అనే సూత్రాలను అనుసరించి దేశాభివృద్ధికి కంకణం కావాలని యువతకు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి గణపతులను ప్రతిష్టించడం అభినందనీయమన్నారు. యువతీ, యువకులు పూజలతో పాటు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని ఆయన అన్నారు.

# చెల్పూర్ గ్రామంలో యువనేస్తం యూత్ ఆధ్వర్యంలో గణపతి హోమం

**హుజురాబాద్, ఆగస్టు 31 :** హుజురాబాద్ మండలంలోని, చెల్పూర్ గ్రామంలో, గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, యువనేస్తం యూత్ ఆధ్వర్యంలో, గణపతి వద్ద ఆదివారం రోజున ఘనంగా హోమం నిర్వహించారు. హోమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని, గణనాథుని ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. యువనేస్తం యూత్ సభ్యులు మాట్లాడుతూ, ఈ తరహా ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా యువతలో ఐక్యత, భక్తి, సేవాస్ఫూర్తి పెంపొందుతాయని అన్నారు. భక్తులు, గ్రామ పెద్దలు కలిసి హోమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# బీసీ రిజర్వేషన్ల పై హుజురాబాద్ హనుమాన్ దేవస్థాన చైర్మన్ హర్షం

**హుజురాబాద్, ఆగస్టు 31 :** బీసీలకు 42% శాతం రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలపడం హర్షనీయమని, అందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు, హుజురాబాద్ హనుమాన్ దేవస్థాన చైర్మెన్ కొలిపాక శంకర్ తెలిపారు. మున్సిపల్ చట్ట సవరణ బిల్లును ఏకగ్రీవంగా మోదించి, పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నమన్నారు. ఆరు నూరైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న దమ్మున్న సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు.

# సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం నిరసనను విజయవంతం చేయాలి

**ఉద్యోగస్తులకు పిలుపు ఇచ్చిన టి టి యు ములుగు జిల్లా అధ్యక్షులు సర్వర్ అహ్మద్**



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 31(పీపుల్స్ న్యూస్):**తెలంగాణ ఎంప్లాయ్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1 వ తేదీన పెన్షన్ విద్రోహ దినం గా పాటిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాల యం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శనలు చేపట్టా లని తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ సర్వర్ అహ్మద్ అన్నారు. ఉద్యోగుల న్యాయమైన హక్కుల కోసం ఉద్యోగ వర్గం అంతా సమిష్టిగా కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.అలాగే ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధనకై రాష్ట్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చలు జరిగినప్పటికీ సమస్యలు పరిష్కారం కానందున వాటి పరి ష్కారానికి పోరాడేందుకు ఉద్యోగ జేఏసీ ఉద్యమ కార్యాచరణలో భాగంగా సెప్టెంబర్ ఒకటో తేదీన పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ పాత పెన్షన్ సాధన సభను విజయవంతం చేయాలని దీనికి అనుగుణంగా ములుగు జిల్లా ఉద్యోగ జేఏసీ అన్ని భాగస్వామ్య సంఘాలు పాల్గొని మన యొక్క సమస్యలు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసే విధంగా పాత పెన్షన్ విధానాన్ని సాధించే విధంగా మనం ఉద్యమించాలని వారన్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీన ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం అనంతరం హైదరాబాదులో జరుగు పాత పెన్షన్ సాధన సభ లో పాల్గొనాలని వారు కోరారు. సెప్టెంబర్ 1వ తేదీన జరగబోయే పెన్షన్ విద్రోహ దినం నిరసన కార్యక్రమంలో అన్ని వర్గాల ఉద్యోగస్తులు పాల్గొని విజయవంతం చేయాలని సర్వర్ అహ్మద్ పిలుపునిచ్చారు.

# ములుగు జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో మిత్ర యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న



**గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మిత్ర యూత్ అధ్యక్షులు వర్ష-వినాయక్ మహా అన్నదానం**





**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 31( పీపుల్స్ న్యూస్):** ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు ఎస్సై వెంకటేశ్వర్లు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్లా గొప్పదానం అన్నదానం అని అన్నారు .అనంతరం గణనాధుడికి ప్రత్యక్ష పూజలు నిర్వహిం చారు అన్నదానం ఏర్పాటు చేసిన వారిని అభినందించారు ఇలాగే ప్రజలు సేవ కార్యక్రమాల్లో పాల్గొనవాలని ఆయన అన్నారు .ఈ యొక్క కార్యక్రమంలో కాలనీవాసులు భక్తులు యూత్ సభ్యులు వినాయక్ ,వెంకటేష్ ,భరత్, శ్రావణ్ ,కిషోర్ ,శరత్, బద్రి, రాజు ,నరేష్, రంజిత్ ,ప్రదీప్, అజయ్ ,సందీప్ ,డాక్టర్ రాహుల్, పొలం శ్రావణ్, సోను , పవన్ ,జస్వంత్ ,ప్రవీణ్, నవీన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కాపాడిన పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు

**సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, ఆగస్టు 31, (పీపుల్స్ న్యూస్ ) :** రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన ఇద్దరు యువకులను పోలీస్ సిబ్బంది ప్రాణాలు కాపాడడంతో ఆదివారం ఆ యువ కులు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.వివరాల్లోకి వెళ్ళితే గత రెండు నెలల క్రితం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ పైన వస్తున్న ఇద్దరు యువకులు భాను కిరణ్ (22) , శివ (19) లకి ఆర్టీసీ బస్సు ఢీ కోని తీవ్ర గాయాలకు గురయ్యారు. ఆ సంఘటనలో అక్కడే ఉన్నటువంటి జీడిమెట్ల పోలీస్ సిబ్బంది హుటా హుటిన పరిగెత్తి వారిని దగ్గరలోని రామరాజు హాస్పిటల్ కు తరలించారు.అనంతరం మెరుగైన చికిత్స కోసం వేరే హాస్పి టల్ కి వెళ్లి ట్రీట్మెంట్ చేసుకొని అసలు బ్రతుకుతరమే కష్టం అనుకున్న వ్యక్తులు రెండు నెలల తర్వాత డిశ్చార్జ్ అయ్యారు. ఆదివారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్కు వచ్చి వారు థాంక్స్ చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ ఒక పోలీస్ అధికారిగా చాలా హ్యాపీగా ఫీల్ అవు తున్నానని, ఇద్దరు వ్యక్తుల ప్రాణాలు కాపాడంటే మనము ఉద్యో గం చేస్తున్న దానికి సరదాగా లభించింది అనిపించిందన్నారు. కృతజ్ఞతా భావంతో వచ్చి కలవడం చాలా సంతోషంగా




ఉందన్నారు. వారి నాన్న మాట్లాడుతుంటే సార్ ఒక మూడు నిమిషాలు లేట్ అయితే మా అబ్బాయి చనిపోయేవాడు సార్. మీ వల్ల ఈరోజు మా అబ్బాయి బతికిం అని చెప్తున్నప్పుడు మాకు కూడా పోలీస్ సిబ్బంది కూడా కళ్ళలో నీళ్లు తిరిగాయి జాబ్ సాటిస్ఫాక్షన్ అనేది ఏ సందర్భంలో ఎలా వస్తుందో తెలియ దు




ఇద్దరు వ్యక్తులను కాపాడడం చాలా ఆనందంగా ఉందన్నా రు. యువత ఒకసారి ఆలోచించండి మీ తల్లిదండ్రులు ఈ పరిస్థితి లో ఉంటే ఎలా ఉంటది హాస్పిటల్ చార్జెస్ కట్టుకోలేక ఇవన్నీ సమస్యలు ఎదురైతే కాబట్టి దయచేసి యువకులు అత్యంత వేగంగా హెల్మెట్ లేకుండా వెళ్లద్దని ట్రాఫిక్ రూల్స్ అన్నీ ఫాలో అయితేముందుకు వెళ్లాలనిఈ సందర్భంగా తెలియజేశారు.

# సాయి గణేష్ చ మహరాజ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీద విద్యార్థులకు ఆర్థిక సహాయం, బ్లడ్ డొనేషన్ ..








**కుత్బుల్లాపూర్ : ఆగస్టు 31 (పీపుల్స్ న్యూస్):**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ 129 సంజయ్ గాంధీ నగర్ లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపంలో ప్రత్యేక పూజలో సాయి గణేష్ మహరాజ్ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కున శ్రీశైలం గౌడ్ పాల్గొని స్వామి వారి హోమంలో పాల్గొని. ప్రత్యేక పూజలు నిర్వహించారు, అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ అన్నదానం బదులు విద్యాదానం భవిష్యత్తు శాశ్వతహారం , అన్నం ఇస్తే జీవితం ఒకరోజు నడు స్తుంది, విద్య ఇస్తే జీవితం వెలుగుతుంది అనే నినాదంతో అసోసియేషన్ సభ్యులు బీద విద్యార్థులకు ఆర్థిక సహాయం 5000 చొప్పున 10 మంది కి ఇవ్వడం జరిగింది మరియు బ్లడ్ డొనేషన్ 50 మంది రక్తదానం ఇవ్వడం జరిగిందని అసోసియేషన్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమం అసోసియేషన్ సభ్యులు,పెద్ద రాములు,పెద్ద అరుణ్ కుమార్ పెద్ద అనిల్ కుమార్, డాక్టర్ పెద్ద అజయ కుమార్,హనుమంతరావు ,సింగారయ్య, గోపాల్ రెడ్డి , పున్నారెడ్డి , రాములు కుమార, జైపాల్ రెడ్డి,రాజ కుమార్ , అనిల్ కుమార్,రాజశేఖర్ , అనిల్, హరి, సత్యనారాయణ, గిరి, వీర మణికంఠ, సాయి, వినోద్ , సతీష్ రెడ్డి , ప్రకాశ్ రెడ్డి , వివేక్ , కార్తీగల లక్ష్మి నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# డిపీ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం ...



**కుత్బుల్లాపూర్ : ఆగస్టు 31 ( పీపుల్స్ న్యూస్):**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ డిపీ కాలనీ లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, డిపీ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, అసోసియేషన్ సభ్యులు అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిపి కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ గౌడ్, విజయ్ ప్రభాకర్ రంగస్వామి, వైస్ ప్రెసిడెంట్ వాసు, హోటల్ శీనన్న, సీతారామయ్య, సాయి రెడ్డి, కాశిం భాషా భాయ్ గౌడ్, డబ్బా శీను, రాంబాబు, రమణారెడ్డి, గణేష్, రవి గౌడ్, తిరుపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూజలందుకున్న లంబోదరుడు



**కూకట్ పల్లి, ఆగస్టు 31, (పీపుల్స్ న్యూస్ ) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్, మూసాపేట్ డివిజన్ పరిధిలో ని ముస్కిపేట, బాబు జగజీవన్ రామ్ నగర్ లో దాసోజు శ్రీనివాస్ చారీ, గురజాల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కూకట్ పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్నెనాగరాజు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కర్నలోహిత్ రాజ్, కర్న మహేష్, కర్న జితేందర్, శివ,దాసోజు సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.


## డీసీ కి అందినది ఎంత.. ?


# టౌన్ ప్లానింగ్ ఏ సి పి కి ఎంత..?

## అనుమతి లేని సెల్లార్... ఆపై అంతస్తులు పెంపు

## ప్లాట్ నెంబర్ 128, గాజుల రామారం

**కుత్బుల్లాపూర్ : ఆగస్టు 31 (పీపుల్స్ న్యూస్)**
గాజులరామారం సర్కిల్ పరిధిలోని గాజుల రామారం బాట చెప్పుల దుకాణం పక్కన ఓ ప్రబుద్ధుడు అధికారుల అండదండలతో భారీ సెల్లార్ నిర్మాణం చేసి, ఆపై అక్రమ నిర్మాణం యదేచ్చగా ముగించాడు. సదరు నిర్మాణదారుడుకు గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు , గాజుల రామారం టౌన్ ప్లానింగ్ ఏసిపి కి ముడుపులు చెల్లించడంతోని అక్రమ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కేవలం G+2 రెసిడెన్షియల్ నిర్మాణానికి అనుమతులు తీసుకున్న సదరు నిర్మాణదారుడు, ఓ భారీ సెల్లార్ తో పాటు, అదనంగా మరో అంతస్తు ఏర్పాటు చేసి, మొత్తం భవనాన్ని కమర్షియల్ భవనంగా తీర్చిదిద్దాడు. అధికారులు అండదండలు పుష్కలంగా ఉండడంతోనే సదరు నిర్మాణదారుడుకి ఊరట కలిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.




OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION — TS-bPASS

TS-bPASS - BUILDING PERMIT ORDER

To,

Smt. KAMALUR AFSA
W/o SHABBER SAHEB
HOUSE NO. 1-184, FATHENAGAR,
SANATHNAGAR, HYDERABAD

| | |
|---|---|
| Application No / Permit No | 310703/GHMC/13189/2023 |
| Permit No. | 310703/7348/GHMC/2023 |
| Date | 19-07-2023 |

Sir/Madam,

**Sub:** Greater Hyderabad Municipal Corporation - Construction of Individual Residential Building consisting of Stilt for Parking + 2 Upper Floor to an extent of 199.0 Sq.Meters (238.0 Sq.Yds)situated at Plot No: 128, Street/Road: GAJULARAMARAM, Locality: GAJULARAMARAM, Survey No: 241, 242, 243, 245 & 246, Gajularamaram(V), Gajularamaram Circle 26, Kukatpally Zone, Quthbullapur(M), GHMC, Medchal - Malkajgiri(Dist) - Building Permission-Instant Approval issued - Reg

**Ref:**
1. Your Application dated: 19-07-2023
2. G.O.Ms.No.168, MA&UD, dt.07-04-2012 and its time to time amendments.

Your application for individual Residential building permission submitted in the reference cited has been sanctioned based on the Self Certification given by you as detailed below and subject to conditions mentioned therein:

| | | | | |
|---|---|---|---|---|
| A | APPLICANT DETAILS | | | |
| 1 | Name | Smt KAMALUR AFSA | | |
| B | SITE DETAILS | | | |
| 1 | Survey No | 241, 242, 243, 245 & 246 | Plot No | 128 |
| 2 | Unapproved Layout | N/A | | |
| 3 | Street/Road | GAJULARAMARAM | Locality | GAJULARAMARAM |
| 4 | Village Name | Gajularamaram | | |
| 5 | Circle Name | Gajularamaram Circle 26 | | |
| 6 | Mandal Name | Quthbullapur | | |
| 7 | Zone Name | Kukatpally Zone | | |

**కంచె చేను మేస్తే కాచేదెవరు..!?**
అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపి ప్రభుత్వ ఖజానాను నింపవలసిన అధికారులే... అడ్డగోలు

సంపాదనతో విధులను సైతం సక్రమంగా నిర్వహించేందుకు మనసుకు రావడం రావడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

వారి నెలవారి వేతనం కంటే పది రెట్లు అదనంగా అక్రమ సంపాదన వలన వస్తున్నట్లు తెలుస్తోంది. కాగా గాజులరామారం బాటా చెప్పులు దుకాణం పక్కన సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు, టౌన్ ప్లానింగ్ ఏసిపి, సెక్షన్ అధికారులకు లక్షల్లో డబ్బులు ముట్టినట్లు తెలుస్తోంది. ఈ కారణంతోనే అధికారులు అక్కడ నిర్మాణం చేస్తున్న భవనంపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయారని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధాన రహదారికి ఆనుకొని నిటారుగా అక్రమ నిర్మాణం జరుగుతున్నప్పటికీ, పైసలు మత్తులో పడి అక్రమ నిర్మాణాలకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

**అధికారులే అడ్డగోలు సలహాలు.!**
సదరు అక్రమ నిర్మాణదారుడు కి పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు పూర్తిగా అండదండలు అందించినట్లు స్పష్టంగా తెలుస్తోంది. సదరు ప్లాట్ నెంబర్ 128 పై అనేక ఫిర్యాదులు పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులకు, డిప్యూటీ కమిషనర్ అధికారికి ఫిర్యాదు వెళ్లినప్పటికీ వారు మాత్రం అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోకపోగా... అక్రమ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసేందుకు అడ్డగోలు సలహాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. “త్వరగా బయట ప్లాస్టింగ్” పూర్తిచేసి రంగులు వేయడమే కాకుండా, Tolet బోర్డులను సైతం ఏర్పాటుచేసి ఫిర్యాదుదారులను పక్కదోవ పట్టించేలా అడ్డగోలు సలహాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే సదరు నిర్మాణదారుడు అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు







చెల్లించుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవలసిన అధికారులే... అక్రమ మార్గంలో డబ్బు వసూల్ పై ప్రజలు మండిపడుతున్నారు.

# లెక్టరేట్ నిర్మాణంపై డిప్యూటీ స్పీకర్ కీలక వ్యాఖ్యలు



**భీమవరం, ఆగస్టు 31:** పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరేట్ నిర్మాణంపై ఏపీ డిప్యూటీ స్పీకర్ కె. రఘురామకృష్ణరాజు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం రహదారిపై నిలబడి భీమవరం బోర్డు, పెద అమిరంలోని స్థలాన్ని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు వేలు పెట్టి చూపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మూడు రాజధానులుకట్టాలన్న వాళ్లు అఖిలపక్ష సమావేశమని రాద్ధాంతం చేశారంటూ మండిపడ్డారు. ఏడాదిన్నరగా దీని గురించి మాట్లాడిన వారు లేరన్నారు. రెండు లక్షల నలభై వేల ఎస్ఎఫ్టీతో అన్ని ఆఫీసులు ఉండేలా ప్లాన్ సైతం తాను ప్రభుత్వానికి సమర్పించానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అన్ని నియోజకవర్గాలకు ఈ స్థలం ఉత్తమంగా ఉందని ప్రపోజల్ ఇచ్చామని చెప్పారు. దీనిపై వైసీపీ వాళ్లు.. మీటింగ్ పెట్టి ఆందోళన చేస్తామని నిర్ణయించారని పేర్కొన్నారు.మీరు మూడు రాజధానులు అన్నారు. కానీ తాము ఒకే రాజధాని అని ప్రకటించామని తెలిపారు. అబద్ధాలు చెప్పి రుషికొండ కొట్టేసి ప్యాలెస్ కట్టారని వ్యంగ్యంగా అన్నారు. రాజధాని రుషికొండలోనే ఉండాలి..ముఖ్యమంత్రి అందులోనే ఉండాలని ఆందోళన చేసుకొండంటూ వైసీపీ నేతలకు చురకలంటించారు. భీమవరంలో స్థలం లేదని జిల్లా పార్టీ ఆఫీసు ఉండిలో కట్టారా? అని ప్రశ్నించారు. ఇంతకీ ఏం జరిగిందంటే..వైసీపీ ప్రభుత్వ హయాంలో జిల్లాల పునర్విభజన జరిగింది. అందులోభాగంగా పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రంగా భీమవరం ఏర్పాటు అయింది. దీంతో భీమవరంలో ఇంటిగ్రేటెడె కలెక్టరేట్ నిర్మించాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం మార్కెట్ యార్డ్ స్థలాన్ని కూడా కేటాయించింది. ఆ సమయంలో పనులు ప్రారంభం కాలేదు. ఇంతలో ఎన్నికలు రావడం.. ప్రభుత్వం మారిపోవడం చకచక జరిగిపోయాయి. ప్రస్తుతం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం పెదఅమిరంలో పరిధిలో కలెక్టరేట్ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది.అందుకు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు సంపూర్ణ సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధమయ్యారు. అయితే భీమవరం నుంచి కలెక్టరేట్‌ను తరలిస్తే ఒప్పుకునేది లేదని ఏపీ శాసన మండలి చైర్మన్ కె. మోషేన్ రాజు హెచ్చరించారు. దీంతో జిల్లా కలెక్టరేట్ వివాదం రాజుకొంది. జిల్లాకు పరిపాలన భవనం లేదు. అన్నీ అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. దీని వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

# జనసేన కచ్చితంగా జాతీయ పార్టీగా మారుతుంది.



**విశాఖపట్నం:** ఏదో ఒక రోజు జనసేన జాతీయ పార్టీగా మారుతుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కార్యకర్తలు అండగా ఉంటేనే ఇది సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. 'సేనతో సేనాని' పేరుతో విశాఖపట్నంలో ఏర్పాటుచేసిన విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. పార్టీ సంస్థాగత నిర్మాణంపై కసరత్తు చేస్తున్నామని తెలిపారు. మండల స్థాయి నుంచి కమిటీలను తానే స్వయంగా సమన్వయం చేస్తానని తెలిపారు.మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా జనసేన పార్టీని విస్తరించాలని అంటున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. తాను పార్టీని విస్తరించాలంటే ముందు మీరు పోరాటం చేయండని పిలుపునిచ్చారు. మీకు అండగా సైద్ధాంతిక బలం ఇస్తానని.. మీరు బలోపేతం చేస్తే కచ్చితంగా ఒకరోజున జనసేన జాతీయ పార్టీగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. జనసేన జాతీయ పార్టీ అవుతుందని ఈరోజు అంటే అది హాస్యాస్పదంగా ఉండొచ్చు కానీ.. ప్రజలందరూ కలిసి వస్తే అది కచ్చితంగా సాధ్యమవుతుందని తెలిపారు. తాను ఒక కులం కోసం ఆలోచించి ఉంటే.. ఆ కుల నాయకుడిని అయ్యేవాడినని.. కానీ ప్రజా నాయకుడిని అవ్వాలని రాజకీయాల్లోకి వచ్చానని ఆయన స్పష్టం చేశారు.సేనతో సేనానిలో మాట్లాడుతున్న జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌దిగువ స్థాయి కార్యకర్తలకు నాయకులను తయారు చేస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు. 2029 నాటికి బలమైన నాయకులను తయారుచేస్తామని చెప్పారు. వీర మహిళలకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తామని పేర్కొన్నారు. పార్టీని బలోపేతం చేస్తామని, క్రమశిక్షణ కలిగిన వారికి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. జనసేన పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు, భవిష్యత్ తరాలకు బలమైన నాయకత్వం, నిరంతరం పార్టీ కోసం పనిచేసే వారికి భద్రత అనే మూడు అంశాల ప్రాతిపదికన 'త్రిశూల వ్యూహం' రూపొందిస్తామని తెలిపారు. దసరా తర్వాత నుంచి అమలు చేసేలా పకడ్బందీ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని ప్రకటించారు. త్రిశూల్ ద్వారా జనసేనలో సరికొత్త అధ్యాయం మొదలువుతుందని చెప్పారు.

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన దీక్షలకు వైసీపీ నిర్ణయం: బొత్స సత్యనారాయణ



**అమరావతి :** విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా నిరసన దీక్షలు చేపట్టాలని నిర్ణయించింది. అధికారంలోకి రాక ముందు ఒకమాట, వచ్చిన తరువాత మరో మాట మాట్లాడడం టీడీపీ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని మాజీ మంత్రి, వైసీపీ శాసన మండలి పక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్లాంట్‌పై కూటమి నేతల వైఖరి బయట పడిందని, ప్లాంట్ కోసం కూటమి నాయకులు గతంలో దొంగ దీక్షలు చేశారని మండిపడ్డారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకువ్యతిరేకంగా వైసీపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. స్టీల్ పరిరక్షణకు కేంద్రం వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళితే తామూ వస్తామని వెల్లడించారు. ప్రైవేటీకరణ వద్దని నేరుగా ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు చెప్పలేకపోతున్నారని ప్రశ్నిం చారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వైసీపీ మొదటి నుంచి వ్యతిరేకమని వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు సమన్వయ కమిటీనీ ఏర్పాటు చేసి ఉద్యమ కార్యా చరణను రూపొందిస్తామన్నారు. గతంలో స్టీల్ ప్రైవేటీకరణ చేయ వద్దనివైఎస్ జగన్ ధైర్యంగా నరేంద్ర మోదీని కోరారని తెలిపారు.

# ఇక ఆ బస్సుల్లో కూడా మహిళలకు ఫ్రీ జర్నీ




**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోన్న సంగతి తెలిసిందే. స్త్రీ శక్తి పేరుతో అమలవుతోన్న ఈ కార్యక్రమాన్ని ఆగస్టు 15 నుంచి అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో స్త్రీశక్తి పథకంపై అధికారులు తాజాగా కీలక అలర్ట్ జారీ చేశారు. ఇక ఆ బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నారు. ఇంతకు అవి ఏ కేటగిరి బస్సులంటే.. కూటమి ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పింది. ఇకపై వారికి గ్రౌండ్ బుకింగ్ ఉన్న బస్సుల్లో కూడా ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నట్లు వెల్లడించింది.గ్రౌండ్ బుకింగ్ బస్సులంటే.. కొన్ని ప్రత్యేక బస్సుల్లో కండక్టర్లు ఉండరు.. అలానే ఇవి 2, 3 స్టాపుల్లో మాత్రమే ఆగుతాయి. వీటికి ఆయా బస్టాండ్లలో మాత్రమే టికెట్ జారీ చేస్తారు. ఈ క్రమంలో ప్రభుత్వం.. ఇలాంటి బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నట్లు తెలిపింది.గ్రౌండ్ బుకింగ్ కింద నడిపే పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కూడా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపింది. వీటిల్లో కూడా మహిళలకు ఉచిత బస్సు పథకం వర్తిస్తుందని అధికారులు తెలిపారు. అలానే సింహాచలం కొండపైకి వెళ్లే సిటీ బస్సులకు టోల్ ఫీజు మినహాయించాలని కోరుతూ ఆర్టీసీ అధికారులు దేవస్థానం ఈవోకు లేఖ రాశారు. రాష్ట్రంలో తిరుమల మినహా మిగతా 39 ఘాట్ రోడ్లపై తిరిగే బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇదిలా ఉండగా, బొబ్బిలి నుంచి విశాఖపట్నం వెళ్తున్న బస్సులో ఇద్దరు ప్రయాణికులు సీటు విషయంలో బూతులు తిట్టుకున్నారు. ఈతాజాగా బొబ్బిలి నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ బస్సులో సీటు కోసం ఇద్దరు ప్రయాణికులు గొడవపడ్డారు. బూతులు తిట్టుకున్నారు. ఇక్కడ గొడవ పడింది మహిళలు కాదు. సీటు విషయంలో ఒక వ్యక్తి, ఒక మహిళ ఇద్దరూ పరస్పరం బూతులు తిట్టుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. అయితే దీనిపై ఆర్టీసీ అధికారులు స్పందించారు. తోటి ప్రయాణికులకు అసౌకర్యం కలిగించిన ఈ ఇద్దరు ప్రయాణికుల మీద పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని పార్వతీపురం డిపో అధికారులను ఆదేశించారు. అలానే ఇక మీదట ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఉచిత ప్రయాణం నేపథ్యంలో రద్దీ పెరుగుతుండటంతో.. ప్రభుత్వం కొత్త బస్సులను సమకూర్చే పనిలో ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు: నోటీసులు పొందిన వారికి కీలక అలర్ట్.




**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పొందే వారికి కూటమి ప్రభుత్వం కీలక అలర్ట్ జారీ చేసింది. అర్హులైన వారికి ఎవరికి కూడా పింఛన్లు ఆపబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. అర్హుల ఒదరికి సెప్టెంబర్ 1న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కొన్ని రోజుల క్రితం కూటమి ప్రభుత్వం.. ఎన్టీఆర్ భరోసా పింఛన్లలో అనర్హులను గుర్తించడానికి నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. వికలాంగుల పింఛన్లలో 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉన్నవారికి, ఆరోగ్యంగా ఉండి కూడా రూ.15 వేలు పొందుతున్న వారికి ప్రభుత్వం నోటీసులు పంపింది. ప్రకాశం జిల్లా మొత్తం మీద 2,801 మందికి పింఛన్ రద్దు నోటీసులు అందజేశారు. అయితే నోటీసులు పొందిన వారిలో ఎవరైతే అప్పీల్ చేసుకుంటారో వారికి పింఛన్ అందుతుంది. అలానే అర్హులైన అన్ని కేటగిరీల వారికి కూడా పింఛన్లు అందుతాయని ప్రభుత్వం తెలిపింది. ఈక్రమంలో సచివాలయాల ద్వారా నోటీసులు అందుకున్న వారికి సెప్టెంబర్ నెలలో పెన్షన్ నిలిపేస్తారంటూ ప్రచారం జరగడంతో.. లబ్ధిదారులు ఆందోళన చెందారు. సెప్టెంబర్‌లో పింఛన్ ఆగిపో తుందేమోనని భయపడ్డారు. అయితే దీనిపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. అర్హులైన వారిలో ఒక్కరికి కూడా పెన్షన్ ఆపబోమని.. అలానే అనర్హులను తొలగించేందుకే నోటీసులు ఇచ్చామని తెలిపింది.నోటీసులు జారీ చేసిన వారిలో.. వికలాంగుల పింఛన్ తీసుకుంటున్న వారిలో కొందరికి వైకల్యం 40 శాతం కంటే తక్కువగా ఉంది. అలాగే, కొందరు ఆరోగ్యంగా ఉండి కూడా మంచానికే పరిమితమయ్యామని, వీల్‌చైర్‌కే పరిమితమయ్యామని చెప్పి రూ.15 వేలు పొందుతున్నారు. ఇలాంటి వారికే ప్రభుత్వం నోటీసులు జారీ చేసిందని ప్రభుత్వం తెలిపింది.40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉండి దివ్యాంగుల పింఛన్ తీసుకుంటున్న వారు.. ఇతర కేటగిరీల కిందకు మారవచ్చని అధికారులు తెలిపారు. అలాంటి వారిలో.. 60 ఏళ్లు పైబడిన వారు, వితంతువులు, ఒంటరి మహిళలు ఉంటే వారు ఆయా వర్గాల పెన్షన్‌కు అర్హులవుతారని.. అలానే హెల్త్ పింఛన్ తీసుకుంటున్న అనర్హులు కూడా ఇతర కేటగిరీల కిందకు మారవచ్చని అధికారులు తెలిపారు.ప్రకాశం జిల్లాలో దాదాపు 2,801 మందికి పింఛన్ రద్దు నోటీసులు జారీ చేశారు. అయితే వీరిలో నిజమైన లబ్ధిదారులుంటే.. వారు తాము అర్హులమని చెబుతూ.. ఎంపీడీవోకు లేదా మున్సిపల్ కమిషనర్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. అప్పీల్ చేసుకున్న వారికి సెప్టెంబర్‌లో పింఛన్ అందుతుంది. అప్పీల్ చేసుకోని వారికి మాత్రమే పింఛన్ నిలిపివేస్తారని అధికారులు తెలిపారు. ఇక నోటీసు అందుకున్న వారిలో సగానికి మందికి పైగా అప్పీల్ చేసుకున్నారు. ఈ నెల 30వ తేదీ వరకు అప్పీల్ చేసుకున్న వారికి సెప్టెంబర్ 1, సోమవారం నాడు పెన్షన్ పంపిణీ చేస్తారని అధికారులుతెలిపారు.

# టీడీపీలో వర్గపోరు గణేశ్ నిమజ్జనం వేళ తాడిపత్రిలో ఉద్రిక్తత




**అనంతపురం జిల్లా:** తాడిపత్రిలో మరోసారి ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. టీడీపీ నేతల మధ్య ఆధిపత్య పోరుతో ఘర్షణలు చెలరేగాయి. గణేశ్ శోభాయాత్రలో జేసీ ప్రభాకర్ రెడ్డి, కాకర్ల రంగనాథ్ వర్గీయులు రాళ్లు రువ్వుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గణేశ్ నిమజ్జనం సందర్భంగా ఆదివారం నాడు తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి, కాకర్ల రంగనాథ్ అనుచరులు వేర్వేరుగా వినాయక శోభాయాత్ర నిర్వహించారు. ఊరేగింపు తీస్తుండగా అశోక్ పిల్లర్ వద్ద ఇరువర్గాలు ఎదురెదురు పడ్డాయి. ఈ క్రమంలో ఇరువర్గాలు పరస్పరం నినాదాలు చేసుకున్నారు. మితిమీరి ఒకరిపైఒకరు రాళ్లు రువ్వుకున్నారు. ఇరువర్గాల ఘర్షణలో పలు వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జేసీ ప్రభాకర్ రెడ్డి, కాకర్ల రంగనాథ్ అనుచరుల మధ్య ఘర్షణల గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. పెద్ద ఎత్తున మోహరించి ఇరువర్గాలను చెదరగొట్టారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.కాగా, కాకర్ల రంగనాథ్ గతంలో వైసీపీలో ఉండేవారు. అయితే సార్వత్రిక ఎన్నికల ముందు ఆయన వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఎన్నికల తర్వాత టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో జేసీ ప్రభాకర్ రెడ్డి, కాకర్ల రంనాథ్ వర్గాల మధ్య వివాదం నెలకొంది. ఆధిపత్యం కోసం ఇరువర్గాలు తాపత్రయపడుతున్నాయి.

# లిక్కర్ కేసులో జైలుకు పోవటం ఖాయం గోనె ప్రకాష్ రావు సంచలన ప్రెస్‌మీట్



**అమరావతి :** సెప్టెంబర్ నెల చివరి వారంలోపు వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి అరెస్టు కావడం ఖాయం అని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు అన్నారు. ఇప్పటికే జగన్ పైన ఉన్న సి.బి.ఐ కేసులో ఫైన్ మాత్రమే పడే అవకాశం ఉందని, అయితే లిక్కర్ కేసులో మాత్రం ఆయన జైలుకు పోవటం ఖాయమని చెప్పారు. జగన్‌కు చెందిన బెంగళూరు, హైదరాబాద్, తాడేపల్లి, పులివేందుల ప్యాలెస్‌లలో దాడులు చేస్తే వేల కోట్ల రూపాయల డబ్బులు, బంగారం దొరుకుతుందని అన్నారు .సి.బి.ఐ కేసులో జగన్ బెయిల్ కోసం తానే కాంగ్రెస్ అధిష్టానంతో సయోధ్య నడిపానని, ఎట్టి పరిస్థితిలోనూ మత పార్టీకి మద్దతు ఇవ్వను అని మాట ఇచ్చాకే జగన్ బెయిల్ పొందాడని గోనె వెల్లడించారు ). అయితే 2014 నుంచి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం, కేసులకు భయపడే బీజేపీకి జగన్ మద్దతు ఇస్తున్నాడన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జగన్‌ను ప్రధాని మోదీ కానీ, బీజేపీ అగ్ర నాయకత్వం కానీ మద్దతు కోరలేదని, వీరే మద్దతు కోరినట్టు ప్రచారం చేసుకుని సపోర్టు చేస్తున్నారని విమర్శించారు శ్రీలక్ష్మి విషయంలో భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడటం దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్టు ఉందని దుయ్యబట్టారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మీరే నిజాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువాలని భూమన కరుణాకర్ రెడ్డిని చేతులెత్తి దండం పట్టి అడుగుతున్నాన్నారు. చంద్రబాబు, పవన్, లోకేశ్ టి.డి.ఆర్ బాండ్ల కేసుపై దృష్టి పెట్టాలని, టి.డి.ఆర్ బాండ్ల స్కామ్ బాధ్యుల ఆస్తులను సీజ్ చేసి, ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# వినాయక మండపాల వద్ద రికార్డింగ్ డ్యాన్సులు



**తిరువల్లూరు జిల్లా :** వినాయక చవితి ఉత్సవాల్లో అశ్లీల నృత్యాలు తీవ్ర విమర్శలకు దారి తీసింది. చిత్తూరు జిల్లా పలమనేరు మండలం వడ్డూరులో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద రికార్డింగ్ డ్యాన్సులు చేసిన వీడియో ఒకటి తాజాగా బయటకొచ్చింది. దీంతో అనుమతి లేకుండా రికార్డింగ్ డ్యాన్సులు నిర్వహించిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. పలమనేరు అర్బన్ పరిధిలోని టి.వడ్డూరు గ్రామంలో వినాయక మండపాల ముందు అసభ్యకరంగా రికార్డింగ్ డ్యాన్సులు నిర్వహించారు. తమిళనాడులోని తిరువల్లూరు జిల్లా ఆవడి నుంచి ఐదుగురు మహిళా డ్యాన్సర్లను తీసుకొచ్చి.. యువకులను రెచ్చగొట్టేవిధంగా యువతులతో అశ్లీలంగా డ్యాన్సులు చేపించారు. ఈ క్రమంలో నగ్నంగా డ్యాన్సులు చేయాలని మహిళా డ్యాన్సర్లను పలువురు యువకులు బలవంతపెట్టారు.ఇదిలా ఉంటే డ్యాన్సర్లకు చెల్లించాల్సిన రుసుము విషయంలో నిర్వాహకులు, డ్యాన్సర్ల మధ్య వాగ్వాదం జరగడంతో ఈ విషయం బయటకొచ్చింది. తమకు రావాల్సిన డబ్బుల కోసం డ్యాన్సర్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అనుమతి లేకుండా రికార్డింగ్ డ్యాన్సులు నిర్వహించిన ఆర్గనైజర్, మరికొందరిపై కేసు నమోదుచేసినట్లు తెలుస్తోంది. కాగా, అశ్లీల నృత్య ప్రదర్శనలు నేరమని పోలీసులు తెలిపారు. వినాయక మండపాల వద్ద పర్మిషన్ లేకుండా ఆర్కెస్ట్రా ముసుగులో అసభ్యకర కార్యక్రమాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# శ్రీశైలానికి పెరుగుతున్న వరద 8 గేట్లు ఎత్తిన అధికారులు



**శ్రీశైలం :** ఏపీలోని నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టుకుభారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు ప్రాజెక్టు 8 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి జలాశయానికి 3.40 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా 3.12 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,624 క్యూసెక్కులు , 8 గేట్లను 10 అడుగులు ఎత్తి 2,16,520 క్యూసెక్కులు విడుదల చేశారు. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులకు 882.80 అడుగుల వరకు నీటిమట్టం ఉంది.శ్రీశైలం జలాశయం సామర్థ్యం 215.80 టీఎంసీలకు ప్రస్తుతం నీటినిల్వ ఉందని తెలిపారు.

సోమవారం, సెప్టెంబర్ 01, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 6

# సీఎం అభ్యర్థిని తానేనన్న తేజస్వియాదవ్ మౌనంగా ఉన్న రాహుల్‌గాంధీ



**బీహార్:** బీహార్ లో ప్రతిపక్ష మహా ఘట్‌బంధన్ తరఫున ముఖ్య మంత్రి అభ్యర్థి ని తానేనని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ప్రకటించు కున్నారు. ఆరా జిల్లాలో ఓట్ అధికార్ యాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ , సమాజ్‌వాది పార్టీ చీఫ్‌అఖిలేశ్ యాదవ్ సమక్షంలో తేజస్వి ఈ ప్రకటన చేశారు. అయితే రాహుల్ గాంధీ మాత్రం తేజస్వి ప్రకటనపై మౌనంగా ఉండిపోయారు. ఆరా ర్యాలీలో తేజస్వీ యాదవ్ ఇంకా మాట్లాడుతూ.. తాను ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాలనే సీఎం నితీశ్ కుమార్ అమలు చేస్తున్నారని ఆరోపించారు. ముందు తాను వెళ్తుంటే ప్రభుత్వం వెనుక వస్తోందని అన్నారు. మీకు కాపీ కొట్టే సీఎం కావాలా..? ఒరిజినల్ సీఎం కావాలా..? అని సమావేశానికి వచ్చిన ప్రజలను ప్రశ్నించారు. మహాఘట్‌బంధన్ తరఫున సీఎం అభ్యర్థిని తానేనని తేజస్వి ప్రకటించారు. రాహుల్‌గాంధీ మాత్రం మౌనంగా ఉండిపోయారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినప్పటికీ బీహార్‌లో ఆర్జేడీ పెద్దన్న అని వ్యాఖ్యా నించారు. అంటే రాష్ట్రంలో కాంగ్రెస్ కంటే ఆర్జేడీదే పైచేయి అన్న అర్థంలో తేజస్వి మాట్లాడారు.

# ఒడిశాలో దారుణం తెలిసినవారే కదా అని కారు ఎక్కితే సామూహిక లైంగికదాడి చేశారు



**భువనేశ్వర్:** బీజేపీ పాలిత రాష్ట్రం ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లాలో దారుణం చోటచేసుకున్నది. తెలిసినవాళ్లే కదా అని కారు ఎక్కితే సామూహిక లైంగికదాడి చేసి నడిరోడ్డుపై వదిలేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శుక్రవారం సాయంత్రం మయూర్‌భంజ్ జిల్లా బంగిరిపోసి ప్రాంతంలో 22 ఏండ్ల యువతిని ఇద్దరు వ్యక్తులు కారులో ఎక్కించుకున్నారు. ఇంతకుముందే వారిరువురు ఆమెకు తెలిసి ఉండటంతో ఎలాంటి సందేహం లేకుండా కారులో ఎక్కింది. అనంతరం కొద్ది దూరం వెళ్లిన తర్వాత మరో ముగ్గురు వ్యక్తులు ఆ కారులో ఎక్కారు. పక్కా ప్లాన్ ప్రకారం ముందుగా నిర్ణయించుకున్నట్లుగానే బంగిరిపోసిలోని ఆమె నివాసానికి 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉదాలా సమీపంలో ఉన్న నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లారు. అనంతరం వారంతా కలిసి ఆమెపై లైంగికదాడి చేశారు. ఆ తర్వాత బాధితురాలిని నడిరోడ్డుపై వదిలి వెళ్లారు. శనివారం తన స్వస్థలానికి చేరుకున్న ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. మిగిలిన ముగ్గురి కోసం గాలిస్తున్నామని అధికారులు వెల్లడించారు.

# స్ఐఆర్ పూర్తికాగానే అందరికీ కొత్త ఓటరు కార్డులు ఈసీ ప్లాన్




**పాట్నా:** బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ పూర్తి కాగానే రాష్ట్రంలోని ఓటర్లందరికీ కొత్త ఓటర్ గుర్తింపు కార్డులు ఇచ్చే ఆలోచనలో ఎన్నికల కమిషన్ ఉందని అధికార వర్గాల సమాచారం. అయితే ఎప్పటి నుంచి కొత్త కార్డులు జారీ చేస్తారనే దానిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నారు. ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారమ్‌లు ఇచ్చేటప్పుడే దరఖాస్తు ఫారంపై కొత్తగా తీయించుకున్న ఫోటోను జత చేయాలని అధికారులు కోరారు. రికార్డులు అప్‌డేట్ చేసేటప్పుడు కొత్త ఫోటోలను జత చేసి కొత్త ఓటరు కార్డులు జారీ చేస్తారని ఈసీ వర్గాల పేర్కొన్నాయి. బిహార్ ముసాయిదా ఓటర్ల జాబితాను ఆగస్టు 1న ప్రచురించారు. ఆ ప్రకారం రాష్ట్రంలో 7.24 కోట్ల ఓటర్లు ఉన్నారు. తుది ఓటర్ల జాబితాను సెప్టెంబర్ 30న పబ్లిష్ చేస్తారు. నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయి. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబర్ 22వ తేదీతో ముగియనుంది. ఆలోపు ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం కొలువుతీరాల్సి ఉంటుంది. ఈసీ వర్గాల కథనం ప్రకారం, ఇంతవరకూ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసిన 99 శాతం మంది తమ డాక్యుమెంట్లు సమర్పించారు. ఓటర్ల జాబితాలో తమ పేర్లు గల్లంతైనందున జాబితాలో తమ పేర్లు చేర్చాలంటూ 30,000 మంది నుంచి విజ్ఞాపనలు వచ్చాయి. కాగా, రేషనలైజేషన్ కారణంగా రాష్ట్రంలో పోలింగ్ స్టేషన్లు 77,000 నుంచి 90,000కు పెంచారు. రేషనలైజేషన్ ప్రక్రియను దేశవ్యాప్తంగా కూడా చేపట్టనున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 10.5 లక్షల పోలింగ్ స్టేషన్లను ఈసీ ఏర్పాటు చేసింది.

# అమిత్‌షాపై అభ్యంతకర వ్యాఖ్యలు మహువా మొయిత్రాపై ఎఫ్ఐఆర్



**రాయపూర్:** కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా పై ఛత్తీస్‌గఢ్‌లోని రాయపూర్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. స్థానికుడు ఒకరు చేసిన ఫిర్యాదుపై మనా పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైనట్టు పోలీసులు తెలిపారు. భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్ 196, సెక్షన్ 197 కింద ఆమెపై కేసు నమోదు చేసినట్టు చెప్పారు. దీనికి ముందు పశ్చిమబెంగాల్‌లోని కృష్ణానగర్‌లో పోలీసులకు బీజేపీ ఫిర్యాదు చేసింది. మహువా అసహ్యకరమైన, ద్వేషపూరిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించింది. ఇదే టీఎంసీ వైఖరా అని ప్రశ్నించింది. అయితే మహువా వ్యాఖ్యలపై టీఎంసీ అధికారికంగా స్పందించలేదు. నదియా జిల్లాలో గత గురువారంనాడు ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మహువా మొయిత్రా పాత్రికేయులతో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం సరిహద్దు భద్రత విషయంలో తన బాధ్యతల నుంచి తప్పించుకుంటోందన్నారు. ఈ సందర్భంగా అమిత్‌షాపై వ్యక్తిగత విమర్శలకు దిగారు. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లను అడ్డుకోవడంలో షా విఫలమయ్యారన్నారు. ఆయన తలను నరికి బల్లపై పెట్టాలంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'మన సరిహద్దులను కాపాడటానికి ఎవరూ లేకపోతే, వేరే దేశం నుంచి ప్రతి రోజూ ప్రజలు ప్రవేశిస్తుంటే, చొరబాటుదారులు మన తల్లులు, సోదరీమణులపై కన్నేయడంతోపాటు మన భూములను లాక్కుంటున్నారని మన దేశ పౌరులు ఫిర్యాదు చేస్తుంటే.. మొదట మీరు అమిత్‌షా తల నరికి బల్లపై పెట్టాలి' అని వ్యాఖ్యానించారు.

# రాహుల్ యాత్రకు మమత డుమ్మా స్పందించిన టీఎంసీ



**కోల్‌కతా, ఆగస్టు 31:** బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ఓటర్ అధికార్ యాత్ర చేపట్టారు. ఈ యాత్రలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పాల్గొనక పోవడంపై ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కీలక నేత అధీర్ రంజన్ చౌదరి చేసిన విమర్శలుపై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీ స్పందించింది. ఆదివారం కోల్‌కతాలో టీఎంసీ ఎంపీ కునాల్ ఘోష్ మాట్లాడుతూ.. బిహార్‌లో రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రా కార్యక్రమంలో ఎవరు పాల్గొనాలనేది తమ పార్టీ నిర్ణయమని స్పష్టం చేశారు. ఇప్పటికే రాహుల్ యాత్రకు సీఎం మమతా బెనర్జీతోపాటు ఎంపీ అభిషేక్ బెనర్జీ మద్దతు సైతం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందుకే తమ పార్టీకి చెందిన ఇద్దరు నేతలను ఈ యాత్రకు ప్రతినిధులుగా పంపుతున్నారని వివరించారు. అయితే ఈ ఇద్దరు నేతల్లో బహరంపూర్ ఎంపీ యూసుఫ్ పఠాన్ ఉన్నారని తెలిపారు. ఇక గత లోక్ సభ ఎన్నికల్లో ఈ అధీర్ రంజన్ చౌదరిని యూసుఫ్ పఠాన్ ఓడించారని గుర్తు చేశారు. అందుకే ఈ వ్యవహారాన్ని ఇంతగా ప్రస్తావిస్తున్నారంటూ అధీర్ రంజన్ చౌదరిపై ఎంపీ కునాల్ ఘోష్ మండిపడ్డారు. మరికొద్ది రోజుల్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో భారీగా ఓట్ల చోరీ జరిగిందంటూ ఎన్నికల సంఘంపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. అలాగే ఓట్ అధికార్ యాత్ర పేరుతో ఆగస్టు 17వ తేదీన రాహుల్ గాంధీ..బిహార్‌లోని ససారంలో ఈ యాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర 16 రోజుల పాటు బిహార్‌లోని వివిధ రాష్ట్రాల ద్వారా సాగి.. సెప్టెంబర్ 1వ తేదీన అంటే.. సోమవారం పాట్నాలో ముగియనుంది. ఈ ముగింపు సభను భారీగా నిర్వహించేందుకు ఇండియా కూటమిలోని కీలక పార్టీలు నిర్ణయించాయి. ఈ ముగింపు సమావేశానికి టీఎంసీ ఎంపీలు ఇద్దరు హాజరు కానున్నారు. అయితే రాహుల్ గాంధీ చేపట్టిన ఈ యాత్రలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కానీ ఆ పార్టీ అగ్రనేతలు కానీ హాజరు కాలేదు. రాహుల్ చేపట్టిన ఈ యాత్రలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పాల్గొంటే.. ఆయన ముందు ఆమె వెలవెలబోతుందంటూ అధీర్ రంజన్ చౌదరి ఆరోపించా రు. అందుకే ఆమె రాహుల్ యాత్రకు హాజరు కాలేదని విమర్శించారు. రాహుల్ గాంధీ ముగింపు యాత్రలో టీఎంసీ నేతలు యూసఫ్ పఠాన్, లలితేష్ త్రిపాఠిలు హాజరుకానున్నారు.

# టియాంజిన్‌లో దౌత్యంలో కొత్త అధ్యాయం ఒకే వేదికపై మోదీ, పుతిన్, జిన్‌పింగ్



**చైనా:** చైనాలోని టియాంజిన్‌లో ప్రపంచ దౌత్యంలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఆతిథ్య చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌లు సమ్మిట్ వేదికపై కలిసి కనిపించారు. గ్రూప్ ఫోటో సెషన్ సందర్భంగా, సభ్యులందరూ ఒకే వేదికపై ఉన్నారు. సమ్మిట్ వేదికపైకి ప్రధాని మోదీ వచ్చినప్పుడు, చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ ఆయనకు స్వాగతం పలికారు. ఈ సమయంలో, జిన్‌పింగ్ సతీమణి పెంగ్ లియువాన్ కూడా ఆయనతో ఉన్నారు. ఫోటో సెషన్ తర్వాత, ప్రధాని మోదీ జిన్‌పింగ్ దంపతులతో కరచాలనం చేశారు. ఈ సమయంలో, ఇద్దరు నాయకుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ప్రధాని మోదీ, పుతిన్ మధ్య తజికిస్తాన్-కిర్గిజ్స్తాన్ అధ్యక్షులు ఉన్నారు. ప్రపంచం మొత్తం %ాజూ% గ్రూప్ ఫోటో సెషన్‌ను వీక్షిస్తోంది. జిన్‌పింగ్‌ను కలిసిన తర్వాత, ప్రధాని మోదీ మాల్దీవులు, నేపాల్‌తో సహా అనేక దేశాల నాయకులను కలిశారు. ఏడు సంవత్సరాల తర్వాత ప్రధాని మోదీ చైనాకు ఈ పర్యటన జరుగుతోంది. పది నెలల్లో జి జిన్‌పింగ్‌తో ఇది ఆయన రెండవ సమావేశం. చివరి సమావేశం బ్రిక్స్ 2024 శిఖరాగ్ర సమావేశం రష్యాలోని కజాన్‌లో జరిగింది. ఈ సమావేశం ప్రపంచ క్రమంలో ఒక మైలురాయిగా మారగలదని నిపుణులు అంటున్నారు. కానీ మూడు దేశాలు భారతదేశం-రష్యా-చైనా మధ్య ఎల్లప్పుడూ ఉన్న వైరుధ్యం ఉంది. ఈ సమావేశం తర్వాత ట్రంప్ సుంకాల తుఫాను వీస్తుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఇది జరిగితే, భారతదేశం ప్రశంసలు అందుకుంటుంది. కానీ మరోవైపు, ఈ సమావేశం తర్వాత చైనా పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వడం మానేయడం, తన భూమిని భారతదేశానికి తిరిగి ఇవ్వడం వంటి అంశాలు ఆసక్తికరంగా మారా యి. భారతదేశం-చైనా మధ్య ఉన్న ప్రధాన సమస్యలు పరిష్కారమైతే, అది శుభపరిణామని నిపుణులు అంటున్నారు.

# బలమైన అన్నాడీఎంకేను కోరుకుంటున్నారు కలిసి నడుద్దాం రండి

## – ఈపీఎస్‌కు శశికళ పిలుపు



**చెన్నై:** ఐకమత్యంతో కూడిన బలమైన అన్నాడీఎంకేను ప్రజలు కోరుకుంటున్నారని, అందువల్ల ప్రతి నేతా, కార్యకర్తా ఏకతాటిపైకి రావాలని ఆ పార్టీ బహిష్కృత నాయకురాలు శశికళ పిలుపునిచ్చారు. ఇదే విషయంపై ఆమె శనివారం ప్రకటన విడుదల చేశారు. ఏ పార్టీ (డీఎంకే)ని అయితే అధికారంలోకి రాకుండా అడ్డుకోవాల నుకున్నారో, రాజకీయ క్షేత్రంలో లేకుండా చేయాలని ఎంజీఆర్, జయలలిత కోరుకున్నారో ఆ పార్టీ అధికారంలోకి వచ్చేలా చేశామన్నారు. భవిష్యత్తులో ఈ తప్పు పునరావృత్తం కారాదన్నారు. అందుకే పార్టీ నేతలంతా ఏకం కావాలని ఎంతో కాలంగా పిలుపునిస్తున్నానని పేర్కొంటూ.. ఈ విషయంలో తనకు ఎలాంటి స్వార్థం లేదన్నారు. ఎల్లవేళలా ప్రజాక్షేమాన్ని మాత్రమే ఆకాంక్షిస్తుంటాన న్నారు. తన కుటుంబం పార్టీనే అని, తనను ఎవ్వరూ ఒక సర్కిల్‌లో బంధించలేరన్నారు. పార్టీకి చెందిన నేతలపై తనకు ఎలాంటి కోపతాపాలు లేవన్నారు. ఇంతకంటే కఠిన పరీక్షలను తన బాల్యంలోనే ఎదుర్కొని వచ్చినట్టు వెల్లడించారు. తాను ఇద్దరు గొప్ప వ్యక్తుల వద్ద శిక్షణ పొందానని, ఇది తనను ఎంతగానో పరిణితి చెందేలా చేసిందన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంజీఆర్ విధి విధానాలు, అణిగిమణిగి ఉండే లక్షణాలు తనను ఎంతో పాఠాలు నేర్పించిందన్నారు. అందరిలో ఒకరిగా, సోదరిగా కలిసిపోయి పార్టీ కోసమే తాను పని చేసేందుకు ఇష్టపడుతానన్నారు. పార్టీ, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకునే ఇప్పటివరకు తన కార్యాచరణ ఉన్నదని వెల్లడించారు. 2021లో కూడా పార్టీ విజయం సాధించాలన్న ఏకైక లక్ష్యంతోనే, అన్నాడీఎంకే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదని భావించే ఎన్నికల్లో పోటీ నుంచి దూరంగా ఉన్నానని తెలిపారు. కానీ, ఆ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించకపోగా, ఇప్పటివరకు జరిగిన ఏ ఒక్క ఎన్నికల్లో పార్టీ ఒక్క గెలుపును కూడా సొంతం చేసుకోలేకపోవడం తీవ్ర మనోవేదనకు గురి చేసిందన్నారు. ఈ పరిస్థితులను చూస్తూ మిన్నకుండిపోవడం అనేది మన నేతలకు మనం చేసే అతిపెద్ద ద్రోహంగా భావిస్తున్నట్టు తెలిపారు. "గతం గతః. ఈ పార్టీ కార్యకర్తలది. వారి నిర్ణయమే అంతిమ నిర్ణయం. వారి నిర్ణయానికి కట్టుబడి మనమంతా ఐకమత్యంతో ముందుకు సాగుదాం" అని ఆమె పిలుపునిచ్చారు. అవకాశ రాజకీయవాదులకు మనం ఏమాత్రం చోటు ఇవ్వరాదన్నారు. ఒక చేత్తో కొడితే ఎలా శబ్దం రాదో... అదే విధంగా ఒంటరిగా వెళ్లడం వల్ల ఎలాంటి విజయం చేకూరదన్నారు. అన్నాడీఎంకేలో ప్రస్తుత పరిణామాలను డీఎంకే అనుకూలంగా మలుచుకుని చలి కాచుకుంటోందన్నారు. శక్తిమంతమైన పార్టీని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని, అలాగే, అనేక రాజకీయ పార్టీలు కూడా దీన్నే కోరుకుంటున్నాయన్నారు. వారందరి అభీష్టం మేరకు శక్తిమంతమైన అన్నాడీఎంకేను తయారు చేసి, ఐకమత్యంతో ముందుకు సాగుతూ అధికార డీఎంకేకు గుణపాఠం నేర్పుదామని శశికళ పిలుపునిచ్చారు.

# పాక్‌కు సపోర్ట్ చేసిన చైనాతో స్నేహమేంటి- జిన్‌పింగ్‌తో మోదీ భేటీపై కాంగ్రెస్ ఫైర్



**న్యూ ఢిల్లీ :** చైనాలోని తియాంజిన్‌లో ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్, ప్రధాని మోదీ మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చలపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్-చైనా సరిహద్దుల్లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని మోదీ ప్రకటించడాన్ని తప్పుబట్టింది. చైనా బెదిరింపుల వల్ల ఇలా అన్నారని అనుకోవాలా లేదా మోదీ సర్కార్ వెన్నెముక లేనితనం అని నిర్వచించాలా అని ప్రశ్నించింది. "2020 జులైలో గల్వాన్ లోయలో చైనా దురాక్రమణకు పాల్పడింది. ఆ సమయంలో మన వీర జవాన్లు 20 మంది దేశం కోసం ప్రాణత్యాగం చేశారు. దీనిని ఖండించాల్సిన మన ప్రధాని మోదీ, 2020 జూన్ 19న చైనాకు క్లీన్ చీట్ ఇచ్చారు. వాస్తవానికి లద్దాఖ్?లోని మన భూభాగం నుంచి చైనా వెనక్కు వెళ్లాలని మన ఆర్మీ చీఫ్ డిమాండ్ చేశారు. కానీ దీనిని సాధించడంలో మోదీ సర్కార్ పూర్తిగా విఫలమైంది. పైగా ఇప్పుడు చైనాతో సయోధ్యకు సిద్ధమైంది. ఈ విధంగా చైనా ప్రాదేశిక దురాక్రమణను చట్టబద్ధం చేసింది. "పాక్‌కు సాయం చేసిన చైనా"ఆపరేషన్ సిందూర్ తరువాత పాక్ నేరుగా భారత్?పై దాడులకు దిగింది. ధీటుగా స్పందించిన భారత్, పాక్‌ను చావుదెబ్బ కొట్టింది. అయితే ఆ సమయంలో చైనా బహిరంగంగా పాకిస్థాన్‌కు మద్దతు నిలిచింది. ఆయుధాలతోపాటు సాంకేతిక సహకారాన్ని అందించింది. దీనిని జిన్‌పింగ్‌తో భేటీ సందర్భంగా మోదీ ప్రస్తావించకపోవడాన్ని జైరాం రమేశ్ తప్పుపట్టారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చైనా ఫుల్ సపోర్ట్‌గా నిలిచింది. ఈ విషయాన్ని 2025 జులై 4న డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ చాలా స్పష్టంగా చెప్పారు. ఈ అపవిత్ర కూటమిపై ప్రతిస్పందించడానికి బదులుగా, మోదీ సర్కార్ నిశ్శబ్దంగా ఉండిపోయింది. ఇప్పుడు చైనా పర్యటనలో ఉన్న మోదీ, కనీసం దానికి గురించి మాట్లాడలేదు. చైనా దుర్మార్గపు చర్యలను ఖండించాల్సిన మోదీ, అలా చేయకుండా, చిరునవ్వుతో జిన్‌పింగ్‌తో కరచాలనం చేశారు" అని జైరాం రమేశ్ విమర్శించారుఅ చైనా ప్రాజెక్టుతో భారత్?కు ఎంతో నష్టం!"చైనా యార్లుంగ్ త్సాంగ్పో నదిపై భారీ జలవిద్యుత్? ప్రాజెక్టు నిర్మించనున్నట్లు ప్రకటించింది. దీని నిర్మాణం పూర్తయితే భారత ఈశాన్య రాష్ట్రాలపై చాలా దుష్ప్రభావం పడుతుంది. దీనిపై కూడా మోదీ ఒక్క మాట మాట్లాడలేదు. చైనా ఉత్పత్తులు భారత్?లోకి ఎలాంటి నియంత్రణ, అడ్డంకులు లేకుండా వచ్చి పడుతున్నాయి. దీని వల్ల మన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్?ఎంఈ) తీవ్రంగా నష్టపోతున్నాయి. వీటిపైనా మోదీ సర్కార్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు" అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

# భారత పర్యటనను ట్రంప్ రద్దు చేసుకున్నారా



**అమెరికా:** అమెరికా, భారత్ మధ్య సంబంధాలు బాగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో న్యూయార్క్ టైమ్స్ ఇటీవల ప్రచురించిన కథనాలు మరింత సంచలనంగా మారాయి. భారత్‌లో పర్యటించాలన్న ప్లాన్‌ను ట్రంప్ తాజాగా పక్కనపెట్టేసినట్టు న్యూయార్క్ టైమ్స్ వార్తాపత్రిక తన కథనంలో పేర్కొంది. సెప్టెంబర్-డిసెంబర్ మధ్య కాలంలో క్వాడ్ సమావేశాల కోసం భారత్‌లో పర్యటిస్తానని ట్రంప్ గతంలో ప్రధాని మోదీకి చెప్పారట. ఆ తరువాత జరిగిన పరిణామాల నేపథ్యంలో ఈ ప్లాన్స్‌ను పక్కన పెట్టేశారట. అయితే, ఈ విషయమై అటు అమెరికా, ఇటు భారత్ స్పందించలేదు. త్వరలో భారత్ వేదికగా క్వా కూటమి శిఖరాగ్ర సమావేశం జరగనుంది. ఇక ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే అమెరికాలో క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. అమెరికా, భారత్ మధ్య వాణిజ్య ప్రతిష్టంభన నెలకొందని న్యూయార్క్ టైమ్స్ రాసుకొచ్చింది. డొనాల్డ్ ట్రంప్, నరేంద్ర మోదీల సంబంధాలు కూడా తిరోగమనంలో ఉన్నాయని పేర్కొంది. భారత్, పాక్ మధ్య రాజీ కుదిర్చానన్న ట్రంప్ ప్రకటనతో వివాదం ముదిరిందని న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది. 'తనే రాజీ కుదుర్చానని ట్రంప్ పదే పదే చెప్పడం ప్రధాని నరేంద్ర మోదీకి కోపం తెప్పించింది. ట్రంప్ తీరుతో మోదీ సహనం నశిస్తోంది' అని తెలిపింది. ఇక కెనడాలో ఇటీవల జరిగిన జీ7 సమావేశాలకు అటు ట్రంప్ ఇటు ప్రధాని మోదీ ఇద్దరూ హాజరయ్యారు. ఆ సందర్భంగా ఇద్దరి మధ్య సమావేశం కూడా జరగాల్సి ఉంది. అయితే, ట్రంప్ అత్యవసరంగా అమెరికాకు వెనుదిరగాల్సి వచ్చింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీతో దాదాపు 35 నిమిషాల పాటు ఫోన్ కాల్‌లో మాట్లాడారట. ఈ సందర్భంగా భారత్-పాక్ మధ్య మూడో దేశం మధ్యవర్తిత్వం అంగీకరించబోమని ప్రధాని మోదీ స్పష్టం చేసినట్టు తెలిసింది. నోబెల్ ప్రైజ్‌కు పాక్ తనను నామినేట్ చేస్తున్న విషయాన్ని కూడా ట్రంప్ ఆ కాల్‌లో పేర్కొన్నారని, భారత్ కూడా ఇదే చేయాలన్న పరోక్ష సూచన చేశారని న్యూయార్క్ టైమ్స్ రాసుకొచ్చింది. ఈ కారణంగా ఇరు నేతల మధ్య ఎడం పెరిగినట్టు తెలిపింది. ఈ ఫోన్ కాల్‌కు సంబంధించి అమెరికా ఇంతవరకూ స్పందించలేదు

# విద్యార్థుల్లో పూర్తి వ్యతిరేకత ఉంది పనితీరు మార్చుకోవాలి

**జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు డా. వంటిపల్లి విజయకృష్ణ.**



**కామవరపుకోట:** మండ లం అడమిల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్ర ము, ఎంపీ యూపీ పాఠశాల, జడ్పీ పాఠశాలలో వరుస తనిఖీలు నిర్వహించారు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు డా. వంటిపల్లి విజయకృష్ణ. విద్యార్థుల హాజరు, నేటి వంట వివరాలు అడిగి తెలుసు కున్నారు.సరుకు నిల్వ వివరాలు పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. పరిశుభ్రత పట్ల దృష్టి సారించాలని తెలిపారు. త్రాగు నీటి సౌకర్యా లను పరిశీలించారు. జడ్పీ హై స్కూల్లో నిరుపయోగంగా ఉన్న నీటి శుద్ధి యంత్రాన్ని త్వరి తగతిన వాడుకలోకి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులతో ముచ్చటించి మధ్యాహ్న భోజన పథకం ఏ విధంగా అమలుచేస్తున్నారు, ఇబ్బందులు ఏమన్నా ఉన్నాయా అని ఆరా తీశారు. భోజనం తయారీ విషయంలో మీపై విద్యార్థులు పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని, పని తీరు మార్చుకోవాలని భోజన పథకం సిబ్బందిని హెచ్చరించారు.భోజన పథకం సక్రమంగా అమలయ్యేలా బోధనా సిబ్బంది కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజయకృష్ణ కోరారు.

# పోలీసు నిబంధనలు పాటిస్తూ వినాయక నిమజ్జనంలో పాల్గొనండి ఎం ఎల్ ఎ దగ్గుపాటి



**అనంతపురం :**ఎక్కడా అవాంఛనీయ ఘటనలు, అపశృతులు లేకుండా చూసుకోవాలనిఅనంతపురం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనచేశారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశించారు పోలీసు నిబంధనలు పాటిస్తూ వినాయక నిమజ్జనంలో పాల్గొనాలని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఆదివారం నగరంలో వినాయక నిమజ్జనం జరుగుతున్న నేపథ్యంలో మండపాల నిర్వాహకులకు, ప్రజలకు పలు అంశాలపై విజ్ఞప్తి చేశారు. నగరంలో జరిగే శోభాయాత్రను ప్రజలంతా వీక్షించే విధంగా పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారన్నారు. మండపాల నిర్వాహకులు కచ్చితంగా పోలీసులు నిబంధనలు పాటించాలన్నారు. పోలీసులు, ఇతర అధికారులు నిర్ణయించిన విధంగా రాచానపల్లి, పంపనూరు సమీపంలో విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు. ఊరేగింపులో ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా నిర్వాహకులు చూసుకోవాలన్నారు. డీజేలు ఇతర వాటి విషయంలో పోలీసులు సూచనలు పాటించాలన్నారు. నిమజ్జనం సమయంలో కాలువ వద్ద పిల్లలు, వృద్ధులు లేకుండా చేసుకోవాలన్నారు. అలాగే పోలీసులు సూచించిన సమయంలోనే నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలకు, అపశృతులకు పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలని.. అలాగే ప్రజలు కూడా ఇందుకు సహకరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# డీఎస్సీలో 61 ర్యాంకు సాధించిన బందెల నాగార్జున ను ఘనంగా సన్మానించిన సిపిఎం నాయకులు



**అనంతపురం :** పుట్లూరు మండలం కడవకల్లు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్లో దళిత కుటుంబానికి చెందిన బందెల నాగార్జున అనే విద్యార్థి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డిఎస్సి లో 61 వ ర్యాంకు సాధించి టీచర్ పోస్ట్ కు అర్హుడు అయ్యాడు. ఆ కుటుంబంలో తండ్రి బందెల నారాయణ చిన్నపిల్లలప్పుడే అతను చనిపోవడం జరిగింది. కానీ తల్లి లక్ష్మీదేవి అయినటువంటి ఆమె ముగ్గరి చిన్నపిల్లలను భుజాన వేసుకొని రెక్కల కష్టంతో చేత పట్టుకుని వచ్చింది. ఇప్పుడు బందెల నాగార్జున అనే కుమారుడు తల్లి లక్ష్మీదేవి కష్టాన్ని మనసులో పెట్టుకొని తల్లికి ఒక గౌరవాన్ని నిలబెట్టాడు. ఆ కుటుంబాన్ని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది దానిలో భాగంగా సిపిఎం మండల కార్యదర్శి సూరి శాలువా పూలదండ వేసి సన్మానించడం జరిగింది. నాయకులు టీ పెద్దయ్య బి భాస్కర్ రెడ్డి మండల కార్యదర్శి కెవిపిఎస్ నాగభూషణ్ జె పెద్దయ్య వీటి కులాయప్ప ఆ కుటుంబ సభ్యులు తోటి విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.ం

# శెట్టి సీతారాంబాబు ఆధ్వర్యంలో కమతం పల్లెలో ఘనంగా వినాయకుని నిమగ్నం



**మదనపల్లి :**కురబలకోట మండలం అంగళ్ళు గ్రామం, కమతం పల్లి లో వినాయక నిమజ్జనం సందర్భం గా లడ్డు వేలం నందు లడ్డును పాడుకొన్న శెట్టి శ్రీనివాసులు ,మరియు వారి కుటుంబ సభ్యులు, ఈ కార్యక్రమం లో కురబలకోట మండల యువత అధ్యక్షులు శెట్టి సీతారామ్ బాబు, డిష్ కుమారి, మరియు శెట్టి ఫ్యామిలీ మరియు పగడాల ఫ్యామిలీ మరియు కమతం పల్లి గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు

# బాయ్ బాయ్ గణేశ

**వీడ్కోలు పలికిన ఆదోని వాసులు**

**అధికారుల ముందు జాగ్రత్త చర్యలతో హ్యాపీగా తాగిన శోభయాత్ర**



**ఆదోని ప్రతినిధి:**ఆదోని పట్టణంలో సంబరాలు అంబరాన్ని అంటాయి గణనాధులు అందరూ నిమజ్జనానికి బయలుదేరారు. పట్టణంలోని దాదాపు 400 పైగా విగ్రహాలు ఆదివారం 11 గంటల నుంచి నిమజ్జనానికి పయనమయ్యాయి. మొదటగా విశ్వహిందూ పరిషత్ నుంచి వేలంపాట మొదలవగా వేలం పాటలో పాల్గొన్న ప్రముఖులు కూతమ నాయకులు వైసిపి నాయకులు ఒక లక్షతో మొదలయి ఆఖరికి 3 లక్షలతో మారుతి నాయుడు సూర్య వేలం పాటలో లడ్డు దక్కించుకున్నారు. తర్వాత విగ్రహాన్ని నిమజ్జనానికి బయలుదేరారు తర్వాత ఒక్కొక్కటి గ వచ్చే లోపు అర్ధరాత్రి 1.00 గంటలు కావచ్చింది. వినాయకులను చూడడానికి పట్టణంలో ప్రధాన రహదారులే కాకుండా పురవీధుల నుంచి వచ్చే గణపతులు చూడటానికి జనాలు వచ్చారు. ఇక అధికారులు అయితే సబ్ కలెక్టర్ మౌర్యా భరద్వాజ్ మరియు జిల్లా ఎస్పీ విక్రమ్ పార్టీ సాకారంతో కూడా ఎలాంటి అవాచనాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించి నిమజ్జనం కార్యక్రమాన్ని చాలా ఘనంగా ముగించారు.

# ఉత్తరాలు రాయడమే కళ అంతరిస్తోందా !

**(01 సెప్టెంబర్ "ప్రపంచ ఉత్తరాలు రాసే దినోత్సవం" సందర్భంగా)**

పోస్ట్ కార్డు, ఇన్‌స్యాండ్ కవర్, పోస్టల్ స్టాంపులను మరిచి పోయాం. పోస్టు డబ్బాలో ఉత్తరాలు వేయడం ఒక నాటి అనుభవం అయిపోయింది. వందల ఏండ్లుగా సమాచార వితరణకు వ్యక్తిగతంగా మాట్లాడడంతో పాటు సుదూర తీరాల ఆత్మీయులకు ఉత్తరాలు రాయడం అనే మార్గాలను అనుసరించాం. నేటి డిజిటల్ యుగంలో అంటర్నెట్ వేగానికి సాంప్రదాయఉత్తరాలు రాయడమనే ఆచారం కొట్టుకుపోయింది. క్రమంగా ఉత్తరాలు రాసే కళ మసకబారుతోంది. "ఉత్తరాలు రాయడమనే కళ" లేదా "ఆర్ట్ ఆఫ్ లెటర్ రైటింగ్"ను పోషించడం, మన అభిప్రాయాలను నిర్భయంగా చెప్పడం ఓ అద్భుతమైన నైపుణ్యం. మనం రాసే ఉత్తరాలను స్వీకర్తలు తమ జీవితకాలం పాటు అగ్రపథాన ఆస్తులుగా భద్రపరుచుకుంటారు. మనకు వచ్చిన అపూర్వ ఉత్తరాలను కూడా మనం దాచుకొని ఉన్నాం, అప్పుడప్పుడు వాటిని చదువుకొని గత స్మృతులను నెమరువేసుకుంటున్నాం. ఉత్తరాలు రాయడంతో మానవీయ బంధాలు బలపడతాయి.

**ప్రపంచ ఉత్తరాలు రాసే దినోత్సవం-2025:**

ఉత్తరాల ప్రాముఖ్యతను వివరించడం, ఉత్తరాలు రాసే కళ పట్ల అవగాహన కల్పించడం, మానవ సంబంధాలను మెరుగు పరుచుకోవడం లాంటి అంశాలను ప్రచారం చేయడానికి ప్రతి ఏట 01 సెప్టెంబర్ రోజున "ప్రపంచ ఉత్తరాలు రాసే దినోత్సవం" లేదా "వరల్డ్ లెటర్ రైటింగ్ డే" పాటించడం 2014 నుంచి ఆనవాయితీగా మారింది. నేటి యువతకు ఉత్తరాలు రాసే అలవాటు లేకుండా పోతున్నది. డిజిటల్ వేదికల్లో అర్థంపర్థం లేని సమాచారాలను వేగంగా పంపడం లేదా స్వీకరించడం మాత్రమే తెలిసి యువతలో ఆర్ట్ ఆఫ్ లెటర్ రైటింగ్ పట్ల అవగాహన లేకుండా పోతున్నదని గమనించి ఉత్తరాలకు పూర్వవైభవం కల్పించడానికి ఈ వేదికలను వినియోగించడం జరుగుతోంది. నేడు ఒక పెన్ను, పేపర్ తీసుకొని బాల్య మిత్రులకు లేదా మనల్ని ప్రభావితం చేసిన ఉపాధ్యాయులు లేదా వ్యక్తులకు ఉత్తరం రాసి వారిని విస్మయ పరుస్తూ మీ సత్సంబంధాలను గుర్తు చేయండి. మీ మనసు లోతుల్లో దాగిన భావాలను వ్యక్తం చేయడం. ఉత్తరంలో రాసిన ప్రతి అక్షరం గ్రహీతకు సంతోషాల విందును పంచుతుంది. మన అభిప్రాయాలు, మన భావోద్వేగాలు, మన మధ్య నెలకొన్న చిన్న చిన్న భేదాభిప్రాయాలను వ్యక్తం చేయడానికి ఉత్తరాలు మాత్రమే ఉత్తమ సాధనాలు అని మరిచి పోరాదు.

**లెటర్ రైటింగ్ ఆర్ట్ లేదా ఉత్తరాలు రాసే కళ:**

మన అభిప్రాయాలు, భావోద్వేగాలు, సమాచార వితరణలు, మానవీయ సంబంధాలు, వ్యక్తిగత అభిప్రాయాలు లాంటి అంశాలను స్పష్టంగా, సరళంగా, కళాత్మకంగా, అర్థవంతంగా, సులభ సరళిలో ఉత్తరాలను రాయడమనే నైపుణ్యాన్ని "ఆర్ట్ ఆఫ్ లెటర్ రైటింగ్" అని అంటాం. ఉత్తరాలు రాసే కళ ఒక రోజులోనే ఒక ఉత్తరంతోనో రాదు. దీనిని క్రమంగా అభివృద్ధి చేసుకోవాలి. అత్యంత ప్రభావితం చేసిన ప్రముఖులు రాసిన ఉత్తరాలను చదవడంతో కొన్ని మెలకువలు తెలుసుకోవచ్చు. మన రాసిన ప్రతి అక్షరం చదువరిని ఆకట్టుకోవాలి. నేటి యువత,బాలబాలికలకు ఉత్తరాలు రాయడమనే కళ పట్ల ఆసక్తిని పెంచే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.మనం రాసిన ఉత్తరం, దానిని పొందిన వ్యక్తులు చిరకాలం ఆ ఉత్తరాలను దాచుకునే విధంగా ఉండాలి.ఉత్తరం మానవ సంబంధాలు పెంచే ఓ అద్భుతమైన సాధనం. ఉత్తరం రాయడానికి లోతైన ఆలోచనలు చేస్తాం. మన వ్యక్తం చేయవలసిన భావాలను క్రమ పద్ధతిలో రాయడానికి ప్రయత్నం చేస్తాం. ప్రపంచ మానవాళిని ప్రభావితం చేసిన ప్రముఖుల ఉత్తరాలు నేటికీ ప్రజాదరణలో ఉన్నాయి. మన సమీప బంధువులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, పెద్దలతో మానవీయ సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి ఉత్తరాలు రాసే కళ ఉపకరిస్తుందని తెలుసుకొని వేచి నుంచే ఉత్తరాలు రాయడం ఒక అలవాటుగా చేసుకుందాం. ఉత్తరాలు రాస్తూ మన స్నేహితులు, బంధువులను సంతోష భావాక్షర సాగరంలో ముంచేద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి .

# పోషకాహారంతోనే ఆరోగ్య సౌభాగ్యం

**(01-07 సెప్టెంబర్ "జాతీయ పోషకాహార వారోత్సవాలు" సందర్భంగా)**

ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యానికి మించిన సంపద లేదు. పోషకాహారమే మన ఆరోగ్యానికి పునాది. దేహమనే దేవాలయానికి ఆరోగ్యకర వాతావరణమే పరమ పవిత్రం. మనం తినే ప్రతి ఆహారం మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. మంచి ఆహారం తీసుకున్నపుడు ఆరోగ్యభాగ్యం, చెడు ఆహారం తీసుకున్నపుడు రోగం కలుగుతుంది. పోషకాహారమే ప్రజారోగ్యానికి ఆధారంగా నిలుస్తుంది. అనారోగ్యాలు కుటుంబాల ఆర్థిక ప్రగతికి ప్రతిబంధకాలుగా నిలుస్తాయి. ఆరోగ్యకర పౌర సమాజమే జాతి సమగ్రాభివృద్ధికి వెన్నెముక అని తెలుసుకోవాలి. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతానికి పోషకాహారలోపాలు శాపంగా మారుతున్నాయి. పేదరికం, నిరుద్యోగం, అవిద్య, అవగాహనలేమి లాంటివి పోషకాహారలోప సమస్యలకు కారణం అవుతున్నాయి. వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఎదుగుతున్న భారతదేశంలో పోషకాహార లోపాలు బెడద అధికంగా కనిపిస్తున్నది.

**జాతీయ పోషకాహార వారోత్సవాలు-2025 ఇతివృత్తం:**

ప్రజలకు పోషకాహార విలువలను వివరించడానికి, పోషకాల పట్ల అవగాహన కల్పించడానికి, జీవనశైలి మార్పులను సూచించడానికి, పోషక విలువ గూర్చి తెలుపడానికి, ప్రభుత్వాల బాధ్యతను తట్టిలేపడానికి ప్రతి ఏట 01 నుంచి 07 సెప్టెంబర్ వరకు ప్రపంచవ్యాప్తంగా "జాతీయ పోషకాహార వారోత్సవాలు(నేషనల్ న్యూట్రీషన్ వీక్)" పాటించడం కొనసాగుతున్నది. 1975లో అమెరికాలో ప్రారంభమైన జాతీయ పోషకాహార వారోత్సవాలను 1982లో భారత మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ కూడా ఆచరించడానికి నిర్ణయించింది. ఈ వారోత్సవాల్లో భాగంగా ఆరోగ్యం పట్ల అవగాహన, పోషకాహార విద్య, అనువైన జీవన విధానం, పరిసరాల పరిశుభ్రత, సురక్షిత తాగునీరు, పోషకాహారలోపం వల్ల కలిగే దుష్ప్రభావాలు లాంటి అంశాలను ప్రచారం చేయడం జరుగుతుంది. 2025 జాతీయ పోషకాహార వారోత్సవాల ఇతివృత్తంగా "ఈట్ రైట్ ఫర్ ఏ బెట్టర్ లైఫ్ (పోషకాహారం తినడం వల్ల ఆరోగ్యకర జీవితం)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది.

**భారత్‌లో పోషకాహార సమస్య:**

అధిక జనాభా, పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత కలిగిన దేశంలో పోషకాహార సమస్యలు ఉత్పన్నం కావడం సర్వ సాధారణం. తినడానికి రెండు పూటల తిండి దొరకడమే కష్టం అయిన వేళ పోషకాహార లభ్యత కష్టమే. రెండు ముద్దల పచ్చడి మెతుకులు తినడానికి అలవాటు పడిన జనానికి ఆరోగ్య సమస్యలు రావడం అతి సహజమే. ఎంత తిన్నాం అనే విషయం కన్న, ఏం తిన్నామన్నదే ప్రధానమని తెలుసుకోవాలి. మనం తినే ఆహారంలో స్థూల సూక్ష్మ పోషకాలు, విటమిన్లు, ప్రోటీన్లు, పిండి పదార్థాలు, ఆరోగ్యకర కొవ్వులు ఉండే విధంగా జాగ్రత్త పడితేనే కుటుంబ ఆరోగ్యం బాగుంటుంది. మనం తినే ప్లేటులో అధికంగా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు ఉండే విధంగా చూసుకోవాలి. చక్కెరలు, ఉప్పు, హానికారక కొవ్వులు తక్కువగా తీసుకోవాలి లేదా నివారించాలి. జంక్ ఫుడ్, ప్రాసెస్డ్-ప్యాకేజ్డ ఫుడ్స్ తినడం వెంటనే మానేయాలి. ప్రతి రోజు రెండు లేదా అంత కన్న ఎక్కువ లీటర్ల నీటిని తాగాలి. పోషకాహారలోపంతో పిల్లల శారీరక ఎదుగుదల కుంటుపడుతుంది. బరువు తక్కువగా ఉండడం, ఎత్తు పెరగకపోవడం, బలహీనంగా ఉండడం లాంటి లక్షణాలు పోషకాహార లోపంతో కలుగుతాయి. 2025 గణాంకాల ప్రకారం 6 ఏండ్ల లోపు పిల్లల్లో 38 శాతం సాధారణ ఎత్తు పెరగకపోవడం, 19 శాతం తక్కువ బరువును కలిగి ఉండడం గమనించబడింది. ఈ తీవ్ర పోషకాహార లోప సమస్యలకు విరుగుడుగా భారత ప్రభుత్వం పోషన్ అభియాన్, ఐసిడిఎస్(సమీకృత శిశు అభివృద్ధి పథ), మధ్యాహ్న భోజన పథకం లాంటివి అమలు చేస్తున్నాయి. జాతీయ పోషకాహార వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు పోషకాహార సంబంధ పోటీల నిర్వహణ, వైద్యులచే కార్యశాలలు, వైద్య శిబిరాలు, డిజిటల్ ఆధార్ ప్రచారాలు, పౌర సమాజాన్ని జాగృత పరిచే కార్యక్రమాలు లాంటివి నిత్యం నిర్వహించాలి. ప్రభుత్వాలు పోషకాహార సమస్య గంభీరతను గమనించి అనువైన పథకాలను, తగు చర్యలను చేపట్టాలి. మనం తీసుకునే ఆహారంలో పిండి పదార్థాలు కలిగిన ధాన్య ఆహారం (25 శాతం), కూరగాయలు మరియు పండ్లు(50 శాతం), మాంసాహారం, పాలు పాల ఉత్పత్తులు, మంచి కొవ్వులు (25 శాతం) లాంటి పోషకాహారం ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. నేటి పోషకాహారమే రేపటి ఆరోగ్య ప్రదాయిని అని తెలుసుకొని మసలు కుందాం. మన ఆరోగ్యం మనం తినే సమతుల ఆహారంలో ఉందని తెలుసుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# సింగనమల నియోజకవర్గంలో రేసులు నిర్వహించడం మా ఉద్దేశ్యం కాదు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అని

**ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.**

**సింగనమల** మోటార్ స్పోర్ట్స్ ఆర్గనైజర్స్ గతంలో కుప్పంలో కూడా ఇలాంటి ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఆ విజయంతో అక్కడ 50 ఎకరాల స్థలం పర్యాటక అభివృద్ధికి కేటాయించబడింది.మేము చేసే ప్రతి పని ప్రజల అభివృద్ధి, నియోజకవర్గ అభివృద్ధి కోసమే జరుగుతుంది. ఇటీవల నార్పల, సింగనమల ప్రాంతాల్లో జరిగిన స్పోర్ట్స్ కార్లు, బైక్ రేసులు ప్రజల్లో విశేష ఆకర్షణ కలిగించాయి. యువత పెద్ద ఎత్తున వీక్షించడానికి తరలి వచ్చారు.అయితే, గ్రామస్థులు వ్యక్తం చేసిన ఆందోళనలను గౌరవిస్తున్నాము. ఈవెంట్ నిర్వహణలో అన్ని అధికార అనుమతులు, మెడికల్ డాక్టర్లు అందుబాటులో ఉంచడం, వేగ నియంత్రణ చర్యలు తీసుకోవడం జరిగింది. ఈవెంట్‌ను జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన మోటార్ స్పోర్ట్స్ సంస్థ సురక్షితంగా నిర్వహించింది. ఈవెంట్‌లో పాల్గొన్న వారిలో ఐశ్వర్య పిశాయ్ – 3 సార్లు వరల్డ్ ఛాంపియన్, నికిత తమేలే – ఇటీవలి ఇండోనేషియన్ ర్యాలీ విజేత, పోబే – అరుణాచల్ నుండి ప్రముఖ రైడర్ లు ఉండటం సింగనమల నియోజకవర్గానికి గర్వకారణమని పేర్కొన్నారు స్పష్టంగా చెప్పదలిచింది ఏమనగా –మా ఉద్దేశ్యం రేసులను ప్రోత్సహించడం కాదు. సింగనమల నియోజకవర్గాన్ని పర్యాటక స్థలంగా, సాంస్కృతిక, క్రీడా, పర్యాటక రంగాలలో కొత్త అవకాశాలను సృష్టించే దిశగా మాత్రమే ఈవెంట్ ప్రదర్శన రూపంలో జరిగింది.ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ మాకు అత్యంత ప్రాధాన్యం. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎటువంటి హాని కలగకుండా, కేవలం పర్యాటక ఆకర్షణల రూపంలో, సురక్షిత వాతావరణంలోనే నిర్వహించబడతాయి.



# సింగమల మండలంలో భవన నిర్మాణ కార్మికుల గోడపత్రికలు విడుదల చేస్తూ

**సింగనమల :**ఈ సందర్భంగా భవనిర్మాణ కార్మికుల జిల్లా కార్యదర్శి మనీలా రామాంజనేయులు మాట్లాడుతూ... సెప్టెంబర్ 15న సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ జిల్లా లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ.... తెలుగుదేశం పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టో భవన నిర్మాణ కార్మికులు ఇచ్చిన వాగ్దానం ప్రకారం బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15వ తేదీన జిల్లా లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడించాలని ఏపీ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ పిలుపునిస్తున్నది. లేబర్ కమిషనర్ ఆఫీస్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో భవనిర్మాణ కార్మికుల పెద్ద సంఖ్యలో అన్ని మండలాల నుండి హాజరు కావాలని కోరుతున్నాము రాష్ట్రంలో 25 లక్షల పైగా భవన నిర్మాణ కార్మికులకు నిర్మాణ రంగంలో ఉపాధి పొందుతూ 18 లక్షల పైగా రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డులో పేర్లు నమోదు చేసుకున్నారు. అనేక రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయి మన రాష్ట్రంలో కూడా ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు నుంచి వివిధ శిక్ష పథకాలు బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు అయ్యాయి. రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా అనేక



సంవత్సరాల పాటు సంక్షేమ పథకాలు అమలు జరిపారు వైయస్సార్సీపి అధికారంలో ఉండగా రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు అవుతున్న సంక్షేమ పథకాలను ఆపివేస్తూ మెమో 12 14 జారీ చేసింది రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డులు వేల కోట్ల రూపాయలు కార్మిక సంక్షేమ నిధిలో ఉన్న వైసీపీ తీసుకున్న నిర్ణయం ఫలితంగా సంక్షేమ పథకాలు ఆగిపోయాయి దేశంలోని అన్ని ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలకు అదనంగా ఈ కాలంలో అనేక కొత్త సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. ఉదాహరణకు కర్ణాటక రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు కుటుంబాల్లోని చదువుకునే పిల్లలు స్కాలర్షిప్లు అమలు చేస్తున్నారు తమిళనాడు రాష్ట్రంలో 2025 సంవత్సరంలో జూలై నుండి ప్రమాదవశాత్తు చనిపోయిన భవనిర్మాణ కార్మికుల కుటుంబానికి 10 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లిస్తున్నారు. హర్యానా రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని మహిళలను ఆర్థిక స్వాలంబన సాధించే దిశగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నారు. దేశంలో చాలా రాష్ట్రాల బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డులో మన రాష్ట్రం కన్నా తక్కువే నిధులు ఉన్న సంక్షేమ పథకాలు అమలు జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తమ ఎన్నికల హామీలు అమలు చేయాలని ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం లేని సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15వ తేదీన జిల్లా లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో వేలాది భవనిర్మాణ కార్మికులు పాల్గొనాలని ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ కార్మికుల విజ్ఞప్తి చేస్తున్న పోరాడితే తప్ప ఈ ప్రభుత్వం కార్మికుల సంక్షేమ బోర్డు ని పునర్ధరించదు. మీన మేషాలు లెక్కించకుండా శంషాబాద్ సాధనకై జరిగే పోరాటంలో పాల్గొనాలని కార్మికులను కోరుతున్నాం. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర. రామాంజనేయులు నాగరాజు కుల్లాయప్ప లక్ష్మీదేవి మునెప్ప నల్లప్ప తదితరులు పాల్గొనడం జరిగింది

# వెల్దేవి గ్రామంలో డ్రైనేజ్ మోరీ లేక ఇళ్ల మధ్యలో నిలిచిన వర్షపు నీరు

**అడ్డగూడూరు:**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం వెల్దేవి గ్రామ పంచాయతీ పరిధిలోని చౌళ్ళగూడెం,దళితవాడలో ఆంజనేయుని గుడి నుండి ప్రభుత్వ పాఠశాల వరకు మెయిన్ రోడ్డు వెంబడి మురికి కాలువ లేక వర్షపు నీరు ఇండ్ల మధ్యలోనే నిల్వ ఉండడం దృశ్యంలోనే చూస్తున్నాం.గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి సైడ్ మోరి నిర్మించాలి! కానీ నిర్మించలేదు.సర్పంచులు ఎంతో మంది మారినా గాని సైడ్ మోరి నిర్మించాలని తపన ఎవరికి రాలే..ప్రజా ప్రతినిధులు దృష్టి తీసుకుపోయిర్రా లేదా అనేది ప్రజల అనుమానం.ఇప్పటికైనా



మోరి అంటే దేవుడేరుగు..రోడ్డు సైడ్ కాలువనైనా తీసి వర్షపు నీరును సాఫీగా సాగేటట్టు చర్యలు తీసుకోవాలని గ్రామవాసులు కోరుతున్నారు. దురదృష్టకరం.. ఏమిటంటే అసలే వర్షాకాలం చినుకు పడితే చాలు ఏరులై పారుతున్న దృశ్యాలు చూస్తూ ఉన్నాం..సైడ్ మోరీలు లేక ఇండ్ల మధ్యలోనే నిలిచిన వర్షపు నీరు వర్షాకాలం సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశంఉంది.ఇండ్లలో ఉన్న వృద్ధులు,చిన్నపిల్లలు రోగానబారిన పడే అవకాశం ఉంది కాబట్టి తక్షణమే గ్రామ కార్యదర్శి,సంబంధిత అధికారులు చొరవ తీసుకొని మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు,మహిళలు,యువకులు కోరుతున్నారు.

# పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**తొర్రూరు:**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కేంద్రంలోని స్థానిక పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోనుగోటి సోమేశ్వరరావు పాల్గొని ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు.ప్రథమ,తృతీయ,ద్వితీయ బహుమతులతో పాటు కన్సలేషన్ బహుమతులను కూడా ప్రధానం చేయడం జరిగింది. ఈసందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించి పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేయడం అభినందనీయమని, రాష్ట్ర ప్రభుత్వం గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపాలకు





ఉచిత కరెంటు ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని, యువజన సంఘం ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో సమాజానికి ఉపయోగపడే మరిన్ని మంచి కార్యక్రమాలను నిర్వహిస్తూ, ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు మోతె విక్రమ్, పెండెం వెంకన్న, మోతె శ్రీనివాస్, ఎం డీ యూసఫ్ పాషా, మండల శ్రీనివాస్ లత, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృపాకర్ రాజు, ముద్దసాని సురేష్, దొంగరి శంకర్ రేవతి, కల్లూరి కుషాల్, జంజీరాల మనోహర్, భాస్కర్ రెడ్డి, జర్నలిస్టు ప్రతినిధులు చీకటి శ్రీనివాస్, మహమ్మద్ అమీర్, పెండోట కిషన్ రావు, రెడ్డబోయిన దిలీప్, పద్మశాలి యువజన సంఘం సభ్యులు, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మాతృమూర్తుల పట్ల కాంగ్రెస్ పార్టీ అసభ్య దృక్పథాన్ని చూపిస్తుంది

**రాహుల్ గాంధీ సంస్కారహీనంగా మాట్లాడారు**
**మాటలను వెనక్కి తీసుకొని బే షరతుగా క్షమాపణలు చెప్పాలి**
**రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్**


**రాజేంద్రనగర్, ఆగస్టు 31,** మాతృమూర్తుల పట్ల కాంగ్రెస్ పార్టీ అసభ్య దృక్పథాన్ని చూపిస్తుందని రాహుల్ గాంధీ మాట్లాడింది సంస్కారహీనమని భేషరతుగా ఆయన క్షమాపణ చెప్పాల్సిందేనని రాజేంద్రనగర్ భాజపా డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఆదివారం నరేంద్ర మోడీ తల్లి మీద అనుచిత వ్యాఖ్యలు



చేసిన సందర్భంగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం వెళ్తున్న సందర్భంగా పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మాతృమూర్తుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న అసభ్య దృక్పథాన్ని స్పష్టంగా చూపిస్తుందని ఆయన అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ తల్లి మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం కు సంస్కారానికి నిదర్శనం అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ తల్లిని వినలేనటువంటి అసభ్య పదజాలంతో దూషించడం తీవ్రంగా ఖండిస్తున్నామని ఇది కేవలం ప్రధానమంత్రిని అవమా నించడం మాత్రమే కాదని భారత దేశంలో మాతృమూర్తుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న అసభ్య దృక్పథాన్ని తెలుపుతుందన్నారు. రాహుల్ గాంధీ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# గణేష్ మండపాలను సందర్శించిన ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్

**ఖమ్మం జిల్లా ఆగస్టు 31)** సింగరేణి కార్మిక ప్రాంతమైన కొత్తగూడెం,గౌతమ్ పూర్, మరియు ఇంక్లైన్ కాలనీలలో ఉన్న గణేష్ మండపాలను ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు గణేష్ మండపాలను సందర్శించిన ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, గణేష్ మండపాలను సందర్శించి, అన్నదాన కార్యక్రమం ప్రారం భించారు,ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ ఆ విఘ్న వినా యకుడి ఆశీస్సులతో కార్మికులందరూ, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలతో, ప్రశాంత జీవనం సాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అంది స్తాననిఈ సందర్భంగా తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కాలనీ లో ఉన్న



మహిళలు, భక్తులు, నాయకులు కార్యకర్తలు ఉద్యోగు లు,



మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొనడం జరిగింది, గణేష్ ఉత్సవకమిటీ నిర్వాహక సోదరులకుఅభినందించడం జరిగింది.

# రాయికల్ హనుమాన్ దేవాలయంలో లడ్డూ వేలం ఘనంగా

**షాద్ నగర్ ఆగస్టు 31:**రాయికల్ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ఐదు రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో, నియమ నిష్ఠలతో ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డా యి. గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హనుమాన్ స్వామివారిని దర్శించుకుని ఆరాధన చేశారు. ఐదు రోజులపాటు కొనసాగిన ఈ ఉత్సవాల్లో సాంప్రదాయ వాతావరణం నెలకొని, గ్రామం అంతా భక్తిరసంతో కళకళలాడింది.ఉత్సవాల ప్రధాన ఆకర్షణగా నిలిచిన లడ్డూ వేలం పాట ఈరోజు ఆలయ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ సంవత్సరానికి గాను లడ్డూను ఒల్లు శేఖర్ రెడ్డి గారు అత్యధిక మొత్తంతో దక్కించు కున్నారు. లడ్డూ స్వామివారి ప్రసాదంగా భావించి భక్తులు ఎంతో ఉత్సాహంతో వేలంలో పాల్గొన్నారు. ఇదే తరహాలో ప్రత్యేకంగా నిర్వహించిన ఆపిల్ పండు వేలంలో మడ్డీ రవి విజేతగా నిలిచారు.వేలం పాటలో గ్రామ ప్రజలంతా ఏకతాటిపై నిలిచి భక్తిశ్రద్ధతో పాల్గొనడం విశేషం. స్వామివారి ప్రసాదాన్ని



పొందినవారికి, వేలం పాటలో పాల్గొన్న వారందరికీ ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ భక్తులపై ఉండాలని, గ్రామం సుఖసంతోషాలతో నిండిపోవాలని ఆలయ కార్యకర్తలు ఆకాంక్షించారు.ఈ ఐదు రోజుల పూజా కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడంలో



గ్రామస్తుల సహకారం ఎంతో ఉందని నిర్వాహకులు ప్రత్యేకంగా పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతను, భక్తి పరమార్థాన్ని ప్రతిబింబించే ఈ ఉత్సవం రాయికల్ గ్రామంలో ఒక ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది.

# శంషాబాద్ లో 190 పోలింగ్ కేంద్రాలు



**రాజేంద్రనగర్, ఆగస్టు 31,** రంగారెడ్డి జిల్లా పరిధిలోని శంషాబాద్ లో 190 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయని రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ లో 190 పోలింగ్ కేంద్రాలు స్థానిక సంస్థల ఓటర్ల ముసాయిదా జాబితాను ఎన్నికల అధికారులు విడుదల చేశారు. ఇందులో శంషాబాద్ లో మొత్తం 33,313 మంది ఓటర్లు ఉండగా పురుషులు 16,488 మంది, మహిళలు 16,825 మంది ఉన్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 2న వార్డుల వారీగా ఓటర్లతో కూడిన తుది జాబితాను ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఉద్యోగుల భద్రత ప్రభుత్వాలదే బాధ్యత

**టిఆర్టియు టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయిపెల్లి యాకయ్య**



**తొర్రూరు**ఉద్యోగ ఉపాధ్యాయుల భద్రత ప్రభుత్వాలదే బాధ్యత అని, ఉపాధ్యాయ ఉద్యోగుల పట్ల గుదిబండగా ఉన్న సిపిఎస్ విధానాన్ని తక్షణమే రద్దుచేసి దాని స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని పునరు ద్ధరించాలని పిఆర్టియు టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయి పెల్లి యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ నేడు పిఆర్ టియు టిఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ సమీపంలో ఎన్టీఆర్ గార్డెన్ లో నిర్వహించే మహాధర్నకుఉపాధ్యాయులు వేలాదిగా తరలి నిరసనకు మద్దతుగా నిలవాలని కోరారు.మహాధర్నాకు హాజరయ్యే ఉపాధ్యాయులు నల్లటి చొక్కా లేదా నల్లటి టీషర్టు ధరించి నిరసన తెలియజేయాలని కోరారు. సెప్టెంబర్1 2004న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిపిఎస్ విధానం వల్ల టెన్షన్ తో జీవితాన్ని త్వరగా ముగించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలే కారణమని అన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయాలని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను సమాజంలోకి తీసుకెళ్లే ఉద్యోగ ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టకుండా ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని కోరారు పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేసి పిఆర్సి ని అమలు చేయాలని,పెండింగ్ లో ఉన్న 5 డి ఎ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ఎల్ఈఓ శంకర్ తో చర్చించిన గుండా శ్రీనివాస్

**కొత్తగూడెం లారీ మోటార్ వర్కర్స్ లేబర్ యూనియన్ ప్రెసిడెంట్ గుండా శ్రీనివాస్,**

**ఖమ్మం జిల్లా ఆగస్టు 31)** సింగరేణి మైనింగ్ లేబర్ ఎఫోర్స్మెంట్ ఆఫీసర్ శంకర్ ను కొత్తగూడెం లారీ మోటార్ వర్కర్స్ లేబర్ యూనియన్ ప్రెసిడెంట్ గుండా శ్రీనివాస్, కలిసి వారు మాట్లాడుతూ సింగరేణి వీకే ఓసి సౌదా కంపెనీకి రావడం



దానిలో భాగంగా తక్షణమే ప్రభావిత ప్రాంతాలలో ఉన్నటువంటి లోకల్ కార్మికులను తక్షణమే పాత కార్మికులను ఉద్యోగంలోకి తీసుకోవాలని కోరారు. కార్మికుల సమస్యలపై చర్చించి సౌదా కంపెనీ వారితో మాట్లాడి అన్ని విధాలుగా కార్మికులకు న్యాయం జరిగేలా చేస్తామని వారు తెలపడం జరిగింది. దీనిలో భాగంగా యూనియన్ నాయకులతో కూడా చర్చించి సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండా శ్రీనివాస్, శంకువార్ ప్రశాంత్, కల్లపల్లి శివ, గుండా రమేష్, అశోక్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా గణనాథుని పూజలు

**రాహుల్ గాంధీ విచార్ మంచ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు విసారపు శ్రీపాల్ రెడ్డి**



**మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని తొమ్మిదో వార్డులో నాయక్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి పూజలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. పూజా వేడుకల్లో , రాహుల్ గాంధీ విచార్ మంచ్ , మహబూ బాబాద్ జిల్లా అద్యక్షులు విసారపు శ్రీపాల్ రెడ్డి,మరిపెడ మున్సిపల్ 9వ వార్డు మాజీ కౌన్సిలర్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల ఉపేందర్ ప్రజాపతి, భద్రకాళి దంపతులు పాల్గొని స్వామివారికి పిండివంటలు నైవేద్యంగా సమర్పించారు. అనం తరం ప్రజలందరికీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ లభించాలని ఆకాంక్షించారు. ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా అర్చనలు, మంత్రోచ్చారణలతో వాతావరణం మార్మోగింది. ఈ సందర్భంగా చిన్నారులను ప్రోత్సహించేందుకు అల్వాల ఉపేందర్ ప్రజాపతి పలుకలు, పుస్తకాలు, బలపాలు, పెన్నులు పంచిపెట్టారు. చిన్నారులు ఆనందంగా స్వీకరించి సంతోషం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో ప్రశాంతంగా గణపయ్య నిమజ్జన కార్యక్రమాలు

**టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర నాయకులు మీసాల లక్ష్మీనిస్**

**రాజేంద్రనగర్, ఆగస్ట్ 31.** రాష్ట్రంలో ఘనపయ్య నిమజ్జోత్సవా లు ఎంతో ప్రశాంతంగా జరుగుతు న్నాయని టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర నాయకులు మీసాల లక్ష్మి నివాస్ అన్నారు. ఆదివారం టిఎస్ ఎస్ ఓ రాష్ట్ర కార్యాలయ వినాయక నిమజ్జనంలో పాల్గొన్న లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ విగ్రహ నిమజ్జన కార్యక్రమం





సంపూర్ణంగా శుభకార్యమై పర్యావరణహితంగా శాంతి సౌభాగ్యం సకల సాఫల్యాలు కలగాలని తెలంగాణలో విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని భగవంతుని కోరుకుంటున్నామని ఆయన అన్నారు. పలుచోట్ల మండపాల్లో గణపయ్య ఎంతో వైభవపేతంగా పూజలు అందుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట్ రమేష్ గౌడ్, లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది, రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కు సమ్మక్క సారలమ్మ పేరు పెట్టాలి

**ములుగు జిల్లా యూత్ జేఏసీ కో కన్వినర్ సొలం రాంబాబు డిమాండ్**

**ములుగు :**ములుగు జిల్లా కు ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన మేడారం ఆదివాసీ గిరిజన దేవతలు



అయినా సమ్మక్క సారలమ్మ పేరు పెట్టాలి అని ములుగు జిల్లా యూత్ జేఏసీ కో కన్వినర్ సొలం రాంబాబు డిమాండ్ చేశారు ప్రక్కన ఉన్న కొత్తగూడెం పేరు భద్రాద్రి కొత్తగూడెం అని, జయశంకర్ భూపాల్ పల్లి అని, సిరిసిల్ల జిల్లా పేరు రాజన్న సిరిసిల్ల అని, భువనగిరి జిల్లా పేరు యాదాద్రి జిల్లా అని, గద్వాల్ జిల్లా పేరు జోగులాంబ జిల్లా అని అక్కడ ప్రాముఖ్యత తెలిపేలా ఉన్న పేరు పెట్టి ములుగు జిల్లా కు సమ్మక్క సారలమ్మ పేరు పెట్టడం మాత్రం మర్చిపోయారు అని ఇప్పటికైనా ములుగు జిల్లా కు సమ్మక్క సారల మ్మ పేరు పెట్టాలి అని లేకుంటే భవిష్యత్తు లో భారీ మూల్యం చెల్లించాలసి వస్తుంది అని హెచ్చరించారు మేడారం ప్రాంతం ప్రజలు ప్రత్యేక మండలం కోరుకుంటున్నారు అని అన్నారు

# రాయికల్ గ్రామంలో గణపతి నిమర్జనం మహోత్సవం ఘనంగా

**షాద్నగర్/ అగస్ట్ 31:** ఫరూక్నగర్ మండలం రాయికల్ గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయం వద్ద ప్రతిష్ఠించిన గణపతి విగ్రహం నిమర్జనం మహోత్సవం ఈరోజు ఎంతో వైభవంగా జరిగింది. ఐదు రోజు లపాటు నియమ నిష్ఠలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజలు, హోమాలు, సతత భజనలతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంలో



మునిగిపోయింది.ఈ రోజు నిమర్జనానికి బయలుదేరిన గణపయ్య విగ్రహం ఊరంతా ఊరేగింపుగా, శోభాయాత్రగా సాగింది. చిన్నాపెద్దా, స్త్రీపురుషా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఈ మహోత్సవంలో పాల్గొన్నారు. పిల్లల ఉత్సాహం, యువత ఆత్మీయత, పెద్దల భక్తిశ్రద్ధ కలగలిపి మహోత్సవాన్ని మరింత వైభవవంతం చేశాయి.భక్తుల ఘనతమయిన శోభాయాత్ర మధ్య గణనాథుని తన తల్లి పార్వతీ దేవి దగ్గరకు సాగనంపడం గ్రామ ప్రజలకు ఒక భావోద్వేగ క్షణంగా మారింది. భక్తి గీతాలు, జైజై గణేశ్ మంత్రోచ్చారణల నడుమ గ్రామమంతా ఉత్సవ శోభతో కళకళలాడింది.ఈ మహోత్సవం విజయవంతం కావడానికి శ్రమించిన ప్రతి గ్రామ కార్యకర్తకు, సహకరించిన భక్తులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గణపయ్య ఆశీస్సులతో గ్రామ ప్రజలకు ఐశ్వర్యం, శ్రేయస్సు కలగాలని కోరుకున్నారు.

# డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ పోలీసు బృందాల తనిఖీలు.





**నారాయణపేట్ జిల్లా** / జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు.కోస్గి మండల కేంద్రంలో బాంబు డిస్పోజల్ పోలీస్ బృందం, డాగ్స్ స్కార్డ్ పోలీసులు మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా గణేష్ మండపాల దగ్గర, ప్రార్థన మందిరాల వద్ద, ప్రధాన చౌరస్తాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది అని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్ తెలిపారు.ఎక్కడైనా అనుమానాస్పదంగా లేదా రెండు మూడు రోజులు ఒకే చోట వాహనాల నిలిపి ఉంచిన బ్యాగులు కనపడిన, ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించిన అట్టి సమాచారము సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయులు సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ప్రజలంతా కులమతాలకతీతంగా శాంతియుతంగా పండుగలు జరుపుకోనీ మతసామరస్యాన్ని చాటాలని ఎస్పీ కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు.

# గంట్ల వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన

**మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్**



**మరిపెడ** :మహబూ బాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో. గంట్ల వెంకట్ రెడ్డి ప్రార్థన దేహాన్ని సందర్శించి పూలు సమర్పించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వారి వెంట.మాజీ ఎంపీపీ గూగులోత్ వెంకన్న ,పేపర్ శ్రీను, గంట్ల రంగారెడ్డి, ముదిరెడ్డి బుచ్చి రెడ్డి, సుధాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మదనయ్య , శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రామ్ రెడ్డి, గంట్ల శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, తుమ్మ సత్యం, శ్రావణ్ రెడ్డి, గంట్ల నాగమణి , గోల్కొండ వెంకన్న, మైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




**ఖమ్మం జిల్లా :** జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలు జారీ చేశారు.జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు –భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు – భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు.కావున జిల్లా ప్రజలందరూ తమ డివిజన్ పరిధి ప్రకారం సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించి, భూసమస్యల పరిష్కారానికి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అధిక వర్షపాతం ఉన్నందున ప్రజల సౌకర్యార్థం ఈ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# పడమటి ఆంజనేయ స్వామి గర్భగుడి పునర్నిర్మాణానికి దాతల విరాళం



**ఉట్కూర్ మండలం** / బిజ్వార్ శ్రీశ్రీశ్రీ పడమటి ఆంజనేయ స్వామి గర్భగుడి పునర్నిర్మాణానికి బిజ్వార్ గ్రామ రైతులు గుయ్యాలి నాగిరెడ్డి 111111,ఉప్పు మారుతి 51111, మీదిగేరి గణేష్ 50000, మరికల్ కుర్వ శ్రీనివాస్ 51000 రూపాయల విరాళాలను ఆలయ అధ్యక్షులు దొరోల్ల కృష్ణయ్య, సుధాకర్ రెడ్డి కి అందచేశారు.రాజకీయాలకు అతీతంగా అందరూ ఐక్యమత్యం తో ఆలయం పూర్తి చేయుటకు కృషి చేయాలని తెలిపారు . చుట్టూ ప్రక్కల గ్రామాల భక్తులు కూడా గర్భగుడి పునర్నిర్మానానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృధి సభ్యులు రాజప్ప,నాగరాజు చారి, గోవింద్ రెడ్డి, వెంకప్ప గౌడ్,రాఘవేంద్ర, పత్తి ఆంజనేయులు,వెంకటప్ప, అశోక్ ,రామలింగం గౌడ్, హనుమంతు,గుయ్యాలి గోపాల్ రెడ్డి,తులసీదాస్, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక వెంకటమ్మ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన

**రాహుల్ గాంధీ విచార్ మంచ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు విసారపు శ్రీపాల్ రెడ్డి,**



**మరిపెడ:**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రం, హౌసింగ్ బోర్డు కాలనీలో దుబ్బాక లక్ష్మారెడ్డి మాతృమూర్తి దుబ్బాక వెంకటమ్మ మరణంతో కుటుంబంలో విషాదం నెలకొంది.దుబ్బాక వెంకటమ్మ మరణించగా,రాహుల్ గాంధీ విచార్ మంచ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు విసారపు శ్రీపాల్ రెడ్డి, దుబ్బాక వెంకటమ్మ భౌతికాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి వెంట అల్వాల ఉపేందర్, ప్రజా ప్రతి, కరుణాకర్ రెడ్డి, వెంకన్న, మెంతు అశోక్ కుమార్, వెంకట్ రెడ్డి, కొంపల్లి సురేందర్ రెడ్డి ,బోరా గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వాలయంలో కొందుర్గు గురుకుల పాఠశాల...

**ఆదివారం ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కొందుర్గు మండలంలోని బాలుర గురుకుల పాఠశాల మరియు కళాశాలను సందర్శించడం జరిగింది.**

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని చెప్తా ఉన్నారు కానీ ఈరోజు పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్రనే ఈ ప్రభుత్వం చేస్తుంది..**

**ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ**




**షాద్ నగర్ ఆగస్ట్ 31:** కొందుర్గు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నేలపై కూర్చుని విద్యను అభ్యసిస్తా ఉన్నారు కనీసం విద్యార్థులకు బెంచీలు లేవు అలాగే టీచర్లకు కూర్చోవడానికి కుర్చీలు కూడా లేనటువంటి పరిస్థితి అంతేకాకుండా అక్కడ ఏదైతే బిల్డింగ్ ఉందో ఆట స్థలం లేదు అక్కడున్నటువంటి బిల్డింగ్ పక్కనే గ్యాస్ గోదాము ఉన్నది దాని వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు.అలాగే ఈ గురుకుల పాఠశాల ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తా ఉన్న ఇప్పటికి విద్యార్థులు నేలపై కూర్చోనే విద్యను అభ్యసిస్తా ఉన్నారు అలాగే విద్యార్థులు పడుకోవడానికి బెడ్స్ కూడా లేవు ఏదైతే వారు ఇంట్లో నుంచి సపలు తెచ్చుకొని వాటి మీద పడు కున్నటువంటి పరిస్థితి మనం కొందుర్గు గురుకుల పాఠశాలలో చూడవచ్చు.కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్కడున్నటువంటి గురుకుల హాస్టల్ను సందర్శించి విద్యార్థులకు ఉన్నటువంటి ఇబ్బందులు తెలుసుకొని వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఎస్ఎఫ్ఐ గా మేము ఆశిస్తూ ఉన్నాం.అలాగే అక్కడి నుంచి ఆ బిల్డింగును షిఫ్ట్ చేస్తామని అంటా ఉన్నారు కానీ అలా చేయడం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని కాబట్టి అక్కడ ఉన్నటువంటి ఆ గ్యాస్ గోదామును మరియు విద్యార్థులకు సరిపడా బెంచీలు మరియు వాళ్ళు పడుకోవడానికి బెడ్స్ అరేంజ్ చేసి అక్కడే పాఠశాల నడిపించాలని అటు నుంచి ఇక్కడికి మారవ వద్దని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తా ఉన్నాం. లేనిపక్షంలో ఒకవేళ ఆ స్కూల్ అక్కడ్నుంచి వేరే ప్రదేశానికి మారిస్తే కచ్చితంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి విద్యా ర్థులతో కలిసి పోరాటాలు చేయడానికి ఎస్ఎఫ్ఐ నాయకులు ఎప్పుడు ముందుంటారు అని హెచ్చరిస్తా ఉన్నాం.ఈ కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ కొందుర్గు మండల కార్యదర్శి ప్రవీణ్ మరి యు షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు ఆదిల్ ఎస్ఎఫ్ఐ నాయకులు అజయ్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు పెద్ద కొడుకుగా సమ్మి గౌడ్ సేవలు మరువలేనివి

**..పీర్యా నాయక్ కుటుంబానికి చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శ**

**..సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం- భరాస గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోత్ సురేష్**


**అనంతరం పీర్యా నాయక్ కుటుంబానికి 1 క్వింటా బియ్యం15 కిలోల మంచి నూనె దీప అందజేత**



**కేసముద్రం** :మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ సబ్ స్టేషన్ తండా కి చెందిన గుగులోత్ పీర్యా నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా పీర్యా నాయక్ భార్య బిచ్చాలి, కుమారుడు రాము, కుమార్తెలు సుజాత, సునీత,సంగీతల ను పరామర్శించి పీర్యా నాయక్ పవిత్ర ఆత్మకు భగవంతుని సన్నిధిలో శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెపారు కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి కుటుంబానికి 1క్వింటా బియ్యం,15 కేజీల మంచి నూనె పీపా అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు.ఈ సందర్భంగా భరాస గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ మాట్లాడుతూ.కేసముద్రం మండలం లో ఏ గ్రామం లోనైనా సరే పేద కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం,ప్రతి కుటుంబం లో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా సుభద్ర మాట్లాడుతూ. సమ్మి గౌడ్ ప్రతి పేద ఇంటికి కొడుకుగా ప్రతి బిడ్డకు అన్నగా, ఏది ఆశించకుండా తాను చేస్తున్న సేవలు మరువలేని అని అన్నారు.ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట గోపాల వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ గుగులోత్ హనుమ,వాంకుడోత్ రమేష్,వాంకుడోత్ భీమా నాయక్, వాంకుడోత్ రాజా, పార్వతి,గుగులోత్ రవీందర్,నరేష్,శంకర్, తండా వాసులు, తదితరులు పాల్గొన్నారు

# శ్రామిక గణేష్ మండల్ 27 వ వార్షికోత్సవం

**గణేష్ మండపం వద్ద అన్న దాన కార్యక్రమం పాల్గొన్న ప్రముఖ పాల్గీ పారిశ్రామిక వేత్త పాతూరి వెంకటరావు, కార్మిక నేత పినపాక ప్రభాకర్, మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్.**





**షాద్ నగర్ ఆగస్ట్31:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ 18 వ వార్డులోని భాగ్యనగర్ కాలనీ లో నెలకొల్పిన శ్రామిక గణేష్ మండల్ వద్ద ప్రత్యేక పూజలు చేసి ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రముఖ పారిశ్రామిక వేత్త పాతూరి వెంకటరావు, కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్, ఫరూక్ నగర్ మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్ లు పాల్గొని గణనాధునికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... షాద్ నగర్ పట్టణంలోనివసించే వివిధ ప్రవైట్ పరిశ్ర మల కార్మికులు అందరూ కలిసి గత 27 సంవత్సరాలుగా శ్రామి క గణేష్ మండల్ పేరుతో వినాయక ఉత్సవాలు నిర్వహించటం చాలా గొప్ప విషయం అన్నారు. ఇది కార్మికుల ఐక్యతకు నాంది అని అన్నారు.. కార్మిక కుటుంబాలు ఐక్యతతో స్నేహ భావంతో కలిసి మెలసి ఉండటం మంచి పరిణామం అని, వీరికి ఎల్లపుడూ ఆ గణపతి అండదండలు కుగుతాయని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు వన్నాడ వెంకటేష్ గౌడ్ , బీసీ నేత చంద్రశేహరప్ప, చందు, శ్రామిక గణేష్ మండల్ సబ్యులు లక్ష్మణ్ రావు, వేణుగోపాల నాయుడు, ఆనందరావు, దేములు, ఈశ్వర్ రావు , రామ్మోహనరావు, అచ్యుత్ రావు, కరుణాకర్, అప్పన్న, ముత్తు, భోగేశ్వర్ రావు, రామకృష్ణ, వాసుదేవు, అప్పల నాయుడు, గౌరీ నాయుడు, జోగినాయుడు, పోలినాయుడు, అప్పారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**శాసనసభ ప్రాంగణంలో మీడియాతో ఎమ్మెల్యే పటేల్**



**నిర్మల్:** రైతుల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వరదలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్ డిమాండ్ చేశారు. ఆదివారం శాసనసభ ప్రాంగణంలో బిజెపి ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. భారీ వర్షాలతో ప్రజలంతా కష్టాల్లో ఉంటే శాసనసభలో నష్టం పై చర్చించకుండాఇతర బిల్లులపై చర్చించడం ఏంటని ప్రశ్నించారు. నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం లో గతంలో ఎన్నడు లేని విధంగా భారీ వరద వచ్చిందని, బాసర జ్ఞాన సరస్వతి క్షేత్రం గోదావరి నది ఉగ్రరూపంతో నిండా మునిగిందన్నారు. నియోజకవర్గంలో 16 గ్రామాలకు పైగా నదీ పరివాహక ప్రాంతాలేనని రై తాంగానికి ఎన్నడు లేనంత నష్టం జరిగిందన్నారు. అదేవిధంగా నియోజకవర్గం లో పెద్ద మొత్తంలో పంట నష్టం జరిగిందని రైతులకు తక్షణమే ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చర్చించి, రైతులకు పరిహారం ఇచ్చే విషయమై ప్రకటించాల్సిందిగా కోరారు. రైతే రాజు అని చెప్పుకునే ప్రభుత్వాలు రైతుల గురించి పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. రైతాంగాన్ని.

# తులికా శ్రీ కుటుంబ సభ్యులను పరామర్శించిన లాల్ సింగ్ నాయక్



**ఖమ్మం జిల్లా** ఇటీవలే రాష్ట్రంలో సంచలనం సృష్టించిన టేకులపల్లి మండలం వెంకటియా తండా బీటెక్ విద్యార్థిని తులిక శ్రీ ఆత్మహత్య చేసుకొని మరణించిన విషయం తెలుసుకొని ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని తమకు న్యాయం జరిగేంత వరకు కుటుంబ సభ్యులకు అదేవిధంగా గ్రామస్తులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటామని ఏజెన్సీ పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు లాల్ సింగ్ నాయక్ తెలిపారు ఈ సంఘటన తనని ఎంతగానో బాధ కలిగించిందని సభ్య సమాజంలో వేరే ఏ కుటుంబంలో ఇలాంటి దుర్మార్గమైన సంఘటనలు జరగకుండా మహిళలు పూర్తిస్థాయిలో జాగ్రత్తలు వహించాలని సూచించారు అదేవిధంగా చట్టానికి ఎవరు చుట్టాలు కాదని తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వారి వెనకాల ఏ పార్టీ ఎలాంటి శక్తులు ఉన్న తప్పించుకోవడం వీలుపడదని మనమందరం కూడా చట్టాన్ని గౌరవిస్తూ జిల్లా పోలీస్ వారికి సహకరించాలని సూచించారు గడిచిన కొంతకాలంగా తండాలలో గ్రామపంచాయతీలలో ఎలాంటి దుర్ఘటనలు జరిగిన రాజకీయ నాయకుల పాత్ర ఎక్కువైపోతుందని తప్పు చేసినవారికి రాజకీయ నాయకుల అండదండలు ఉండడం బంజారా సమాజానికి ఎంతో నష్టం చేకూరుస్తుందని తండాలలో రాజకీయ పార్టీ నాయకుల పాత్ర తగ్గించుకోవడం మంచిదని సూచించారు.

# బీసీల యుద్ధభేరి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్

**షాద్ నగర్ ఆగస్ట్ 31:**బీసీ యుద్ధభేరిలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ స్పీకర్ మధుసూదనా చారి సిపిఎం జాతీయ అధ్యక్షుడు నారాయణ పాల్గొన్నారు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో జాతీయ ఉపాధ్యక్షుడు గుంజ కృష్ణ తెలంగాణ రాష్ట్ర జర్నల్ సెక్రెటరీ నందగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన బీసీ గర్జన సభలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి విజయ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి దేశవ్యాప్తంగా బీసీ విద్యార్థులకు రియ బర్మెంట్ కల్పించాలి పార్లమెంట్లో బిసి బిల్లు ప్రవేశపెట్టాలి కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ చేయాలి..కేంద్రంలో జనగణలో కులగనగా చేపట్టాలి..బీసీ ఉద్యోగుల ప్రమోషన్లు రిజర్వేషన్లు కల్పించాలి మాట్లాడారు ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బీసీ సంఘాలు భారీ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




సోమవారం,
సెప్టెంబర్ 01, 2025
పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# దుబ్బాక వెంకటమ్మ పార్ధవ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన

## మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్



**మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం, హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన. దుబ్బాక లక్ష్మారెడ్డి మాతృమూర్తి (దుబ్బాక వెంకటమ్మ) పార్థవ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన. మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు.వారి వెంట - అశోక్ రెడ్డి , మాజీ ఎంపీపీ గూగులోత్ వెంకన్న పేపర్ శ్రీను, లతీఫ్, వస్త్రం, గోల్కొండ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# ఐక్యతే శక్తి -ముదిరాజ్‌ల భవిష్యత్తు మన చేతుల్లోనే



**షాద్ నగర్ ఆగస్టు 31**:షాద్‌నగర్ నియోజక వర్గంలోని రాయికల్ గ్రామంలో ముదిరాజ్ తాలూకా కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముదిరాజ్ నాయకుడు అందే బాబయ్య ముఖ్య అతిథిగా హాజరై ముదిరాజ్ వర్గానికి ఐక్యత, విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన అత్యవసరమని స్పష్టం చేశారు. "మనమంతా ఒకే వేదికపై కలిసివస్తేనే హక్కులు సాధ్యమవుతాయి. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ముదిరాజులు రాణించాల్సిన సమయం వచ్చింది" అని పిలుపునిచ్చారు. తాలూకా గౌరవ అధ్యక్షులు చెట్టల జంగయ్య, అంచ రాములు, అందే పైలయ్య, యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ తదితరులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఆదర్శంగా నిలిచిన పండుగ సాయన్న జీవితం ప్రతి ముదిరాజ్ యువకుడికి మార్గదర్శకం కావాలని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ముదిరాజ్ సంఘం మత్స్యశాఖ అధ్యక్షుడు శంకర్రావు, గ్రామ అధ్యక్షులు సంద నర్సింహులు, సత్యనారాయణ, వెంకటేష్, సురేష్, రామచంద్రయ్య, శంకరయ్య తదితరులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ముదిరాజ్ జెండా ఎగరాలని, యువత చదువులో ముందంజ వేయాలని, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.తాలూకా, మండల, గ్రామ స్థాయి నాయకులు, సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతకు నిదర్శనంగా నిలిచారు. పార్టీలకతీతంగా అందరూ ఒకే వేదికపై కలసి ముదిరాజ్ జెండా ఆవిష్కరణ చేశారు.

# కలెక్టరేట్ సమీపంలోని ఈవిఎం గోదామును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు



**నిర్మల్:-** పట్టణంలోనికలెక్టరేట్ సమీపంలోని ఈవిఎం గోదామును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. గోదాములో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాలు, ఫైర్ సేఫ్టీ పరికరాలను పరిశీలించారు. ఈవిఎం భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయరాదని, గోదాములో 24 గంటల పహారా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి రికార్డులు సక్రమంగా నమోదు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఏవో సూర్యారావు, అధికారులు పాల్గొన్నారు.

# మాన్ కి బాత్ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోరమోని హరి భూషణ్





**షాద్ నగర్ ఆగస్ట్ 31**:షాద్ నగర్ పట్టణంలో "మన్ కి బాత్" కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షుడు కోరమోని హరి భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం .జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సెన్సార్ బోర్డు మెంబర్ చెంది మహేందర్ రెడ్డిహాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడిన సందర్భంగా,మన్ కి బాత్‌లో మూడు ముఖ్యమైన అంశాలనుప్రస్తావించారు

1 వరదలు, ప్రకృతి విపత్తులపై ప్రభుత్వ స్పందన

2 ఇంజినీర్స్ డే, సంప్రదాయ కళాకారులకు ప్రోత్సాహం

3 యువతకు విద్యా అవకాశాలు, 'ప్రతిభా సేతు'ఈ మూడు అంశాలపై ప్రధాని మోడీ దేశ ప్రజలకు సందేశం అందించారు. కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గ ఓబీసీ మోర్చా కన్వీనర్ మాల్చాలం మురళి,ప్రధానకార్యదర్శి జంబుల నర్శీములు,ఉపాధ్యక్షులు మల్చలం రాము, రామకృష్ణ యాదవ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆంజనేయులు, ఎస్సి మోర్చా అధ్యక్షులు సురేష్, బూత్ అధ్యక్షులు వెంకటేష్, విట్టల్, రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ ప్రాధాన్యత వహించారు.

# చలో హైదరాబాద్.మహాధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలి

**కీసర రమేష్ రెడ్డి**
**పిఆర్టీయు మరిపెడ మండల అధ్యక్షులు**



**మరిపెడ** :సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ పీఆర్టీ యూటీఎస్ రాష్ట్ర సంఘ పక్షాన నిర్వహిస్తున్న మహాధర్నకు మండలం నుండి ఉద్యోగ,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పి ఆర్ టి మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.రమేష్ రెడ్డి మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులందరికి వర్తింప చేయాలని పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో పలుమార్లు ప్రభుత్వం, ఉన్నత విద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీపీఎస్ ను రద్దు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్య మంత్రి రేవంత్రెడ్డికి విజ్ఞప్తిచేశామని అన్నారు. సీపీఎస్ అంతం పీఆర్టీయూటీఎస్ పంతం అనే నినాదంతో 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియామకమైన ఉద్యోగ,ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రేపు చలో హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద మహా ధర్నాకు మరిపెడ మండలం నుండి ఉపాధ్యాయులను అధిక సంఖ్యలో తరలించడానికి మరిపెడ మండల శాఖ పక్షాన బస్సు ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రేపు ఉదయం 6:30 గంటలకు స్థానిక మరిపెడ మండల విద్యా వనరుల కేంద్రం నుండి బస్సు ప్రారంభమవుతుందని తెలియజేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి,ఏ.ఐ.యఫ్.టి.ఓ సెక్రెటరీ జనరల్ సి.యల్,రోజ్ విచ్చేస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో పిఆర్టి యు బాధ్యులు దోమల లింగయ్య, రాంమోహన్,సునీల్ కుమార్, దత్త ప్రసాద్,యాకయ్య,గండి కరుణాకర్,గుర్రం వెంకన్న, వేముల శ్రీను,వేల్పుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టులో తీర్పు వెలువడేంత వరకు లంబాడాలు, సుగాలీలు, బంజారాలను ఎ స్టీలు గు ర్తించవద్దు సాగబోయిన పాపారావు

**ఓయూ,టీఎస్ జేపీసీ వైస్ చైర్మన్, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు**



**ములుగు** :అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తెలంగాణ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని నోటీసులు అందించిన సందర్భంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో లంబాడాలను, సుగాలీలను, బంజారాలను ఎస్టీ రిజర్వేషన్ స్థానాలలో పోటీ చేసే అవకాశాన్ని అన్ని రాజకీయ పార్టీలు కల్పించవద్దని ఆదివాసీ విద్యార్థి సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు, ఓయూ, టీఎస్ జేపీసీ వైస్ చైర్మన్ సాగబోయిన పాపారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టబద్ధతలేని లంబాడాలను ఎస్టీలుగా చలామణి అవుతూ ఈ దేశ మూలవాసులైన ఆదివాసులకు రాజ్యాంగ బద్ధం గా దక్కవలసిన రిజర్వేషన్లను 1976 నుండి ఒక్క సామాజిక వర్గమే అనుభవిస్తూ నేడు అన్ని రంగాలలో ఏజెన్సీ హక్కులను, చట్టాల తోపాటు విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో లంబాడ సామాజిక వర్గమే 100% ఎస్టీ రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్నారు.ఫలితంగా లంబాడాలు ఆర్థికంగా,రాజకీయంగా బలపడి బలహీనులైన ఆదివాసీ ప్రజలకు దక్కవలసిన అవకాశాలను గద్దల్ల తన్నుకు పోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో అటెండర్ నుంచి ఐఏఎస్ వరకు రాజకీయంతో పాటు అన్ని రంగాలలో ఆధిపత్యం చెలాయించే స్థాయికి లంబాడాలు ఎదిగారు. ఇప్పుడు ఏజెన్సీ భూములపై కన్నేసి వలసలు విపరీతంగా పెరిగి ఆదివాసి ప్రజల భూములు లంబాడాల చేతుల్లోకి వెళ్ళిపోతున్నాయి. దీంతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల నుండి ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ వలస వచ్చి తరతరాలుగా నివాసముంటున్న ఆదివాసలు ఎవరైతే ఉన్నారో వారికి దక్కవలసిన విద్య, ఉద్యోగ, ఉపాధి, భూమి, నిధులు, సంక్షేమం, రిజర్వేషన్లు,రాజకీయ పదవులు సర్వం దోచుకుంటున్నారు. తెలంగాణలో ప్రస్తుతం లంబాడా సామాజిక వర్గం వారు ఏమంటున్నారంటే మా జనాభా ఎంతో మాకు అంత రిజర్వేషన్లు కల్పించాలని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది అని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను దొడ్డి దారిన వచ్చిన లంబాడాలు గత 49 సంవత్సరాలుగా అనుభవిస్తున్నారు.ఆదివాసి ప్రజలకు భారత రాజ్యాంగంలోని 5వ, 6వ షెడ్యూల్ ప్రాంతంలో కల్పించిన హక్కులను చట్టాలను పకడ్బందీగా అమలు చేసి మా ప్రాంతం, మా నిధులు, మా నియామకాలు, మా రాజ్యంలో మా పాలన కొనసాగే విధంగా ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేయాలని ఆదివాసి ప్రజలు కోరుతున్నారు.ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతర వలస వాదులను తరిమి కొట్టి, ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చి ఎస్టీ రిజర్వేషన్లను అనుభవిస్తున్నారో వారిని ఎస్టీలుగా పరిగణించ వద్దని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గారికి, తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ గారికి తెలియజేయునది బంజారాలు, సుగాలీలు, లంబాడాలను రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలుగా పోటీ చేసే అవకాశం కల్పించవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి

# మేడారం జాతర పంట నష్టపరిహార సాధన సమితి కంపిటీ





**ములుగు జిల్లా :** తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతల మహా జాతర ఆదివాసీ సాంప్రదాయాల నడుమ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక లాంఛనాలతో గిరిజన పూజారులు ఘనంగా నిర్వహిస్తారు.ప్రతీ రెండేళ్ళకొకసారి జరిగే ఈ మహా జాతర నిర్వహణకు ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తుంది అదే విధంగా ఈ సారి 2026 జనవరి నెలలో జరగనున్న జాతరకు రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్లు మంజూరు చేసింది.జాతర అభివృద్ధి పనుల కోసమే కాకుండా మేడారం పరిసర గ్రామాలైన ఊరట్టం, కన్నెపల్లి, కొత్తూరు, రెడ్డిగూడెం, నార్లపూర్, వెంగళాపూర్ ల రైతులు సుమారు వందల ఎకరాల పంట భూములను పంటలు వేయకుండా బీడు గా ఉంచడం జరుగుతుందని దీని మూలంగా సుమారు రెండు వేయిల మంది రైతులము నష్టపోతున్నామని ఆవేధన చెందుతున్నారు.జాతర అభివృద్ధి పనుల కై కెటాయించిన నిధులతో పాటు రైతులను దృష్టిలో పెట్టుకుని పంటలు వేయని రైతుల సర్వేలు చేపట్టి ఎకరాకు 50 వేయిల రూపాయలు పరిహారం అందించాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు.జాతర ప్రారంభంలోనే నష్టపరిహారాన్ని అందించి రైతులను ఆదుకోవాలని కోరుతూ మేడారం తో పాటు మరో మూడు గ్రామపంచాయితీల రైతులంతా ఏకమై మేడారంలోని సమ్మక్క భవన్ లో సమావేశమై మేడారం జాతర పంట నష్ట పరిహార కమిటీని ఎన్నిక చేసుకున్నారు.ఈ కమిటీ ద్వార ప్రభుత్వానికి రైతుల పంట నష్టపరిహారకై పోరాడనున్నట్లు రైతులు తెలిపారు.కమిటీ అధ్యక్షులుగా మేడారంకు చెందిన ఆలం కృష్ణ ను ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులు గొంది.రమేష్ భుక్య. శ్రీను జంగ. హనుమంత రెడ్డి అల్లెం.కిరణ్ ప్రధాన కార్యదర్శులు దబ్బ. సాంబశివరావు చర్ప.చంద్రశేఖర్ మొక్క.నరేందర్ ఎల్లబోయిన.ముత్తేష్ గౌరవ అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య సలహాదారులు: చిడం.బాబురావు గొంది. శ్రీధర్‌సిద్ధబోయిన. శివరాజ్ జీడి. బాబురావు సోలం వెంకన్న పీరీల. వెంకన్న గోపాలపురం.సతీష్ నల్లమొక్క. లక్ష్మీ సమ్మయ్య సంకె.ప్రణయ్ ఆలం. సమ్మారావు మరియు కార్యవర్గ సభ్యులు మరియు నాలుగు గ్రామపంచాయతీల రైతులు పాల్గొన్నారు. అనంతరం రైతులంతా కలిసి నష్టపరిహార డబ్బులు ఇప్పించాలని వనదేవతలను దర్శించుకుని వినతి పత్రం సమర్పించారు

# సెప్టెంబర్ 1న పాత పెన్షన్( పెన్షన్ విద్రోహ దినముగా) సాధన పోరాట సభను విజయవంతం చేయండి. టీజీఈజెఏసి ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల







**నిర్మల్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే ఉద్దేశంతో సెప్టెంబర్ 1న నిర్మల్ జిల్లా ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించే పాత పెన్షన్ సాధన పోరాట సభను విజయవంతం చేయాలని జిల్లా కేంద్రంలోని పెన్షనర్ భవన్ లో పోస్టర్ను విడు దల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ (టీజీఈజెఏసి) జిల్లా కన్వీనర్ వి.ప్రభాకర్ మాట్లాడుతూ 2004 సెప్టెంబర్1 తర్వాత నియమితులైన ప్రభుత్వ ఉద్యోగుల నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపె ట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న మధ్యా హ్న భోజన విరామంలో ప్రభుత్వ ఉద్యోగులు జిల్లా కలెక్టరేట్లో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపాలని, ఇదే రోజున మధ్యా హ్నం 3 గంటలకు హైదరాబాదులోని , RTC కళా భవన్ లో ఘనంగా నిర్వహించే పాత పెన్షన్ సాధన పోరాట సభను విజయవంతం చేయాలని, పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా. జే ఏ సి గౌరవ అధ్యక్షులు ఎంపీ లింగన్న, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి దాత్రిక రమేష్, ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం నాయకులు మురళీమనోహర్రెడ్డి రెడ్డి జుట్టు గజేందర్, తోడిశెట్టి రవికాంత్, భూమన్న యాదవ్, లక్ష్మణ్, అశోక్ నాల్గవ తరగతి ఉద్యోగ సంఘ అధ్యక్ష కార్యదర్శులు రవి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ వేడుకలలో పాల్గొన్న వికలాంగుల రాష్ట్ర అధ్యక్షులు సట్టి సాయన్న



**నిర్మల్** :పట్టణంలో నాడు స్థానిక TNGO భవనంలో గౌరవ ఏ నాగలక్ష్మి మహిళ శిశు సంక్షేమ శాఖ (ICDS) యొక్క పదవి విరమణ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు, సట్టి సాయన్న మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లకు మరియు వారి యొక్క సిబ్బందికి వారికి కోపతాపాలు లేకుండా కల్మషం లేకుండా విధి నిర్వహణలో అందరి మన్నన పొంది అదేవిధంగా మా దివ్యాంగులకు సమానంగా చూసుకొని యొక్క పదవి విరమణ కార్యక్రమనికి దివ్యాంగులని ఆహ్వానించడం జరిగినది దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు సట్టి సాయన్న జిల్లా అధ్యక్షులు తెనుగొండ ముత్యం ప్రధాన కార్యదర్శి కే భగవాన్ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని మేడం పుష్పగుచ్చం ఇస్తూ శాలువా సన్మానించడం జరిగినది మేడం కుటుంబ సభ్యులు ఆ యొక్క భగవంతుని దయవల్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాం వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలుపుతూ ఇట్టి కార్యక్రమంలో జి వెంకటేష్ టీ భూమేష్ సిహెచ్ నర్సయ్య సముద్రాల సత్యనారాయణ గంగాధర్ చిన్నక్క సౌమ్య శాంత నిషిత పంచ పూల తదితరులు పాల్గొనడం జరిగింది..

# 12 బంతుల్లో 11 సిక్సర్లు. ఆకాశమే హద్దుగా రెచ్చిపోయిన చిచ్చరపిడుగు

ఫార్మాట్ ఏదైనా యువ క్రికెటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగుతూ ప్రకంపనలు సృష్టిస్తున్నారు. బౌలర్లను వణికిస్తూ సిక్సర్ల మోతతో విరుచుకుపడూ ఒంటిచేత్తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేస్తున్నారు. తాజాగా కేరళ క్రికెట్ లీగ్ లో సల్మాన్ నిజార్ తనదైన విధ్వంసక బ్యాటింగ్‌తో ఔరా అనిపించాడు. ఎదుర్కొన్న 12 బంతుల్లో 11 సిక్సర్లు బాదేశాడు. కాలికట్ గ్లోబ్‌స్టార్స్ కెప్టెన్ అయిన సల్మాన్ తమ జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఊచకోతను తలపించిన అతడి బ్యాటింగ్ వీడియో నెట్టింట వైరలవుతోంది కాలికట్ గ్లోబ్ స్టార్స్ సారథి అయిన సల్మాన్ నిజార్ శనివారం కెరీర్లోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడాడు. అదానీ త్రివేంద్రం రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి అంచున నిలిచిన జట్టును గెలిపించాడు. 14వ ఓవర్లో అతడు క్రీజులోకి వచ్చే సరికి కాలికట్ టీమ్ స్కోర్.. 76/4. కీలక వికెట్లు పడిన వేళ సల్మాన్ టాప్ గేర్ ఆటతో చెలరేగాడు. డెత్ ఓవర్లో వీరంగం సృష్టించిన అతడు.. 12 బంతుల్లో 11 సిక్సర్లు



బాదాడు.ఐపీఎల్ పేసర్ బసిల్ థంపి వేసిన 19వ ఓవర్లో అతడు వరుసగా ఐదు బంతుల్ని స్టాండ్‌లోకి పంపాడు. ఇన్నింగ్స్ చివరి ఓవర్లో ఆరు బంతుల్ని స్టార్స్ సారథి అయిన సల్మాన్ నిజార్ శనివారం సిక్సర్లుగా మలిచిన అతడు.. ఒక నో బాల్, ఒక వైడ్‌తో కలిపి 40 రన్స్ పిండుకున్నాడు. అతడి అసాధారణమైన బ్యాటింగ్‌తో కాలికట్ గ్లోబ్‌స్టర్స్ నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 186 రన్స్ చేసింది. అనంతరం బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి తక్కువ స్కోర్‌కే ప్రత్యర్థిని నిలువరించారు. అదానీ జట్టు బౌలర్లపై ఉప్పెనలా విరుచుకుపడిన సల్మాన్ వచ్చే సీజన్ ఐపీఎల్ వేలంలో భారీ ధర పలకడం ఖాయమనిపిస్తోంది.

# సాత్విక్ జోడీ మళ్లీ సాధించింది

పారిస్: ప్రతిష్ఠాత్మక ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిపలో భారత్‌కు పతకం ఖాయమైంది. డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ షెట్టి సెమీఫైనల్‌కు దూసుకుపోయింది. దాంతో మనకు కనీసం కాంస్య పతకం లభించనుంది. శుక్రవారం అర్ధ రాత్రి జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లో తెలుగు కుర్రాడు సాత్విక్/చిరాగ్ (ముంబై) ద్వయం 21-12, 21-19తో చిరకాల ప్రత్యర్థి, మలేసియాకు చెందిన వరల్డ్ నెం.3 జంట ఆరొన్ చియా/సో వూ యిక్‌జీ షాకిచ్చింది. గత ఏడాది ఇదే మలేసియా జోడీ చేతిలో క్వార్టర్ ఫైనల్ ఓటమితో పారిస్ ఒలింపిక్స్ పతకాన్ని సాత్విక్ జంట మిస్సవడం గమనార్హం. ఈ విజయంతో ఆ పరాజయానికి భారత ద్వయం ప్రతీకారం తీర్చుకుంది. ఇక.. ప్రపంచ తొమ్మిదో ర్యాంకర్ సాత్విక్/చిరాగ్‌కు వరల్డ్ చాంపియన్‌షిపలో ఇది రెండో పతకం కావడం విశేషం. 2022 టోర్నీలో ఈ జోడీ కాంస్య పతకం గెలుచుకుంది. ఈ క్రమంలో పీవీ సింధు (ఓ స్వర్ణం, రెండు రజతాలు, రెండు కాంస్యాలు), సైనా నెహ్వాల్ (ఓ రజతం, ఓ కాంస్యం) తర్వాత ఒకటి కంటే ఎక్కువ ప్రపంచ పతకాలు నెగ్గిన భారత షట్లర్లుగా సాత్విక్, చిరాగ్ రికార్డు సృష్టించారు. అంతేకాదు.. సాత్విక్ ద్వయం సెమీస్ చేరికతో ప్రపంచ చాంపియన్‌షిప్‌లో 2011 నుంచి కనీసం ఒక




పతకం గెలుస్తూ వచ్చిన భారత సంప్రదాయాన్ని కొనసాగించి నట్టయింది. సాత్విక్/చిరాగ్ ద్వయం సెమీఫైనల్లో చైనాకు చెందిన 11వ సీడ్ చెన్ బో యాంగ్/లియు యి జంటతో తలపడనుంది. ఇక క్వార్టర్‌ఫైనల్ పోరులో.. .తొలి గేమ్‌లో 4-2 ఆధిక్యంలో నిలిచిన భారత జంట ఆపై 9-3తో ముందుకెళ్లి, విరామానికి 11-5తో నిలిచింది.ఆ తర్వాత మరింత జోరు ప్రదర్శించిన సాత్విక్/చిరాగ్ గేమ్‌ను చేజిక్కించుకుంది.రెండో గేమ్‌లో భారత జోడీకి ఎదురు లేకపోయింది. సాత్విక్ పదునైన సర్వీసలు, చిరాగ్ బ్యాక్‌కోర్ట్ స్మాష్‌లకు రెండుసార్లు ఒలింపిక్ పతక విజేతలైన చియా/సో కుదేలయ్యారు. ఇదే జోరులో భారత జోడీ 17-12తో ఆధిక్యంలోకి దూసుకుపోయింది. చివర్లో 18-19తో మలేసియా జంట పోటీలోకి వచ్చే ప్రయత్నం చేసినా ఒత్తిడి దరిచేరనీయని సాత్విక్/చిరాగ్.. ఆ గేమ్‌తో పాటు మ్యాచ్‌ను కైవసం చేసుకున్నారు. కాగా, పురుషుల డబుల్స్ మరో సెమీఫైనల్లో కొరియాకు చెందిన సియో సంగ్ జె/కిమ్ వోన్ హెూ ద్వయం 21-13, 21-2తో డెన్మార్క్ జంట కిమ్ ఆస్ట్రప్/స్కారప్ రాస్ముసెన్‌పై విజయం తుది పోరుకు అర్హత సాధించింది.

# దెబ్బకి టీ20 అంటే వీళ్ళే గుర్తొస్తారు.

టీ20 క్రికెట్ అంటేనే టీ20 క్రికెట్ అంటేనే ఫోర్లు, సిక్సర్లు, పరుగుల వర్షం. ఈ ఫార్మాట్‌లో బ్యాట్స్‌మెన్?లు బౌండరీల మోత మోగిస్తుంటారు. గత కొద్ది సంవత్సరాలుగా అనేక జట్లు పరుగుల విషయంలో సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. అంతర్జాతీయ టీ20 చరిత్రలో అత్యధిక స్కోరు చేసిన జట్ల గురించి, ఆ రికార్డులకు కారణమైన జట్ల గురించి ఈ వార్తలో తెలుసుకుందాం. ఈ జాబితాలో ఒక జట్టు రెండు సార్లు ఉండగా, మన భారత్ కూడా రెండు సార్లు ఉండడం విశేషం.టీ20 ఇంటర్నేషనల్ చరిత్రలో అత్యధిక స్కోర్లు1. జింబాబ్వే గాంబియా (344/4):2024 అక్టోబర్ 23న నైరోబిలో (రురాకా) జింబాబ్వే, గాంబియాపై టీ20 చరిత్రలో అత్యధిక స్కోరు సాధించింది. కేవలం 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 344 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో వారి రన్ రేట్ 17 కంటే ఎక్కువ. భారీ లక్ష్యం ముందు గాంబియా నిలబడలేకపోయింది, జింబాబ్వే సులభంగా విజయం సాధించింది. ఇది ఇప్పటివరకు టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక స్కోరుగా నమోదైంది 2. నేపాల్ మంగోలియా (314/3):2023 సెప్టెంబర్ 27న జరిగిన ఆసియా క్రీడలలో నేపాల్ జట్టు మంగోలియాపై చరిత్ర సృష్టించింది. 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 314 పరుగులు చేసింది. కుశాల్ మల్లా, దీపేంద్ర సింగ్ ఐరీల మెరుపు ఇన్నింగ్స్‌లు మంగోలియా బౌలర్లను చిత్తు



చేశాయి. దానికి సమాధానంగా, మంగోలియా కేవలం 41 పరుగులకే ఆలౌట్ అయింది. నేపాల్ 273 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఇది ఆసియా క్రికెట్ చరిత్రలో అతి పెద్ద విజయం.3. భారత్ %జం% బంగ్లాదేశ్ (297/6):2024 అక్టోబర్ 12న హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్, బంగ్లాదేశ్‌పై అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. టీమిండియా 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 297 పరుగులు చేసింది. భారత బ్యాట్స్‌మెన్?లు నిలకడగా భారీ షాట్లు కొట్టారు. జట్టు రన్ రేట్ దాదాపు 15గా ఉంది. భారత్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించి తమ సత్తా చాటింది.4. జింబాబ్వే %జం% సెషల్స్ (286/5):ఈ జాబితాలో జింబాబ్వే పేరు రెండుసార్లు ఉంది. 2024 అక్టోబర్ 19న నైరోబిలో జింబాబ్వే, సెషల్స్‌పై 5 వికెట్ల నష్టానికి 286 పరుగులు చేసింది. వరుసగా రెండు భారీ స్కోర్లు సాధించి, బలహీన జట్లపై తాము ఎంత ప్రమాదకరంగా ఉంటారో నిరూపించింది.5. భారత్ %జం% సౌత్ ఆఫ్రికా (283/1):2024 నవంబర్ 15న జోహన్నెస్‌బర్గ్‌లో భారత్, సౌత్ ఆఫ్రికాపై 1 వికెట్ మాత్రమే కోల్పోయి 283 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్‌లో ప్రత్యేకత ఏమిటంటే, ఒక బలమైన జట్టుపై కేవలం ఒక వికెట్ కోల్పోయి ఇన్ని పరుగులు చేయడం. ఇది వారి బ్యాటింగ్ బలం ఎంత గొప్పదో చూపిస్తుంది.

# నేను నిజం మాత్రమే చెప్పాను: లలిత్ మోదీ

ఐపీఎల్2008 సీజన్‌లో కలకలం రేపిన శ్రీశాంత్ -హర్భజన్ సింగ్ వివాదానికి సంబంధించి ఎవ్వరూ ఇప్పటివరకూ చూడని వీడియోను ఐపీఎల్ మాజీ చైర్మన్ లలిత్ మోదీ ఇటీవల విడుదల చేయడం కలకలానికి దారి తీసింది. అయితే, లలిత్ మోదీ తన చర్యను సమర్థించుకున్నారు. శ్రీశాంత్ భార్య భువనేశ్వరి తనపై చేసిన విమర్శలు సబబు కాదని చెప్పే ప్రయత్నం చేశాడు. తాను నిజం మాత్రమే చెప్పానని అన్నారు. హర్భజన్ సింగ్ శ్రీశాంత్‌పై చేయి చేసుకున్న ఈ వీడియోను ఇటీవల మైఖేల్ క్లార్క్ నిర్వహించిన ఓ పాడ్‌కాస్ట్‌లో లలిత్ మోదీ



బయటపెట్టారు. దీనిపై మండిపడ్డ శ్రీశాంత్ భార్య భువనేశ్వరి.. పాత గాయాలను ఎందుకు రేపుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.'ఆమెకు ఎందుకంత కోపమో నాకు అర్థం కావట్లేదు. నాకు ఆ పాడ్‌కాస్ట్‌లో ఓ ప్రశ్న ఎదురైంది. దీనికి సమాధానంగా నిజమే చెప్పాను. గతంలో ఇలాంటి ప్రశ్న నన్నెవరూ అడగలేదు. క్లార్క్ ఈ విషయమై ప్రశ్న అడగగానే నేను సమాధానం ఇచ్చాను' అని లలిత్ మోదీ జాతీయ మీడియాకు తెలిపారు. ఆ వీడియో తన వ్యక్తిగత సెక్యూరిటీ కెమెరా ఫుటేజీ అని లలిత్ మోదీ క్లార్క్‌తో అన్నారు. ఆ సమయంలో బ్రాడ్ కాస్ట్ కెమెరాలు ఆఫ్ చేసి ఉన్నాయని చెప్పారు. 18 ఏళ్లుగా ఈ ఫుటేజీ తన వద్దే ఉందని అన్నారు. ఈ ఘటన తరువాత హర్భజన్ సింగ్‌పై మిగిలిన మ్యాచ్‌లు ఆడకుండా నిషేధం విధించినట్టు తెలిపారు.

# క్రెడిట్ కార్డుతో అద్దె చెల్లిస్తున్నారా

దేశ జనాభాలో చాలా మందికి సొంత గూడు లేదు. ఆదాయానికి తగ్గట్టు ఏదో ఒక అద్దె ఇల్లే గతి. పట్టణ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత ఎక్కువ. మంచి ఇల్లు అద్దెకు దొరకడం ఒక సమస్య అయితే, అద్దె చెల్లించడం మరో సమస్య. ఒక్కోసారి సమయానికి జీతం రాదు. లేదా అత్యవసర ఖర్చులు వస్తాయి. అలాంటప్పుడు అప్పు చేసి లేదా క్రెడిట్ కార్డు ద్వారా అద్దె చెల్లించాల్సి వస్తుంది. క్రెడిట్ కార్డుతో అద్దె చెల్లించడంలో కొన్ని లాభాలతో పాటు కొన్ని నష్టాలూ ఉన్నాయి. అవేమిటంటే..లాభాలుజిరివార్డులు, క్యాష్‌బ్యాక్‌లు : క్రెడిట్ కార్డుల ద్వారా జరిపే అన్ని చెల్లింపులకు రివార్డు పాయింట్లు, క్యాష్‌బ్యాక్‌లు లభిస్తాయి. అద్దె చెల్లింపులకూ ఇది వర్తిస్తుంది. ఉదాహరణకు ఒక వ్యక్తి క్రెడిట్ కార్డు ద్వారా తన ఇంటి నెలవారీ అద్దె రూ.30,000 చెల్లిస్తే క్యాష్‌బ్యాక్ రూపంలో ఒక శాతం వరకు (రూ.300) లభిస్తుంది. వెసులుబాటు: క్రెడిట్ కార్డు ద్వారా అద్దె చెల్లిస్తే క్రెడిట్ కార్డు కంపెనీకి ఆ మొత్తాన్ని 25 నుంచి 50 రోజుల్లో వడ్డీ లేకుండా చెల్లించవచ్చు. తాత్కాలిక ఆర్థిక ఇబ్బందులతో బాధపడే వారికి ఇది పెద్ద ఊరటక్రెడిట్ స్కోరు: క్రెడిట్ కార్డు ద్వారా చెల్లించిన అద్దె మొత్తాన్ని మళ్లీ సమయానికి క్రెడిట్ కార్డు కంపెనీకి చెల్లించాలి. క్రమం తప్పకుండా ఇలా చేయడం వల్ల క్రెడిట్ స్కోర్ పెరుగుతుంది. తద్వారా భవిష్యత్‌లో రుణాలు తీసుకోవాల్సి వస్తే సులభమైన షరతులతో లేదా ఎక్కువ మొత్తాన్ని తక్కువ వడ్డీ రేటుతో అప్పుగా తీసుకునే సౌలభ్యం ఉంటుంది.వెసులుబాటు: క్రెడిట్ కార్డు ద్వారా అద్దె చెల్లించడం చాలా సులభం. ఈ చెల్లింపులకు సంబంధించిన డిజిటల్ రికార్డులూ అందుబాటులో ఉంటాయి.



భవిష్యత్‌లో ఇంటి యజమానితో లేదా పన్ను అధికారులతో ఏవైనా సమస్యలు ఏర్పడితే సాక్ష్యాలుగానూ ఉపయోగపడతాయి .సమస్యలుఫీజులు: చాలా బ్యాంకులు తమ క్రెడిట్ కార్డుల ద్వారా జరిగే అద్దె చెల్లింపులపై ఒకటి నుంచి రెండు శాతం వరకు ఫీజుగా వసూలు చేస్తున్నాయి. ఉదాహరణకు ఒక వ్యక్తి తన క్రెడిట్ కార్డు ద్వారా రూ.30,000 అద్దె చెల్లించాడను కుందాం. దీనిపై బ్యాంకు 1.5 శాతం చొప్పున రూ.375 ఫీజుగా వసూలు చేసింది. దీంతో రివార్డులు, క్యాష్‌బ్యాక్‌ల ద్వారా వచ్చే దానికంటే ఫీజు రూపంలో పోయేదే ఎక్కువవుతుంది. ట్యాక్స్ స్క్రూటినీ: క్రెడిట్ కార్డు ద్వారా అద్దె చెల్లిస్తుంటే, ఆ డిజిటల్ రికార్డులు భద్రంగా ఉంటాయి. ఐటీ రిటర్న్‌లో మీరు పేర్కొన్న ఆదాయానికి, అద్దె చెల్లింపు మధ్య భారీ వ్యత్యాసం ఉన్నా, హెచ్‌ఆర్ఏ ఎక్కువగా క్లెయిమ్ చేసినా ఐటీ శాఖకు దొరికిపోతారు. యాజమాని ఆమోదించాలి: చాలా మంది ఇళ్ల యజమానులు క్రెడిట్ కార్డు చెల్లింపులను ఆమోదించరు. నగదు లేదా బ్యాంకు ట్రాన్స్‌ఫర్ అడుగుతుంటారు. అద్దె ఆదాయంపైనే ఆధారపడే యజమానులైతే బ్యాంకు ట్రాన్స్‌ఫర్‌లను కూడా అంగీకరించరు. అంతా నగదు రూపంలోనే చెల్లించమంటారు.అప్పుల ఊబి: గడువులోగా క్రెడిట్ కార్డు బకాయిలు చెల్లించాలి. లేకపోతే వడ్డీ మీద వడ్డీ చెల్లించలేక అప్పుల ఊబిలో చిక్కుకుపోవాల్సి ఉంటుంది.పై విషయాలన్నిటిని బేరీజు వేసుకున్న తర్వాతే క్రెడిట్ కార్డు చెల్లింపులను ఎంచుకోవాలి. ఇక్కడ ఫీజుల రూపంలో పోయేదానికంటే రివార్డులు, క్యాష్‌బ్యాక్‌ల రూపంలో వచ్చేది ఎక్కువగా ఉండాలి. లేకపోతే క్రెడిట్ కార్డు ద్వారా అద్దెల చెల్లింపు దండగ అని చెప్పక తప్పదు.

# మీ పిల్లల భవిష్యత్తు కోసం అద్భుతమైన స్కీమ్

భారతదేశంలో పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాలు సురక్షితమైన పొదుపు పథకాలు. ప్రతి నెలా కొంత మొత్తాన్ని ఆదా చేయడం ద్వారా ఇది దీర్ఘకాలిక భద్రతను అందిస్తుంది. మంచి పోస్ట్ ఆఫీస్ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు మీ పిల్లల భవిష్యత్తు కోసం రూ. 15 లక్షల నిధిని సృష్టించవచ్చు. ఈ మొత్తం భవిష్యత్తులో వారి విద్యా ఖర్చులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది సురక్షితమైనది మాత్రమే కాదు. ఇది పన్ను రహితమైనది కూడా. పెట్టుబడి పెట్టే మొత్తానికి వార్షిక వడ్డీ కూడా లభిస్తుంది.ప్రావిడెంట్ ఫండ్:దీర్ఘకాలిక పెట్టుబడికి ప్రావిడెంట్ ఫండ్ పథకం నమ్మదగిన ఎంపిక. ఇది సురక్షితమైనది మాత్రమే కాదు. మంచి రాబడిని కూడా ఇస్తుంది. ఈ పథకంలో మీరు సంవత్సరానికి కనీసం రూ. 500 నుండి గరిష్టంగా రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. మీరు ఈ పథకంలో మొత్తం 15 సంవత్సరాలు పెట్టుబడి పెట్టవచ్చు. మీరు ఈ పథకంలో 15 సంవత్సరాలు పెట్టుబడి పెడితే చివరికి మీకు పెద్ద మొత్తం లభిస్తుంది. పిల్లల ఉన్నత విద్య వంటి అవసరాలకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రస్తుతం ఈ పథకం సంవత్సరానికి 7.1 శాతం వడ్డీని అందిస్తోంది. ఈ పథకం అదనపు ప్రత్యేక లక్షణం ఏమిటంటే ఇది పన్ను రహితమైనది.మీరు ఈ పథకంలో నెలకు రూ. 2,100 పెట్టుబడి పెడితే మీరు సంవత్సరానికి రూ. 25,200 పెట్టుబడి పెడతారు. మీరు ఈ మొత్తాన్ని పెట్టుబడి పెట్టడం కొనసాగిస్తే 15



సంవత్సరాలలో మొత్తం డిపాజిట్ మొత్తం రూ. 3.75 లక్షలు అవుతుంది. మీరు వార్షిక వడ్డీని 7.1 శాతంగా లెక్కిస్తే చివరకు మీకు మొత్తం రూ. 6.78 లక్షలు లభిస్తాయి. మీ పిల్లలు కళాశాలలో చేరినప్పుడు ఇది చాలా సహాయపడుతుంది.తక్కువ ప్రమాదం: ప్రావిడెంట్ ఫండ్ పథకం అనేది ప్రభుత్వం నిర్వహించే పథకం. అందుకే దీనిలో పెట్టుబడి పెట్టడం పూర్తిగా సురక్షితం. బ్యాంకులా కాకుండా, మీ పెట్టుబడులు మార్కెట్ హెచ్చుతగ్గుల వల్ల ప్రభావితం కావు. దీనిలో వచ్చే వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం రెండూ ఆదాయపు పన్ను నుండి పూర్తిగా మినహాయించబడ్డాయి. ఇది పొదుపు పరంగా వ్యక్తికి రెట్టింపు ప్రయోజనం లాంటిది. ఒక వైపు సాధారణ పొదుపుల నుండి పెద్ద నిధి సృష్టించబడుతుంది. మరోవైపు పన్ను ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉన్నాయి.ఈ ప్లాన్ ఎందుకు ఉత్తమ ఎంపిక?మీ బిడ్డ పుట్టిన వెంటనే మీరు పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే వారు కళాశాలకు వెళ్లే సమయానికి సరిగ్గా 15 సంవత్సరాలలో మీ చేతుల్లో డబ్బు ఉంటుంది. మీరు వారి కళాశాల ఫీజులను చెల్లించడానికి దీన్ని ఉపయోగించవచ్చు. అలాగే ఈ పథకం స్థిరమైన వడ్డీ రేటును అందిస్తుంది. పెట్టుబడి చాలా సురక్షితం. ఇది పన్ను మినహాయింపును కూడా అందిస్తుంది. తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టే వ్యక్తి పెద్ద లాభం పొందవచ్చు.

# భగ్గుమంటున్న బంగారం ధర తులంపై భారీగా పెరిగిన పసిడి

దేశంలో బంగారం, వెండి ధరలు భగ్గుమంటున్నాయి. రోజురోజుకు దూసుకుపోతున్నాయి. తగ్గినట్లే తగ్గి భారీగా పెరుగుతోంది. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి ప్రత్యేక స్థానముంది. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యలలో బంగారం షాపులన్ని మహిళలతో కిటకిటలాడుతుంటాయి. నిన్న ఉదయంతో పోల్చుకుంటే ఈ రోజు అంటే ఆగస్ట్ 31న తులంపై భారీగా పెరిగింది. ఏకంగా 1640 రూపాయలకుపైగా ఎగబాకింది. ప్రస్తుతం దేశంలో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. ఇంకో విషయం ఏంటంటే ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,05,100 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,350 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.



1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.
కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.ఇక వెండి ధర కిలోకు రూ.1,21,000 ఉంది. ఇక హైదరాబాద్, కేరళ, చెన్నై రాష్ట్రాలలో మాత్రం కిలోకు రూ.1,31,000 ఉంది. ఇంటే ఇతర రాష్ట్రాలకంటే 10 వేల రూపాయలు ఎక్కువగా ఉంది.బులియన్ మార్కెట్ నిపుణుల ప్రకారం.. బంగారం ధరల పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి పెరగడం, డాలర్ విలువలో మార్పులు రావడం, అంతర్జాతీయ మార్కెట్లో బంగారం డిమాండ్ అధికంగా ఉండటం ఇవన్నీ ప్రధాన కారణాలు అని చెబుతున్నారు. అంతేకాదు ద్రవ్యోల్బణం పెరిగిన సందర్భాల్లో చాలా మంది పెట్టుబడిదారులు బంగారం వైపు మళ్లడం వల్ల ధరలు ఇంకా ఎగబాకుతున్నాయి. ఇక రానున్న పండుగ సీజన్‌లో భారత్‌లో బంగారం డిమాండ్ మరింత పెరుగుతుందని అంచనా.

సోమవారం, సెప్టెంబర్ 01, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12

# హీరోగా లోకేష్ కనగరాజ



దక్షిణాది సినిమా ప్రపంచంలోని టాప్ డైరెక్టర్లలో లోకేష్ కనగరాజ్ ఒకరు. వరుస హిట్లతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తున్నారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన నగరం సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన లోకేష్.. ఆ తర్వాత ఖైదీ, విక్రమ్, జైలర్ వంటి చిత్రాలతో కలెక్షన్స్ సునామి సృష్టించారు. ఇటీవలే కూలీ సినిమాతో మరో సెన్సేషన్ క్రియేట్ చేశారు. ఇక త్వరలోనే ఖైదీ సీక్వెల్ రూపొందించనున్నారు. విజయ్, కమల్ హాసన్, రజినీకాంత్ వంటి స్టార్ హీరోలతో అద్భుతమైన చిత్రాలను రూపొందించారు. ఇన్నాళ్లు దర్శకుడిగా అదరగొట్టిన లోకేష్.. ఇప్పుడు హీరోగా మారనున్నారు. దీంతో హీరోగా ఆయన తొలి ప్రాజెక్ట్ పై మంచి హైప్ ఏర్పడింది. ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్స్ కోసం అడియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ధనుష్ హీరోగా కెప్టెన్ మిల్లర్ వంటి సినిమాతో హిట్ అందుకున్న డైరెక్టర్ అరుణ్ మాతేశ్వరన్ దర్శకత్వంలో లోకేష్ కనగరాజ్ హీరోగా నటిస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో లోకేష్ సరసన మలయాళీ చిన్నది మిర్నా మీనన్ కథానాయికగా నటించనుందని సమాచారం. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. మిర్నా మీనన్ తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితమే. ఆది సాయి కుమార్ క్రేజీ ఫెల్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. తాజా ఆ తర్వాత అల్లరి నరేష్ హీరోగా వచ్చిన ఉగ్రం సినిమాలో కనిపించింది. కానీ ఈ రెండు సినిమాలతో మిర్నాకు అంతగా గుర్తింపు రాలేదు. ఇన్నాళ్లు తమిళం, మలయాళంలో వరుస సినిమాల్లో నటిస్తుంది. తాజాగా లోకేష్ కనగరాజ్ సరసన ఛాన్స్ కొట్టేసింది ఈ అమ్మడు. సన్ పిచర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. త్వరలోనే ఈ మూవీకి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించనున్నారు.

# అత్తమ్మ చేసిన మంచి పని గురించి చెబుతూ చిరు ఎమోషనల్



తెలుగు సినిమా ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తల్లి, స్వర్గీయ అల్లు రామలింగయ్య భార్య శ్రీమతి కనకరత్నమ్మ ఆగస్ట్ 30 ఉదయం తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆమె, తెల్లవారు జామున 2 గంటల సమయంలో కన్నుమూశారు. చిరంజీవి భార్య సురేఖకు ఆమె తల్లి కాగా, కనకరత్నమ్మ మృతితో అల్లు, మెగా కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఇక ఆమెకి నివాళులు అర్పించేందుకు మెగా హీరోలు అందరు వచ్చారు. పలువురు సినీ ప్రముఖులు సైతం అల్లు అరవింద్ ఇంటికి వచ్చి కనకరత్నమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. ఇక మెగాస్టార్ చిరంజీవి అయితే ఉదయం నుంచి అక్కడే ఉన్నారు .ఆమె అంతిమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంతేకాక, తన అత్తమ్మ పాడెను స్వయంగా మోసారు. ఇంతటి బాధాకర పరిస్థితిలో కూడా చిరంజీవి చూపిన సామాజిక బాధ్యత ఎంతగానో ప్రేరణనిచ్చే విధంగా మారింది. ఓ హాస్పిటల్ కార్యక్రమంలో పాల్గొన్న చిరంజీవి మాట్లాడుతూ, "అత్తగారు కన్నుమూశారని తెల్లవారుజామున సమాచారం వచ్చింది. ఆ సమయంలో మా బ్లడ్ బ్యాంక్ అధినేత స్వామి నాయుడుకు కాల్ చేసి ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రిలో టెక్నిషియన్స్ ని కనుక్కోమని చెప్పాను. ఈ లోపు నేను ఆవిడ ఐ డొనేషన్ కి అంతా రెడీ చేస్తాను అని చెప్పడం జరిగింది. అయితే వాళ్లు రెడీగా ఉంటారు వస్తారు అని చెప్పడంతో నేను వెంటనే అరవింద్ కు కాల్ చేసి ఇలా ఇవ్వాలి అని అనుకుంటున్నాను అని చెప్పాను. నాకు అత్తమ్మమాట్లాడుతూ, "అత్తగారు కన్నుమూశారని గారికి, మా అమ్మ గారికి మధ్య ఒక సారి ఇదే విషయంపై చర్చ జరగగా, అప్పుడు ' మీరు ఇస్తారా' అని అడిగాను. కాలి బూడిద అయ్యే శరీరానికి చచ్చిపోయాక ఏం చేస్తాం అలాగే నీ ఇష్టం ఇచ్చేద్దాం అన్నారు. 'అవయవదానం గురించి మా అత్తమ్మ ఎక్కడా సంతకం పెట్టలేదు కానీ నాకు ఆ మాటే ప్రతిజ్ఞ లాగా అనిపించింది. ఇదే విషయమై 'ఏం చేయమంటావ్' అని అరవింద్ ను అడిగితే ఓకే అని అనడంతో, ఆమె కళ్లను తీసి ఆస్పత్రికి పంపించాం అని చిరంజీవి చెప్పుకొచ్చారు. అంతేకాక చిరంజీవి తన మొబైల్‌లో ఉన్న ఐ డొనేషన్‌కు సంబంధించిన ఫోటోలను కూడా మీడియాకు చూపించారు. ఈ సంఘటనపై పలువురు ప్రముఖులు స్పందిస్తూ, కనకరత్నమ్మ గారి సేవా భావాన్ని, చిరంజీవి తీసుకున్న నిర్ణయాన్ని కొనియాడుతున్నారు.

# శీలావతి బాధితురాలు నేరస్తురాలు ఒక లెజెండ్




గమ్యం, కంచె, కృష్ణం వందే జగద్గురుం, గౌతమిపుత్ర శాతకర్ణి' వంటి విజయవంతమైన చిత్రాల ద్వారా తెలుగువారికి దర్శకుడు క్రిష్ జాగర్లమూడి సుపరిచితుడు. తాజాగా ఆయన తీసిన 'ఘాటి' సినిమా వచ్చే వారం విడుదల కానుంది. ఆంధ్రా– ఒడిశా సరిహద్దులో జరిగే గంజాయి రవాణా ఇతివృత్తంగా రూపొందించిన ఈ సినిమాలో అనుష్క ప్రధానమైన పాత్ర పోషిస్తున్నారు. దర్శకుడిగా తన ప్రస్థానం గురించి.. 'ఘాటి' గురించి 'నవ్య'కు క్రిష్ ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. 'ఘాటి' వెనకున్న కథ..'ఘాటి' అనేది సంస్కృతంలో 'ఘట్ట' అనే పదం నుంచి పుట్టింది. 'ఘాటి' అనే కొండల్లో ఉండే లోతైన దారి అని అర్థం. ఆంధ్రా– ఒడిశా సరిహద్దుల్లోని కొండల్లో జరిగే కథ ఇది. ఈ కొండల అంచుల్లో చాలా గ్రామాలు ఉంటాయి. ఇక్కడ 'శీలావతి' అనే ప్రత్యేకమైన గంజాయి లభ్యమవుతుంది. దీనికి ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. ఏటా వేల కోట్ల రూపాయల గంజాయి ఇక్కడ నుంచి అనేక ప్రాంతాలకు సరఫరా అవుతుంది. ఈ గ్రామాల్లో నివసించేవారే దీన్ని సరఫరా చేస్తారు. వీరి పూర్వీకులు బ్రిటిష్ వారి సమయంలో కొండల్లో రోడ్లు వేసేవారు. ఎంత ఎత్తయిన కొండనైనా సునాయాసంగా ఎక్కగలుగుతారు. వీరికి ఆ కొండల ఆనుపానులన్నీ తెలుసు. వీరిని 'ఘాటీలు' అని కూడా పిలుస్తారు. ఒక్కొక్క ఘాటి 100 నుంచి 150 కేజీల గంజాయిని భుజం మీద మోస్తారు. ఈ నేపథ్యంలోని కథ కాబట్టి దీనికి 'ఘాటి' అని పేరు పెట్టాంకథకు మూలం కొవిడ్‌కు ముందు రచయిత చింతకింద శ్రీనివాసరావుగారు నాకు ఈ కథ చెప్పారు. నాకు చాలా నచ్చింది. ఎందుకంటే గంజాయి ఒక సామాజిక సమస్య. మీరు గమనిస్తే నా సినిమాల ఇతివృత్తాలన్నీ ఆయా కాలాల పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. గంజాయి అనేది ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య కాబట్టి దీనిపై సినిమా తీయాలనుకున్నా. అంతే కాకుండా స్వీటీ (అనుష్క)తో నేను ఒక సినిమా చేయాల్సి ఉంది. అప్పుడప్పుడు తను... 'సరోజ 2 చేద్దామా' అని సరదాగా అడుగుతూ ఉండేది. ఈ కథ విన్నప్పుడు దానిలో శీలావతి పాత్రకు అనుష్క అతికినట్లు సరిపోతుందనిపించింది. మేము యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై రెండు సినిమాలు తీయాలనుకున్నాం. రాజీవ్‌రెడ్డి గారికి, మా నాన్న జాగర్లమూడి సాయిబాబా గారికి ఈ కథ చెప్పినప్పుడు– వారిద్దరికీ కథ బాగా నచ్చింది. దాంతో స్క్రిప్ట్‌వర్క్ ప్రారంభించాను. అందుకే అనుష్క... ఈ కథలో శీలావతి ఒక అద్భుతమైన పాత్ర. తను చల్లగా వీచే కొండగాలి లాంటిది. కానీ అవసరమైనప్పుడు తానే కొండగా మారుతుంది. ఒక అందమైన జీవితాన్ని జీవించే శీలావతి... ముందు బాధితురాలిగా మారుతుంది. ఆ తర్వాత తానే ఒక నేరస్తురాలు అవుతుంది. ఆ నేరస్తురాలు ఒక లెజెండ్‌గా మారుతుంది. ఈ పరిణామక్రమానికి అనుష్క మాత్రమే న్యాయం చేయగలదనిపించింది. ఈ నేపథ్యంలోని కథ కాబట్టి దీనికి 'ఘాటి' అని జీవితంలో కూడా ఆమె మృదు స్వభావి. మంచి మనిషి. అదే సమయంలో అవసరమైనప్పుడు చాలా దృఢంగా కూడా ఉంటుంది. అందుకే ఆమెను ఎంచుకొన్నాను. నేను స్వతహాగా కథకుడిని. మనుషుల కథను చెప్పటం నాకు ఇష్టం. 'వీరమల్లు' అయిన తర్వాత 'ఘాటి' తీద్దామనుకున్నాను. కానీ షెడ్యూల్స్ మారిపోవటంవల్ల 'వీరమల్లు' పూర్తి చేయలేకపోయాను. 'ఘాటి' కథ అప్పటికే నా దగ్గర ఉంది. ఇక్కడ ఒక విషయం చెప్పాలి. నా ప్రతి సినిమాలోనూ పాత్రలు కొత్తగా ఉంటాయి. ప్రతి పాత్రకూ ఒక జర్నీ ఉంటుంది. దానిని పట్టుకుంటే అద్భుతమైన పాత్ర ఆవిష్కృత మవుతుంది. 'ఘాటి' విషయానికి వస్తే... అదొక ప్రపంచం. ఇప్పటిదాకా ఎవరూ చూడని, చెప్పని ప్రపంచం. దీనిలో శీలావతిగా అనుష్క, దేశిరాజుగా విక్రమ్ ప్రభు, విశ్వదీప్ అనే పోలీస్ అధికారిగా జగపతిబాబు కనిపిస్తారు. కుందుల నాయుడు, కుష్టాల నాయుడు అనే ప్రతికూల పాత్రలు ఉంటాయి. ఈ పాత్రలన్నింటిలోనూ పొరలు పొరలుగా కోణాలుంటాయి. ఇవన్నీ ఒక దాని తర్వాత ఒకటి బయటకు వస్తుంటే చాలా ఎక్సైటింగ్‌గా అనిపిస్తుంది. నిజమైన లొకేషన్లే ఇష్టం నా ఉద్దేశంలో వీఎఫ్‌ఎక్స్ అంటే సినిమాకు మేకప్ వేయటం. నేను అవసరమైనప్పుడే వీఎఫ్‌ఎక్స్‌లు ఉపయోగిస్తాను. ఈ సినిమాలో చాలా తక్కువ వాడాం. వీలైనంత వరకు నిజమైన లొకేషన్లలోనే షూటింగ్ చేయటానికి ఇష్టపడతా! 'కంచె, గౌతమిపుత్ర శాతకర్ణి' వంటి సినిమాల్లో కూడా యుద్ధాలకు నిజమైన లొకేషన్లే వాడాను. అంతఃచక్షువులతో చూసినాకు రాయటం చాలా ఇష్టం. ఏదైనా కథ రాసేటప్పుడు కలిగే తృప్తి భిన్నంగా ఉంటుంది. కొన్నిసార్లు ఎంత ప్రయత్నించినా ఏమీ రాయలేం. కష్టపడి.. కష్టపడి రాయాల్సి వస్తుంది. ఇలా ఈ రాసే ప్రక్రియ పూర్తయ్యేలోగా... మొత్తం సినిమాను ముందుగానే చూసేస్తాం. దర్శకుడు అంతఃచక్షువులతో చూసి ప్రేక్షకులకు బాహ్యచక్షువులతో చూపిస్తాడు

# ముగ్గురు పిల్లలను కనాలని ఉంది



ప్రస్తుతం పెళ్లి చేసుకున్నవారు ఒకరు లేదా ఇద్దరు పిల్లలు చాలు అంటున్నారు. అంతకు మించి అసలు ఆలోచనే లేదంటున్నారు. అయితే బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ మాత్రం చాలా డిఫరెంట్ గా ఆలోచిస్తోంది. శ్రీదేవి నట వారసురాలిగా ధడక్ సినిమా తో హీరోయిన్ గా బాలీవుడ్ ఇండస్ట్రీకి పరిచయమైంది జాన్వీ. ఆ తర్వాత పలు సూపర్ హిట్ సినిమాలతో తల్లికి తగ్గ తనయ అనిపించుకుంటోంది. ఎన్టీఆర్ తో కలిసి దేవర సినిమాతో తెలుగు ఆడియెన్స్ ను కూడా పలకరించిందీ అందాల తార. ప్రస్తుతం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తో కలిసి పెద్ది అనే సినిమాలో నటిస్తోంది. కాగా జాన్వీ నటించిన లేటెస్ట్ సినిమా పరం సుంది. సిద్దార్థ్ మల్హోత్రా ఇందులో హీరోగా నటించాడు. ఆగస్టు 29వ తేదీన థియేటర్లలో రిలీజైన ఈ సినిమాకు పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. తాజాగా ఈ సినిమా ప్రమోషన్లలో పాల్గొన్న ఆమె తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. ఇదే సందర్భంగా తన పెళ్లి, పిల్లల గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరలవుతున్నాయి. 'నేను పెళ్లి చేసుకున్న తరువాత ముగ్గురు పిల్లలను కనాలని అనుకుంటున్నాను. ఎందుకంటే మూడు నా లక్కీ నంబర్?. అంతేకాదు నా పిల్లల్లో ఇద్దరు గొడవ పడుతున్నప్పుడు, మూడో బిడ్డ వాళ్లలో ఒకరికి సపోర్ట్ గా ఉంటారు. సందర్భాలను బట్టి ఈ సపోర్ట్ మారుతూ ఉంటుంది. ఈ విధంగా నా బిడ్డలందరికీ ఒక తోడు, సపోర్టు దొరుకుతుంది' అని జాన్వీ చెప్పుకొచ్చింది. కాగా జాన్వీ కపూర్ తన పెళ్లి, భర్త గురించి మాట్లాడటం ఇదే మొదటిసారి కాదు. గతంలో పలుమార్లు ఇదే తరహా కామెంట్స్ చేసి వార్తల్లో నిలిచింది. జాన్వీ కపూర్? తన భర్త, ముగ్గురు పిల్లలతో కలిసి తిరుపతిలో సెటిల్ అవ్వాలని కోరుకుంటున్నట్లు సందర్భంలో చెప్పుకొచ్చింది.

# నవ్వులు పూయించేలా 'లిటిల్ హార్ట్స్' ట్రైలర్




90స్ మిడిల్‌క్లాస్ బయోపిక్ ఫేమ్ మౌళి తనుజ్, శివాని నాగరం ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'లిటిల్ హార్ట్స్'. ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కు సాయి మార్తాండ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆదిత్య హాసన్ నిర్మించిన ఈ చిత్రాన్ని బన్నీ వాసు, వంశీ నందిపాటి థియేటర్లలో విడుదల చేస్తున్నారు. సెప్టెంబర్ 5న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. జియో సిమ్ రాకముందు జరిగిన కథగా ట్రైలర్ ఆసక్తికరంగా మొదలవుతుంది. సైనిక్‌పురిలో నివసించే అఖిల్, వాయుపురిలో ఉండే కాత్యాయని మధ్య సాగే ప్రేమకథ ఇది. చదువులో వెనుకబడిన విద్యార్థులైన వీరి ప్రేమకు ఇరు కుటుంబాల నుండి ఎదురైన అభ్యంతరాలు, చివరికి అఖిల్, కాత్యాయని ఒక్కటయ్యారా లేదా అనే అంశాలతో ఈ కథ నడుస్తుంది. ట్రైలర్ చూస్తుంటే, ఇందులో కామెడీతో పాటు ఎమోషనల్ సీన్స్ కూడా ఉన్నాయని తెలుస్తోంది. రాజీవ్ కనకాల, ఎస్.ఎస్. కాంచి, అనిత చౌదరి, సత్య కృష్ణన్ వంటి ప్రముఖ నటులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. సింజిత్ యెర్రమల్లి సంగీతం అందించగా, సాయి మార్తాండ్ రచన, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సినిమాలోని సంభాషణలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటాయని తెలుస్తోంది.

# పడిన చోటే లేచాడయ్యా అది నాగవంశీ అంటే




ఇండస్ట్రీ.. ఒక మాయాజాలం. ఇక్కడ ఒకసారి హిట్ వస్తే.. మరొకసారి ఫ్లాప్ వస్తుంది. ఎవరు హీరో అవుతారో.. ఎవరు జీరో అవుతారో చెప్పడం కష్టం. అది కేవలం నటీనటులకే వరిస్తుంది అనుకుంటే పొరపాటే. డైరెక్టర్లు, నిర్మాతలు కూడా అలాంటి పరిస్థితిలు ఎదుర్కొన్నవారే. అందులో ఒకరు సూర్యదేవర నాగవంశీ. సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై హిట్ సినిమాలు తీస్తూ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకేమైనా గుర్తింపును తెచ్చుకున్నాడు. అసలు ప్రమోషన్స్ ను నిర్మాత రావడం అనేది నాగవంశీ దగ్గరనుంచే మొదలయ్యిందని చెప్పొచ్చు. నాగవంశీ ఏది మనసులో దాచుకోడు. అక్కడ మాట.. ఇక్కడ మాట అనేది ఏది ఉండదు. నిర్మొహమాటంగా ఏది అనిపిస్తే అది చెప్పేస్తాడు. అది కొన్నిసార్లు విమర్శలు తీసుకొచ్చినా కూడా ఆ ముక్కుసూటితనాన్ని మాత్రం వదులుకోడు. ఇక ఈ ఏడాదిలో సితార హిట్స్ తక్కువ.. పరాజయాలను ఎక్కువ అందుకుంది. ముఖ్యంగా నాగవంశీని ముంచేసింది వార్ 2. తెలుగు రైట్స్ ను నాగవంశీ ఎంతో భారీ ధరకు కొనుగోలు చేశాడు. డబ్బింగ్ సినిమాకు అంత అవసరం లేదు అని చెప్తున్నా.. ఎన్టీఆర్ మీద నమ్మకంతో నాగవంశీ వార్ 2 ను కొన్నాడు. ఎన్నో అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ సినిమా భారీ పరాజయాన్ని అందుకుంది. ఈ సినిమా ద్వారా నాగవంశీ చాలా నష్టపోయాడు. సరే వార్ 2 నుంచి కోలుకోవడానికి కింగ్డమ్ ఉందిగా.. అది అయినా తనను గట్టెక్కిస్తుంది అనుకుంటే.. అది మరింత కూరుకుపోయేలా చేసింది. దెబ్బ మీద దెబ్బ.. వేరేవాళ్లు అయితే కోలుకోవడానికి చాలా సమయం పట్టేది. కానీ, అక్కడున్నది నాగవంశీ. ఎన్ని విమర్శలు వచ్చినా.. సోషల్ మీడియా నుంచి వెళ్ళిపోయాడు అన్నా.. సినిమా వాయిదా వేశాడు అని ట్రోల్ చేసినా.. చెక్కు చెదరని నవ్వుతో గట్టి కౌంటర్ వేసి.. ట్రోలర్స్ కు షాక్ ఇచ్చాడు. అంతేనా.. పడిన చోటే నిలబడాలని.. డబ్బింగ్ సినిమాతో పోగొట్టుకున్న పేరు, లాభాలు.. అదే డబ్బింగ్ సినిమాతో రాబట్టుకోవాలని ప్రయత్నించి సక్సెస్ అయ్యాడు. మలయాళ డబ్బింగ్ సినిమా లోక తెలుగు రిలీజ్ హక్కులను నాగవంశీ సొంతం చేసుకొని తెలుగులో సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై రిలీజ్ చేశాడు. మలయాళంలో సూపర్ హిట్ టాక్ అందుకున్న ఈ సినిమా తెలుగులో కొత్త లోక పేరుతో రిలీజ్ అయ్యి ఇక్కడ కూడా మంచి పాజిటివ్ టాక్ తో దూసుకెళ్తుంది. సెప్టెంబర్ 5 వరకు పెద్ద సినిమాలు లేవు. అప్పటివరకు కొత్త లోక థియేటర్ లో ఉంటుంది. ఇక కలక్షన్స్ కూడా ఓ రేంజ్ లోనే వస్తున్నట్లు తెలుస్తోంది. అలా నాగవంశీ కొత్త లోకతో గట్టెక్కాడు. ఇక దీంతో.. పడిన చోటే లేచాడయ్యా.. అది నాగవంశీ అంటే అని కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఇది కాకుండా నాగవంశీ లిస్ట్ లో మాస్ జాతర ఒకటి ఉంది. అది కూడా త్వరలోనే రిలీజ్ కు రెడీ అవుతోంది. మరి నాగవంశీ డబ్బింగ్ సినిమాలతో కాకుండా తెలుగు సినిమాతో హిట్ ఎప్పుడు కొడతాడో చూడాలి.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com